



83


మీ పాప యొక్క భవిష్యత్తుకు
ఆకాశము పరిమితి కానక్కరలేదు
ఈనాటి ఉత్సాహపూరితమైన మీ ఐదేండ్ల పాప రేపటి అంతరిక్షప్రయాణీకురాలుగానో లేక అంతరిక్ష వైద్యురాలుగానో కాగలదు.
సరియైన సమయములో సదవకాశమును సమకూర్చి మీ పాపలో అంతర్గతముగవున్న శక్తిని పాప తెలుసుకొనజేయాలి
అందుకు తగిన ఏర్పాటు మరియు పొదుపుచేయాలి.
వారి చదువులకు, వృత్తివ్యాపారాలకు మరియు వివాహమునకు
మీ యీ ఆవశ్యకతలను నెరవేర్చుటకు అనేకమైన జీవిత బీమా పాలసీలు వున్నవి
మీకు మీ కుటుంబమునకు శ్రేష్టమైన పాలసీ ఎంపికచేయుటకు మీయొక్క ఎల్.ఐ.సి. ఏజెంటుతో సంప్రతించండి నేడే ఉపక్రమించండి.
లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
జీవిత బీమాకు సాటి మరొకటిలేదు
NPS/LIC-82



ఇదిగో ఇప్పుడు చాక్‌లెట్ మయం!
చాక్‌లెట తియ్యదనం!
న్యూట్రిన్
చాక్‌లెట్
nutrine
ఎన్నో పాలు,ఎంతో వెన్న,ఎక్కువ
చాక్‌లెట్,ఎంతో మెత్తదనం,
ఎంతో మ్మ్మ్మ్మ్...
ఇప్పుడు మీరు
న్యూట్రిన్ ఎక్లెయర్‌ల మెత్తని,
మృదువయిన, తియ్యటి రుచి అంటే
ఎంతో ఇష్టపడతారు. అది ఇక
'చాక్‌లెట్ మయం'తో వినోదమే!
CAS NC 2 82 C TEL
న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
చిత్తూరు-517 002 (ఆం.ప్ర)
nutrine

సంస్థాపకులు
వి. వి. రాఘవయ్య

మేనేజింగ్ ఎడిటర్
లీలావతి రాఘవయ్య

సంపుటి 20 జనవరి 1983 సంచిక 12

ఇదీ వరస...

ఈనెల నవలానుబంధం

కోటి రూపాయలకథ

రచన


పి. శ్రీనివాసశాస్త్రి

జ్యోతి [illegible], నం. 18[illegible], హైదరాబాదు - 20

[illegible]సుధ, రే[illegible] ముఖచిత్రం

తొలిమాట

నీడలు ...



కొత్త సంవత్సరంవేపు మనవంతా నడిచేలోగా ఓసారి తిరిగి వెనక్కి చూద్దాం.... భారత ప్రగతిలో సాయపడిన సోవియట్ యోధుడూ, అధ్యక్షుడూ శ్రీ బ్రెజ్నేవ్ మరణం.... మనదేశానికి లోటు కనిపించింది.

భూమిని ఆక్రమించడానికి బదులు లేనివాడికి దానం చేయించి, హింసని అహింసలోకి మార్చిన ఆధ్యాత్మిక వీరుడు వినోబా అస్తమయం....సత్సాహితీ క్షేత్రంలో రసఫలం శ్రీ పురిపండ రాలిపోడం....నవకవితావరణంలో నడిచే గేయం శ్రీ కుందుర్తి వెళ్లిపోడం....రసవేదిక మీద నాట్యదర్శకుడు శ్రీ వేదాంతం జగన్నాధ శర్మ తెరమరుగవడం.... హాస్యమంటే హాస్యమే అని పలికిన నటుడు బాలకృష్ణ తెర,నేల దాటి వెళ్ళడం ఎంతో బాధాకరం.....


ఐతే ఇంతటి బాధల్లోనూ ఓ ఆనందకరమయిన విషయమూ వుంది. తొమ్మిదవ ఆసియా క్రీడలు....ప్రస్తుత ఆర్థికస్థితిలో ఈ 'క్రీడలు' భారమైనా బ్రతుకు నిస్పృహతో గడిపేవారికి ఆనందాన్నిస్తుందనటం నిజమే..

ఎన్నికలు, వాగ్దానాలు, పోటీలు అన్నీ జనవరి ఐదు అంటున్నారు.... ఎవరొస్తారో, ఏమంటారో, ఏదమలు పరుస్తారో వేచిచూద్దాం....

డా. వేలూవాలూరఘురాము.

గోద్రెజ్ స్టోర్‌వెల్

ఖరీదైన స్టీలు అల్మారా నిజానికి చూస్తే చివరికి చవకగా ఎలా పడుతుందంటే !



ఎందుకంటే దీనిలో మీకు: మరింత మన్నిక, మరింత భద్రత, మరిన్ని రకాల్లో ఎంచుకునే వీలు.

ఇప్పుడు అందమూ, మన్నికా కోసం గీట్లని నిరోధించే ఫినిష్‌తో.

మరింత మన్నిక:
గోద్రెజ్‌కే ప్రత్యేకమైన ఆటోమేటిక్ ఎయిర్‌లెస్ ఎలక్ట్రోస్టేటిక్ పెయింటింగ్ ఎక్విప్‌మెంట్‌ను వాడి తద్వారా అత్యంత ఉత్తమమైన ఫినిష్‌ను తెచ్చారు స్టోర్‌వెల్‌కి.

తుప్పు నుంచి నిరోధం కోసం ప్రభావితమైన ప్రక్రియను చేసారు—దీనిని ఉత్తమ నాణ్యత గల ఉక్కుతో తయారుచేసారు. అందుకే స్టోర్‌వెల్ మరింత కాలం అంటే తరతరాలుగా నిలిచి పనికొస్తుంది.

మరింత భద్రత:
లాకర్‌కి దర్వాజాకి, మరే తాళం చెవితోనూ తియ్యలేని గోద్రెజ్ తాళం. గోద్రెజ్‌కే ప్రత్యేకమైన, పైకి కనిపించని బందులూ, దర్వాజాని పైనుంచి కింద నుంచీ మూసి వేయడానికి త్రీ-వే లాకింగ్ సాధనం.

మరిన్ని రకాల్లో ఎంచుకునే వీలు:
మీ ప్రతిబింబంలో ఎగుడు దిగుడులు లేకుండా ఉండకుండేలాగ, దిగుమతి చేయబడిన 'ప్లేట్ గ్లాస్' నిలువుటద్దం (137 సె. మీ.) పై నుంచి క్రిందదాకా మీ ప్రతిబింబం సరిగ్గా కనిపించేలా.
పైకి క్రిందికి వీలుగా చేసుకోగలిగే షెల్ఫ్‌లు టప్-బార్. హేంగింగ్ రాడ్. అనేక కలయికల్లో, వీలుగా వుండేలా.
3 రంగుల్లో—ఆలివ్ గ్రీన్, స్పెషల్ గ్రే, టి. ఏ. గ్రే.

తేలికగా దొరికే వీలు:
దేశమంతటా గల 400 డీలర్ల ద్వారా తేలికగా దొరుకుతుంది:

గోద్రెజ్

మెరుగైన టెక్నాలజీ, మెరుగైన విలువ.

ULKA-GS-1-82 TEL

JAN '83

జ్యోతి పాఠకులకు
ఓ సంచలన శుభ వార్త

ఆడిట్ బ్యూరో ఆఫ్ సర్క్యులేషన్ (ABC) బొంబాయి వారు 1982 జులై నాటికి వివిధ మాసపత్రికల నెలసరి అమ్మకం వివరాలు అందచేశారు. ఈ వివరాలను బట్టి చూస్తే కథల మాసపత్రికలలో ప్రథమ స్థానం "జ్యోతి"కి లభిస్తూంది.

కథలతో పాటు చిన్న నవల ప్రచురించే మాసపత్రికలలో జ్యోతికి ప్రథమ స్థానం రావటం హర్షదాయకం.

1980 జులై నుండి 1982 జూన్ వరకూ అమ్మకం వివరాలు తీసుకొంటే జ్యోతి ఈ రెండు సంవత్సరాల్లో 12.8 శాతం అభివృద్ధి సాధించింది. ఇది పెద్ద విజయం కాకపోయినా, ఈ రెండు సంవత్సరాల్లో ఇదే తరహా మాసపత్రికల అమ్మకం శాతం నుండీ 25 శాతం వరకూ తగ్గిపోవటంవల్ల, ఇది గొప్ప విజయంగానే భావిస్తున్నాము.

ఇరవై సంవత్సరాల అనుభవము, చరిత్రా ఉన్న జ్యోతిని మరింత సుందరంగా తీర్చిదిద్ది మీ ముందు ఉంచటానికి, ఈ ప్రథమ స్థానాన్ని ఎప్పుడూ నిలుపుకోవటానికి ప్రయత్నం చేస్తామని హామీ ఇస్తున్నాం. తమ ఆదరాభిమానాల్ని ఇలాగే కొనసాగించవలసిందిగా జ్యోతి పాఠకులను కోరుతూంది.

మా ఈ విజయానికి కారకులైన పాఠకులకు జ్యోతి కృతజ్ఞతలు ..

ఉత్తరాలు

డిసెంబర్ సంచికలో సీరియల్స్ ఇంట్రెస్టింగా ఉన్నాయి. మీరు ప్రచురిస్తున్న 'రామబాణం' జయదేవ్‌గారి కార్టూన్ శీర్షిక నిజంగానే రామబాణంగానే పనిచేస్తుంది. ముఖ్యంగా 'లేడీ టైపిస్ట్' కార్టూన్స్ కడుపుబ్బనవ్వించాయి. ఇంతమంచి కార్టూన్స్ అందిస్తున్న మా(మీ) జ్యోతికి థ్యాంక్స్

సింగరాజు మాధవరావు
కలిగిరి

డిసెంబర్ జ్యోతి ముఖచిత్రం అత్యంతాకర్షణీయంగా ఉంది. ఎడిటోరియల్‌లో ఎడిటర్‌గారు 'తుపాను' గూర్చి చాలా చమత్కారంగా చెప్పారు. 'జీవనరాగం' నవల ఆద్యంతమూ ఆసక్తి దాయకంగా సాగింది.

ఆర్. వెంకటేశ్వర్
బెల్లంపల్లి

మీ ప్రత్యేక సంచిక ప్రత్యేకత నిలుపుకొన్నారు. శ్రీ బాపుగారి ముఖచిత్రం ఎంకి పాటవలె వుంది. లోపల కధలకి చిత్రములో గీసిన శ్రీగోపిగారికి నా హృదయ పూర్వక అభినందనలు. బొమ్మలు అద్భుతంగా వేశారు-వారికి నా ప్రశంశలు అందచేయండి. పోతే కధలలో బాలశిక్ష వాసిన శ్రీమోహన్ కుమార్ చక్కని శైలిలోంచి విమర్శని హాస్యరూపంలో అందించారు. ఎర్రంశెట్టిశాయిగారి 'పండగ' కధ కడుపు పగిలేలా నవ్వేము, మిగత కధలు ఓమాదిరిగా వున్నాయి గెటప్ చాలా నీట్‌గా వున్నది.

పి. ఆర్. రాజశేఖర్
విజయవాడ-3

దీపావళి ప్రత్యేక సంచిక బాపుగారి చిత్రముతో అందంగా చక్కని మేకప్‌లో వచ్చినందుకు సంతోషము. కధల విషయంలో ముఖ్యముగా సి. ఆనందారామంగారి కధతో స్పష్టతలేదు. వారి వుద్దేశ్యమేమిటో. మగవారిపై వారి ఆలోచన ఏమిటో అస్తవ్యస్తముగా వుంది. ఆది కధలాగలేదు. అభిమానులున్నారు జాగ్రత్త' కధలో మాదిరెడ్డి సులోచనగారి అభిమానులగురించి రాయదలచినట్లున్నారు - ప్రచురించిన గేయాలు చాలా బాగున్నాయి, కార్టూన్లు తక్కువగా వున్నా బాగున్నాయి. వర్ణ చిత్రాలు ప్రచురించని లోపం కనిపిస్తున్నది.

ఎస్. సుధాలత, నెల్లూరు.



పల్లభ నేని జనార్దనరావు దర్శకత్వంలో, శ్రీవిజయ బాపినీడు నిర్మిస్తున్న లలినీ చిత్ర వారి 'మానస సరోవరం'లో....విజయశాంతి, దర్శకుడు, చంద్రమోహన్-లక్ష్మీఫిలింస్ వారు విడుదల చేస్తున్నారు ఈ చిత్రాన్ని.



ఇటీవల మద్రాస్‌లో "మద్రాస్ తెలుగు నాటక అకాడమీ" ప్రారంభోత్సవ దృశ్యం. ఎడమ నుంచి-శ్రీ పి. వి. శ్రీపతిరావు శ్రీ టి.వి. కె. శాస్త్రి, మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు, శ్రీమతి జమున, శ్రీ జె. వి. సోమయాజులు, శ్రీ మిక్కిలినేని, శ్రీ పి. విజయకుమార రెడ్డి, శ్రీ రావి కొండలరావు, శ్రీ పి. వి. గోపాలకృష్ణ.

పాఠకులకు మహత్తర కానుక !

"పదబంధ ప్రహేళిక" అంటే
శ్రీ శ్రీ మహాకవి గుర్తు రావడం సహజం.

తెలుగు భాషలో ఉద్దండ పండితుల
మనుకునే వారికి, భాషా ప్రయోగాలలో
ఉత్సాహం ఉన్న వారికి మా ఈ కానుక!

కొన్ని నెలల క్రితం వరకూ మహాకవి
శ్రీ శ్రీ మీ కందించిన ఈ ప్రహేళికను
పునః ప్రారంభిస్తున్నాము.

వచ్చే సంచిక నుండీ మీ భాషా
పటిమను, విజ్ఞాన సర్వస్వాన్ని వెలికితీసి,
ప్రహేళికను పూరించ వలసిందిగా
ఆహ్వానిస్తున్నాం!



కి బాపుమీద అనుమానం

రమణయ్య రాజాగారి

బహుమతి ప్రదానానికి ఓ ఆనందం

బహుమతి ప్రదానానికి ఆనందం ద్విగుణీకృతం

తెలుగు వెలుక్క...

'దేశ చిత్రములందు బాపు చిత్రములు లెస్స'

అని కళాతృష్ణ దేవరాయుళ్లు...ఆంధ్రులు ప్రవచించారు.

అదిగో - ఆ శుభదినానికి



తెలుగు సిరి వెలుగుల బాపుకి జేజేలు

తెలుగు వర్ణ చిత్ర కారుల్లో ఎన్న దగిన వారెందరో...

తెలుగు వెలుగు రేఖలు ఎన్ని వెదికినా కమ్మగా, వెన్నలా

కోయిలా, వెన్నెల్లా, పసిపాప బుగ్గలా... మన కనులకి వెలుగిచ్చేది



మాత్రం బాపు రేఖ మాత్రమే...

దేశీయులకి దేశీయం, విదేశీయులకి

విదేశీయం రేఖల్లో చూపగల

...ఘనుడా చిత్రకారుడు బాపు...

తెలుగు వారికి హాస్యగ్రంథాలూ గంధాలూ తెలుసును...

అలాగే హాస్య రేఖలూ విస్తృతంగా తెలుసన దానికి

చక్కని చరిత బాపు హాస్య రేఖ.

బాపు ఎలా గీస్తారు, బాపు ఎలా చదువుతారు

బాపు వైపు...బాపు బొమ్మలవైపు...ఎన్నో అన్నీ

అందరికీ ఎంతో తెలుసును

జాతి బాపూజీనీ - తెలుగు 'జాతి రేఖలు' బాపూనీ

స్పష్టంగా తెలుసుకున్నాయి.


రేఖా వాహినిలో బాపు గజ ఈతగాడే...

భావకవి తన ప్రేయసి మీద ఎన్ని ముత్యాలు విసిరినా,

తెలుగువాడు బాపు నెంత మెచ్చినా

తీరనిదని... జ్యోతి కి తెలుసు...

ఐనా జ్యోతికి బాపు మీద ఓ అనుమానం లేకపోలేదు...





కాంగ్రా, బసోలి, అజంతా, ఎల్లోరా, లేపాక్షి

చిత్రవర్ణ మధుర రేఖలు గీచిన పురాత వంశాలవాడా

మన బాపు?!... ఆ మహా చిత్రకారుల

విమల పునస్సందర్శనమేనా బాపూ!...

చరిత్ర చిత్ర సువర్ణరేఖల పునర్జన్మ బాపు

అని జ్యోతి అనుమానం...

మినీ కథల పోటీలో మూడవ బహుమతి పొందిన కథ

విషోదయం

— తనికెళ్ల భరణి —

క్షీరసాగరమథనం జరుగుతోంది!
ధవళకాంతితో శాంతిలాగ....

ఓవైపు సురలు....ఓవైపు నరులు!

మంధర పర్వతం .... వాసుకీ .... కవ్వంలా చిలకడం....

మరి అసురులేరీ?

నరుల్లో వెతుక్కో....మనిషి చర్మం వాళ్లు....మొసలి తలలవాళ్లు.... పయోముఖ విషకుంభాలు....

తేనెలో ఊరేసిన కత్తులు....మెత్తటి తడిగుడ్డలు....

ఓ వైపు సర్పాభరణ భూషితులు.... దరహాసవదనులు....

నిర్మల మనస్కులు....దేవతలు.... దేవతలే కాదు రుషులు..

మతాధిపతులు .... భక్తులు .... యోగులు....మహానుభావులు

మహాత్ములు....

త్రిమూర్తులు....

జీసస్....

శంకరాచార్య....

వివేకానంద .... అనేకానేకమంది కారణజన్ములు!

పావనకర్ములు....

అంతా కలిసికట్టుగా .... గొలుసుకట్టుగా .... ఒకే త్రాటిమీద .... ఒకే తాటితో .... శాంతివచనాలు పలుకుతూ క్షీరాబ్ధిని చిలుకుతున్నారు....

మరోవైపు నరులు....వానరులు....

ఎడంఎడంగా.... విడివిడిగా ....భయం భయంగా....దొంగ నవ్వులతో కుట్రతో ....పాపం చేస్తూ.... చిలుకుతున్నారు పాలసముద్రాన్ని....పాపాల సముద్రాన్ని

ఎక్కడో....ఓ.... కేక!!!

గోల....గొడవ....ఘోష....
తిట్లవర్షం.... నెత్తుటిబొట్ల వర్షం!....
'మీ దేవుడు గొప్పవాడు'
పరమశివుడు నవ్వాడు
మా దేవుడు గొప్పవాడు....
పరమాత్ముడు నవ్వాడు....

చిక్కని నెత్తురు....
అరుణారుణరుధిరం....
బ్లడ్!.... ఖూన్....
బొట్లు....బొట్లు....కాలవ....నది..
జీవరసోత్తుంగతరంగం .... నెత్తురు
నది పొంగింది....



'జీసస్ ఈజ్ ది ఒన్లీవే'....
కరుణామయుడి దరహాసం
'అల్లా తప్ప దేవుడ్లేడు....'
గాలి దయగా వీచింది....
కత్తులు మెరిసాయ్ ....
తలలు.... కళ్లు.... ముక్కులు ....
చెవులు....చేతులుకాళ్లు....మొండాలు

సిగ్గుతో ఎర్రబడింది....క్షీరసాగరం
పచ్చిమాంసపు వెగటువాసన....
కన్నీళ్లు....జలపాతాల్లా....
వెక్కివెక్కి....ఏడుపులు.... .... పెడ
బొబ్బలు....
దేవతలు సిగ్గుతో తలొంచుకున్నారు!
మోహిని ఉద్భవించింది

జగన్మోహిని....

శుభ్రశరచ్చంద్రికలాటి దరహాసం.

వక్షఃస్థలంలో అమృతభాండం..

దేవతలు దోసిళ్ళతో తాగుతున్నారు..

అమృతం పంచిన రాత్రి....

దేహాలందరి శరీరాలు ఏకమయ్యాయి!

ఒక్కరూపమే మిగిలింది!

ఏకేశ్వరుడు....లోకేశ్వరుడు....

మెల్లిగా....శూన్యంలోకి....అలా..

అలా....

అదృశ్యం అయిపోయాడు....

మోహిని అవాక్కైపోయింది....

కోటానుకోట్లసర్పాల్లాంటిచేతులు....

అమృతభాండం కోసం బుసబుకొట్టో....

చుట్టుకున్నాయి!

తోపుడు...తొక్కుడు...మోహిని..

పారిజాతంలాంటి మోహిని ....నలిగిపోయింది!....

అమృతభాండం అందకుండా పడిపోయింది....

మెల్లిగా క్షీరసాగరంలోకి....

పోటెక్కింది పాలసముద్రం....

మళ్ళీ పైకొస్తోంది .... అమృతభాండం .... కాదు! .... ఆ....మృతభాండం పరమేశ్వరుణ్ణి సైతం పచ్చబరిచిన కాలకూటం!....గరళం!!

భూగోళంలో...

జంతువులూ .... పక్షులూ....పంటి అజ్ఞానులు తప్ప....

మనుషులంతా అలా ఆకాశం కేసి చూస్తున్నారు....

వస్తుంది....ఎప్పుడో కురుస్తుంది....
అమృతం అంటూ....

అలా చూస్తూనే వున్నారు....


చూస్తూనే వుంటారు....

అది విషం....ఓహార్...పాయిజన్

అది తాగితే మానవజాతి సర్వనాశనం....అటు పోకేం!

మరి దానికి తిరుగుడు;....లేకేం!!

సర్వేజనాస్సుఖినోభవంతు!... ★



హాస్యప్రియులయిన పాఠకులకు

భలే మాంచి తాయిలం

ఏమిటో చెప్పుకోండి చూద్దాం...! సరే-పోనీ మేమే చెప్పేస్తాం !

జ్యోతికి చరిత్ర ఉంది..ఒప్పుకుంటారు కదా !

అది ....అందరికీ నచ్చిన. ఎందరో మెచ్చిన హాస్యరస పోషణా చరిత్ర. మరిచరిత్ర అన్నాక అది పునరావృతం అవక తప్పదు ! అవునా !

అదిగో-అదే ఇప్పుడు జరుగబోతోంది.

ఆనాటి హాస్యరస వైభవాన్ని పునరుద్ధరించడానికి ఇకనుంచీ ప్రతి నెలా వరుసగా చక్కని, చిక్కని హాస్యరచనలు (హాస్యం అన్నాక మరి వ్యంగ్యం కూడా లేకుండా ఉంటుందా ఏమిటి) అందించాలని జ్యోతి నిశ్చయించుకుంది.

అంచేత........సంచిక నుంచీ మీకు కిత కితలు పెట్టడానికీ, కడుపుబ్బ నవ్వించడానికీ, లేదా పొట్ట పగిలేలా విరగబడి నవ్వించడానికీ (ఎవరిస్తోమతు వారిది-మనమేంచెప్పగలం) వరుసగా ప్రముఖ రచయిత యర్రంశెట్టిశాయి "హ్యూమరాలజీ" శీర్షికలో హాస్యరచనలు అందిస్తున్నారు.

హాస్యం అసలే కరువు కదా ! మరిప్రత్యేకంగా హాస్యరచనలున్న జ్యోతి కాపీలు కూడా దొరకడం కష్టమయి పోవచ్చు. అంచేత ముందే మీజ్యోతి ఏజంట్స్ దగ్గర కెళ్ళి కాపీలు రిజర్వ్ చేసేసుకోండి ! మమ్మల్ని ....అరే - అప్పుడే ఏజంట్ దగ్గర కెడుతున్నారా ! ఒక్కమాట వినండి-మాష్టారూ-మిమ్మల్నే-మాష్టా....

యండమూరి వీరేంద్రనాథ్

సీరియల్

డబ్బు

డబ్బు

(జరిగినకథ)

రాజా రామ్మోహనరావు కార్లో గాంధీ. ఇద్దరూ ఒకరొక్కకరు జాగ్రత్తగా కేర్ చేసుకుంటూ రాజా రామ్మోహనరావు భవనాన్ని చేరారు.... గాంధీ కోరిక ప్రకారం రాజారామ్మోహన్‌రావు చెంప పగలలేదు— పొలిటిక్స్ వాతావరణం రాష్ట్రాన్ని వూపెయ్యడం.... ఈ లోగా గాంధీ నిర్ణయం...ఫ్యాక్టరీని మూసెయ్యాలని....లక్ష్మితో హైక్లాస్ హోటల్‌లో వాగ్యుద్ధం— తార స్థాయి వాదంలో ఇద్దరి సంబంధాలు తెగినట్టు వెళ్ళిపోయింది లక్ష్మి. హారిక మ్యూజిక్ టేప్‌లో అనుమానాస్పదమైన వో సంభాషణ............

(ఇక చదవండి)

"ఎంత కాలమయింది మీ పెళ్ళయి ?" హనుమంతరావు గొంతు.

"ఆరేడు నెలలవ్వొస్తూంది -" లక్ష్మి.

"మరి ఏ విశేషమూ లేదంటావేం ?"

లక్ష్మి నవ్వు. "....నేనేమీ అన్లేదే"

"ఎన్నో నెల ?"

"అలాంటి లెఖ్ఖ ఏదీ లేదు. రెండో నెల అనుకుంటా".

టేప్ తిరుగుతూ వుంది. కొంచం సేపటికి అయిపోయింది. అయినా దాన్ని ఆపు చెయ్యలేదు హారిక. అసలు దానివైపు దృష్టి సారించనే లేదు. అప్పుడు రాత్రి పదకొండు కావస్తూంది. బైట చీకటిలోకి చాలా సేపు కూర్చొని చూస్తూ వుండిపోయింది. వెలుగునీడల మిశ్రమం ఆమె మొహంమీద అస్పష్టంగా జీరాడుతూ వుంది.

చాలా సేపు అలా కూర్చున్న తరువాత ఆమె లేచి తండ్రి గది దగ్గరకి ప్రవేశించింది. గదిముందు తటపటాయించి తలుపు కొట్టింది.

"కమిన్"

పక్కమీద పడుకుని ఏవో బిజినెస్ పేపర్లు చూస్తున్న రామ్మోహనరావు, అర్ధరాత్రి తన గదిలోకి వచ్చిన కూతుర్ని చూసి విస్మయంతో 'ఏమ్మా' అన్నాడు.

ఆమె మాట్లాడకుండా వెళ్ళి తండ్రి పక్కలో కూర్చుంది. సన్నటి ఎయిర్ కండిషనర్ చప్పుడు తప్ప - ఆ రాత్రి నిశ్శబ్దంగా వుంది.

ఆమె తటపటాయించి, చివరికి ఒక నిర్ణయానికి వచ్చిందాన్లా 'నాన్నా' అంది.

'ఏమ్మా'

"నేను.... నేను ఇంకా చదువుకుంటా నాన్నా"

రామ్మోహనరావు ఆశ్చర్యంగా చూసేడు.

హారిక తల దించుకుంది.

"ఇప్పుడేమిటమ్మా ఆ కోర్కె" అనబోయి, ఆగి, "అలాగేనమ్మా" అన్నాడు.

"ఇక్కడ కాదు నాన్నా"

"మరి ?"

"కేంబ్రిడ్జి"

రామ్మోహనరావు మొహంలో విస్మయం కొట్టొచ్చినట్టు కనబడింది. అంతలో ఏదో అర్థమైనట్టూ - రెప్పపాటు కాలం చిరునవ్వు కదలాడింది దాన్ని దాచిపెట్టి "తప్పకుండా ఏర్పాటు చేస్తానమ్మా" అన్నాడు.

"వెంటనే"

"వెంటనేనమ్మా - మార్చి పందొమ్మిది లోపులో.... సరేనా !"

ఆమె చివుక్కున తలెత్తి చూసింది. ఇద్దరి కళ్ళూ కలుసుకున్నాయి. ఆమె తల దించుకుని ఆ గదిలోంచి లేచి బైటకి వచ్చేసింది.

రామ్మోహనరావు పక్కనేవున్న అప్పాయింట్ మెంట్ పుస్తకం తీసుకుని అందులో మరునాటి రోజు ట్రావెలింగ్ ఏజెంట్ కి చెప్పాల్సిన విషయం వ్రాసుకున్నాడు.

వ్రాసుకుంటూ వుండగా ఆయన పెదవులమీద చిరునవ్వు కదలాడింది.

గాంధీ ! నువ్వు పందెం గెలిస్తే గెలవొచ్చుగాక. కానీ నేను నిన్ను గెలవబోతున్నాను సుమా !

27

ఆ రోజు న్యూస్‌పేపర్ నిండా స్ట్రయిక్ గురించిన వార్తలే.

ఈ నోట్ పుస్తకాల గురించిన అలజడి ఆంధ్రదేశం అంతా పాకి పోయింది. స్పెషల్ పోలీసు రంగంలోకి దిగింది. ముఖ్యమంత్రి నిస్సహాయ పరిస్థితి కొట్టొచ్చినట్టు కనపడుతూంది. అదను చూసుకుని ప్రతిపక్షాలు విజృంభిస్తున్నాయ్. విద్యాశాఖా మంత్రి ఇంత స్ట్రయికుని వదిలి ఢిల్లీలో మకాం పెట్టాడు. హోం మినిస్టరు సమర్థుడే. కానీ స్ట్రయికుకి కారణమైన టెక్స్ట్ పుస్తకాల లోటు ప్రజల సానుభూతి పొందేది అవటంవల్ల ఆయనా ఏమీ చెయ్యలేక పోతున్నాడు.

గాంధీ పేజీ తిప్పేడు.

నాలుగో పేజీలో చిన్నవార్త పడింది. జి.హెచ్.టి. పేపరు మిల్లు ముందు లక్ష్మి చేస్తున్న నిరాహారదీక్ష గురించిన వార్త అది.

ఆ వార్త చూడగానే అతడు కసిగా పెదాలు కొరుక్కున్నాడు. నిజానికి ఇది అతడికి చాలా చిన్న సమస్య. ఎక్కడో అడవిలో మారుమూల చేసే హంగర్ స్ట్రయిక్ ప్రజల దృష్టిని ఎలాగూ ఆకర్షించదు. అందరూ అంతకన్నా పెద్ద గొడవలో నిమగ్నమై వున్నారు. కానీ........


అతడి మనసులో ఏదో ఇబ్బంది అయిన ఫీలింగు.

ఎందుకు లక్ష్మీ నీకీ అనవసరమైన గొడవలన్నీ........ ఈ కాపిటలిజం సామ్యవాదాల మధ్య నువ్వెందుకు సాండ్‌విచ్ అవుతావు. ఎప్పుడు తెలుస్తుంది నీకీ ప్రపంచం గురించి ?.... ఇంత ప్రాక్టికల్‌గా ప్రపంచాన్ని చూసేక కూడా ఎందుకు శుష్క సిద్ధాంతాల్ని పట్టుకు వేలాడతావు ? నీకో గొప్ప సత్యాన్ని నేర్పుతాను. నిజంగా గొప్ప సత్యం....

పేపరు పడేస్తూంటే, అతడి దృష్టి తేదీమీద పడి ఉలిక్కిపడ్డాడు.

అప్పుడే ఫిబ్రవరి 18.

అంటే ఇంకా నెల మాత్రమే వుంది !


అలనాటి చరిత్రలు - ఈనాటి మేటి నవలలు
శ్రీ ప్రసాద్ రచనలు
(విజయ సీరియల్స్)
విజయనగర పతనం-1 — 13.00
విజయ నగర పతనం - 2 — 12.00
షాజహాన్ — 13.00
సామ్రాట్ శ్రీరంగరాయ — 10.00
లకుమాదేవి (అల్లాదేవి రచన
ఆంధ్రభూమి సీరియల్) — 15.00
ఆర్య చాణక్య — 13.50
అప్పాజీ — 12.00
యుగంధర్ — 13.50
రోషనార — 10.00
* అన్ని బుక్ షాపుల్లోనూ దొరుకుతాయి. దొరక్క పోతే కోరిన పుస్తకాల విలువలో ఒక రూపాయి తగ్గించి M.O. పంపితే మిగిలిన మొత్తానికి V.P.లో పంపుతాము!
నవజ్యోతి పబ్లికేషన్స్
నవజ్యోతి పబ్లికేషన్స్
ఏలూరు రోడ్
విజయవాడ-520002

అతడికి కొద్దిగా భయం వేసింది. అంతలో ఆ ఆలోచనల్ని తప్పిస్తూ ఫోన్ మ్రోగింది. మాట్లాడి రిసీవర్ పెట్టేస్తూ ఆరెంజ్ కలర్ ప్రోగ్రాం షీట్ తీసుకున్నాడు.

ఎనిమిదిన్నరకి బ్యాంకర్స్ కాన్ఫరెన్స్! పదింటికి న్యూస్ పేపర్ ఏజెంట్స్‌తో మీటింగు, పదకొండింటికి సేల్స్‌టాక్స్ ప్రాక్టీషనర్ దగ్గరకి, పదకొండున్నరకి లేబర్ నాయకులతో సంప్రదింపులు, పన్నెండింటికి ఫారిన్ కొల్లాబరేటర్‌తో లంచ్, ఒంటిగంటంపావుకి డైరెక్టర్ల సమావేశం, మూడింటికి ప్రెస్ మీట్, నాలుగింటికి లీగల్ అడ్వయిజర్, అయిదింటికి లయన్స్ క్లబ్ మీటింగ్………

కొంచంసేపు క్రితమే అనుకున్నాడు లక్ష్మి సాండ్‌విచ్ అని. మరి తను? అతడికి నవ్వొచ్చింది…. సమస్యలకి సంబంధించినంత వరకూ డబ్బు వుండటానికీ, లేకపోవటానికీ పెద్ద తేడా లేదనుకుంటూ………

అతడో ఎర్ర పెన్సిల్ తీసుకొని - మొదటి మూడు అపాయింట్‌మెంట్లూ కొట్టేసి, ఎర్ర పెన్సిల్‌తో ఒకేమాట వ్రాసి, అక్కడికి బయల్దేరాడు.

"హోం మినిస్టర్"


o o o o o

వీధులన్నీ దాదాపు నిర్మానుష్యంగా వున్నాయి. దాదాపు కర్ఫ్యూ విధించినట్టుగా….

అతడు తన కారు తీసుకు వెళ్దామా వద్దా అని సంశయించి. చివరికి కార్లోనే బయల్దేరాడు.

మెయిన్ రోడ్డు ప్రవేశించిన కొద్దిసేపటికి ఎదురుగా ఒక ఊరేగింపు వస్తూ కనిపించింది. జనం నినాదాలు చేస్తున్నారు- కుర్రాళ్లు, పెద్దవాళ్లు అట్టలూ, బ్యానర్లూ పట్టుకుని నడుస్తున్నారు.

ఎదురుగా వచ్చే బండ్లని పోలీసులు పక్క సందులోకి తిప్పుతున్నారు. గాంధీకూడా కారుని పక్కసందులోకి తిప్పి, ఆ ఇరుకు సందులో ట్రాఫిక్ జామ్ అవటంవల్ల ఇంజన్ ఆఫ్‌చేసి తీరిగ్గా కూర్చున్నాడు.



ఏషియాడ్ కార్టూన్లు క్రోక్విల్ సంచిక సౌజన్యంతో ప్రచురించబడ్డాయి...

రియర్‌వ్యూ అద్దంలో వెనుక మెయిన్‌రోడ్డుమీద వెళ్లే గుంపు కనిపిస్తూంది.

అప్పుడే అకస్మాత్తుగా జరిగింది అది. పోస్ట్ ఆఫీసుమీద దాడి జరిగింది. క్షణంలో పోలీసులు విజిల్సూ, మైక్‌లో హెచ్చరికలూ— టియర్‌గాసూ, అంతా కనురెప్పపాటులో జరిగిపోయింది. చిన్న సందులో చిక్కుపడి పోయిన వారికి ఏంచెయ్యాలో తోచలేదు. ఏమైతే అది అయిందని, గాంధీ కార్లో అద్దాలెత్తేసి కూర్చున్నాడు. జనం ఆ చిన్న సందులోకి పరుగెత్తుకుంటూ వస్తున్నారు.

గుంపులో కొంతమంది గుండాలు ముందే ప్లాన్ వేసుకున్నట్టున్నారు. తెరచి వున్న షాపుల్లోకి చొరబడ్డారు. ఫలితంగా ఫైరింగ్ ఆర్డర్ ఇవ్వబడింది. సోడా సీసాలు గాలిలోకి లేస్తున్నాయ్. అదృష్టవశాత్తు గాంధీ కారున్న సందువైపుకి పోలీసులుగానీ, గుండాలుగానీ రాలేదు. గాంధీ ప్రేక్షకుడే అయ్యాడు. దాదాపు పావుగంటసేపు అక్కడ భీకర సమరం జరిగింది. ముందు ఖాళీ తూటాలూ— తరువాత నిజమైన తూటాలూ పేల్చబడ్డాయి. గాలిలోకి గురిపెట్టబడిన తుపాకులు మనుష్యుల మీదకు దిగినయ్. ఎక్కడో ఒక ఆర్తనాదం హృదయ విదారకంగా వినిపించింది. జనం చెల్లాచెదరుగా పరుగెత్తున్నారు, ఇంకా ఇంకా తన కారులో

పడటం అంతక్షేమం కాదని గాంధీ కారుదిగి అడుగు ముందుకు వేయబోయాడు. ఒక తూటా చెవిపక్కనుంచి దూసుకువెళ్ళి పోయింది. అతడు తలవంచి సురక్షిత స్థానానికి పరుగెత్తబోతూవుంటే అట్నుంచి సైకిల్ పట్టుకుని పరుగెత్తున్న కుర్రవాడు సైకిల్ వదిలేసి, మాంసంముద్దలా గాలిలో ఎగిరి పడటం కనిపించింది.

అతడి ఆక్రందన గుండెలవిసేలా వుంది.

పరుగెత్తున్న గాంధీ ఆగాడు. పక్కన మనిషి చస్తున్నా ఎవరూ పట్టించుకోవటంలేదు. ఎవరి ప్రాణభయం వాళ్ళది.

రెండు చేతుల్తోనూ మొహం దాచుకుని బాధతో పొర్లుతున్న ఆ ఆకారం తనకు పరిచయమైన దానిలా తోచి, ఆగి, వంగేడు.

అతడి గుండెల్ని ఎవరో పిండినట్టయింది,

అతడు వార్డ్ బోయ్!

గాంధీ చప్పున అతడి తలని వళ్ళోకి తీసుకున్నాడు. వార్డ్ బోయ్ మొహం అంతా రక్తంతో తడిసిపోయింది. మరో గుండు ఛాతి దగ్గర గుచ్చుకున్నట్టు అక్కడా రక్తం ఉబుకుతూంది. ప్రాణం పోవటానికి సిద్ధంగా వుంది. స్పర్శకి కళ్ళు విప్పాడు. గాంధీని గుర్తుపట్టినట్టు కళ్లు అల్లలాడించాడు.

"నువ్వేం అధైర్యపడకు" అంటున్నట్టు గాంధీ అతడివైపు చూసేడు. బోయ్ నవ్వేడు. పాత స్నేహితుడ్ని కలుసుకున్నట్లుంది ఆ నవ్వు. ఆనాటి రాత్రి మెట్లమీద ఇద్దరు యువకులు ఒకరు మరొకరి తరపున రాయబారిగా అమ్మాయి దగ్గిరకి వెళ్ళటం......... ఒకరి జీవితపు పంథానుంచి మరొకరు ఉత్తేజాన్ని పొందటం........

"ఏమిటి చెప్పాలనుకుంటున్నావ్?......... చెప్పు."

వార్డ్ బోయ్ మాట్లాడటానికి ప్రయత్నించాడు. కానీ నోట సరిగ్గా మాట రాలేదు. గాంధీ అతడి తల ఎత్తి పట్టుకున్నాడు వార్డ్ బోయ్ చేతిని నెమ్మదిగా ఎత్తి గాలిలోకి చూపించాడు. గాంధీ అటుచూసేడు. సైకిలు కనబడింది.

నూతిలోనుంచి వస్తున్నట్టు మాట అస్పష్టంగా వచ్చింది.

"సైకిలు అమ్మి.... అయిదొందలు.... మీవి.... తీసుకోండి....బాబూ",

ఒక్కసారిగా మొహంమీద దేనితోనో కొటినట్టు అయి గాంధీ కక్రటాట గామారేదు. మెదడులో సముద్రపు హోరులాటి ఆలోచన్లు.... మిమల్ని చూపి చేస్తు చేస్తున్నారు నేనేనా నిజాయితీగా బ్రతకలేనిది?.... ఆఫీసులో లంచం తీసుకోవటం మానేసాను. ఉద్యోగంలోంచి తీసేసారు.... ప్రామిసరీనోటు ఎందుకు?- ఐ.ఓ.యూ. ఎందుకు? మాటచాలు, నా మరణం నా కుటుంబానికి

తీరనిలోటు, అయినా ఋణగ్రస్తుడిగా వెళ్ళిపోవటం నాకిష్టంలేదు. ఏ చట్టమూ నాకు చెప్పలేదు. గానీ చట్టానికి అతీతంగా కూడా ఒక న్యాయం వుంటుందని నేను అనుకుంటున్నాను. నా సైకిలు తీసుకొని నన్ను ఋణవిముక్తుణ్ణి చెయ్యండి బాబూ........"

చేతుల్లోంచి బోయ్ తల వాలిపోయింది.

o o o

రాత్రి ఎనిమిదింటికి శవ ఇంటికొచ్చిన గాంధీని చూసి రామ్మోహనరావు ఆశ్చర్య పోయాడు. అయినా విస్మయాన్ని బైటకి కనిపించనివ్వకుండా 'కమిన్' అన్నాడు.


"ఉపోద్ఘాతాలు వద్దు. వెంటనే సబ్టెక్టులోకి వస్తాను. కారణాలు అడక్కండి నేనూ పేపరు ధర తగ్గిస్తాను. పదిరోజుల్లో పుస్తకాలు సప్లై చేస్తామని పేపరు స్టేట్ మెంట్ ఇద్దాం" అన్నాడు గాంధీ కుర్చీలో కూర్చుంటూ.

ఈసారి రామ్మోహనరావు మొహంలో అలజడి కొట్టొచ్చినట్టు కనబడింది. "ఎందుకు అన్ని మెట్లు ఒక్కసారిగా దిగివచ్చావ్? మీ అంజిరెడ్డి కాదన్నాడా? లేక అతని తరఫున వుంటే ఓటమి తప్పదని తెలిసిందా?" అన్నాడు హేళనగా. గాంధీ మొహం ఎర్రబడింది.

"కారణాలు అనవసరం. ఒకవేళ నేను కారణం చెప్పినా 'ఓ! ఇంత చిన్న కారణంగా నువ్వు ఓటమి వొప్పుకుంటున్నావా? నేను నమ్మను అంటారు'. రామ్మోహన్‌రావుగారూ! రాష్ట్రంలో పేపరుని కంట్రోలు చేసేది మనం ముగ్గురం. అందులో నేను బేషరతుగా లొంగిపోతున్నాను, దాంతో ఈ పోరా టంలో మీకు విజయం లభించినట్టే! ఈ ప్రపోజల్‌ని మీరెందుకు వొప్పు కోరు?" అన్నాడు.

"నువ్వు నా ప్రత్యర్థివి. ఇలా వున్నట్టుండి ఒక్కసారిగా వచ్చి నేను యుద్ధాన్ని విరమించుకున్నాను, అని అంటే నమ్మెయ్యటానికి నేను వెధవని కాను. నాకు కారణాలు కావాలి."

గాంధీ ఒక్కసారిగా స్వరం హెచ్చించి "కారణాలు గావాలా? చెప్పినా మీకు అర్థం అవుతుందో కాదో.... మన ఈ పట్టుదల కారణంగా, ఎంతో మంది



చిన్నచిన్న కుర్రవాళ్లు ప్రాణాలు కోల్పోతున్నారు. గాబట్టి నేనీ పోరాటం విరమించుకోదల్చాను అని నేనంటే మీరు నమ్ముతారా? నన్ను ఆదర్శంగా తీసుకున్న వార్డ్ బోయ్ మన విద్వేషాల కారణంగా రక్తపు మడుగులో కొట్టుకుంటూ కొట్టుకుంటూ తన ఆఖరి అప్పు తీరుస్తూ మరణించటం చూసి నేనీ రాత్రి ఈ సంధి ప్రతిపాదన చేస్తున్నానంటే ఆ సెంటిమెంటుని మీరు గుర్తిస్తారా?" అన్నాడు.

"గుర్తించను" అన్నాడు రామ్మోహనరావు నిర్మొహమాటంగా.

"దీని వెనుక ఏదో పెద్దప్లాను వుందని నా అనుమానం. నీ వెనుక అంజిరెడ్డి రాలేదేం?"

"ఈ ప్రతిపాదన అతడి దగ్గిరా చేసాను. అతడు వొప్పుకోలేదు". అన్నాడు గాంధీ.

రామ్మోహనరావు బిగ్గరగా నవ్వేడు. "అతడెలాగో వోడిపోతున్నాడని తెలిసి, నన్ను మంచి చేసుకుందామని ఇటు వచ్చావన్నమాట. గుడ్, కానీ ఒక విషయం గుర్తుంచుకో. ఇలాటి చీప్ ట్రిక్స్ వేసి నా ప్రాపకం సంపాదించినా

కూడా నిన్ను అల్లుణ్ణి చేసుకోను. అలాటి ఆశలు ఏమీ పెట్టుకోక. కావాలంటే అయిదు సంవత్సరాల క్రితం నీకిస్తానన్న గుమస్తా వుద్యోగం అలాగే వుంది. అదే ఇస్తాను. గడువు తీరేక....." అన్నాడు.

గాంధీ అతి కష్టంమీద ఆవేశాన్ని అణుచుకున్నాడు. "అప్పుడే పందెం గెలిచానని సంబరపడి పోకండి. ఇంకా టైముంది." అన్నాడు.

"చూద్దాం"

గాంధీ విసురుగా బైటకొచ్చేసేడు.

ఈ సంభాషణ జరుగుతున్నంత సేపూ లోపలిగదిలో గోడకు ఆనుకొని నిలబడి హారిక వింటూన్నది. తండ్రి 'కాదు, అనగానే వచ్చి ఆసంభాషణ మధ్యలో జోక్యం కలిగించుకోవలన్న కోర్కెని అతి కష్టంమీద అణుచుకుంది. గాంధీ బైటికి వెళ్ళి పోతున్నపుడు మాత్రం కిటికీ తెరతొలగించి చూడలన కోర్కెని మాత్రం అణుచుకో లేక పోయింది.

ఇంటికి వచ్చిన తరువాత కూడా చాలా సేపటి వరకూ గాంధీ మూడ్ బాగా లేదు. ఎవరి మీదో తెలియనికసి ! అందరూ తనకి ప్రత్యర్థులయి పోయారన్న భావన. హారిక....లక్ష్మి....అంజిరెడ్డి....రామ్మోహనరావు....

లేదు లేదు. ఈ చివరి క్షణంలో నిరాశా భావం కలుగ కూడదు. ఇపుడే అన్ని శక్తులూ కూడ గట్టు కోవాలి. తనొక్కడే ఒంటరిగా పోరాడాలి. తనేమిటో అందరికీ చూపించాలి...

రామ్మోహనరావు చెప్పింది నిజమే ! ఇంకా టైమ్ పూర్తిగా నెలకూడా లేదు, సంపాదించవలసింది పాతికలక్షలుంది.

ఈస్ట్రైకు ఇంకా ఇలా ఎంత కాలం కొనసాగుతుందో తెలీదు. తనేమో ఫ్యాక్టరీ మానేసుకొని కూర్చున్నాడు. ముఖ్యమంత్రీ, హోంమినిస్టరూ పరిస్థితిని చక్కబెట్ట లేక పోతున్నారు. విద్యాశాఖ మంత్రి భవిష్యత్ కార్యక్రమం తెలియటం లేదు.

అవును..ఎందుకు విద్యాశాఖమంత్రి ఇంతకాలం మౌనంగా వున్నాడు ?

కొంతకాలం క్రితం అంజిరెడ్డి తనతో అన్న మాటలు గుర్తొచ్చాయి.

"ఈస్ట్రైకు పరా కాష్టకు చేకోరుగానే మన విద్యాశాఖమంత్రి ఒక అద్భుతమైన నిర్ణయాన్ని తీసుకోబో తున్నారు. ఆ నిర్ణయంతో ఈ సమస్య పరిష్కారం అవుతుంది. దానితో ఇటు ప్రజలూ అటు ప్రధాన మంత్రి కూడా విద్యామంత్రినే ముఖ్యమంత్రి అవ్వాలని కోరుకుంటారు.... పేపరు ధర తగ్గితే నాకు యాభై లక్షలు నష్టం వస్తుంది-నిజమే. కాని ముఖ్యమంత్రి పదవి ఖరీదు రెండు కోట్లు వుంటుంది. పేపరు వ్యాపారం కన్నా ముఖ్యమంత్రి పదవీ వ్యాపారం పదిరెట్లు పెద్దది."

—ఏంటా అద్భుతమైన నిర్ణయం?

ఏ నిర్ణయం ఇటు ప్రజల్నీ అటు ప్రధాన మంత్రినీ కన్విన్స్ చేసి-రాష్ట్ర పరిస్థితుల్ని చక్కబరిచి ముఖ్యమంత్రిగా అతడికి పదవినిస్తుంది?

ఏమిటి... ఏమిటి....ఏమిటది?

అది తెలుసు కోవటం మీదే తన భవిష్యత్తు ఆధారపడి వుంటుంది.

తపకెక్కువ అనుభవం లేదు. ఈ ఫీల్డులో....ఉన్న వాళ్ళందరూ తల పండి పోయిన వాళ్ళు. వాళ్ళ అనుభవంలో పోల్చుకుంటే తనది సముద్రంలో నీటి బొట్టు లాటిది. అయినాసరే....కాగితం పరిశ్రమ అనే చదరంగం బోర్డు మీద - విద్యార్థులనబడే పావుల్తో రామ్మోహనరావు, అంజిరెడ్డి ఆడే చదరంగం ఆటలో తను 'పణం' కాకూడదు. వీటన్నిటికీ మించి తన లక్ష్యం పేపరు మిల్లు రాష్ట్ర ప్రగతి, ప్రజల సంక్షేమం వగైరావగైరా కాదు. యాభై లక్షలు సంపాదించటం.

అదీ - మార్చి పందొమ్మిదిలోపులో.

గాంధీ ఇలా బుర్ర బద్దలు కొట్టుకొని ఆలోచిస్తున్న సమయానికి- మరోవైపు రామ్మోహనరావు కూడా కంగారు పడసాగాడు. అసలు అతడు అనుకున్నది వేరే. విద్యార్థుల అలజడి మొదలవగానే ధర తగ్గించి ప్రభుత్వంలో పలుకుబడి సంపాదించవచ్చునను కున్నాడు. కానీ అంజిరెడ్డి మిల్లులు మూసెయ్యటం లాటి Drastic Action తీసు కుంటాడనుకో లేదు. ఇప్పుడిక తను ధర తగ్గించినా లాభం లేదు. మార్కెట్‌లో సరుకు సంతృప్తి కరంగా లేదు కాబట్టి.

ఇటు వంటి పరిస్థితుల్లో గాంధీ అతడిని కలుసు కున్నాడు.... గాంధీ కోర్కెని మన్నించి అతడు రాజీ కొచ్చి వుంటే మరో మలుపు తిరిగివుండేది. అతడి అహం అడ్డువడింది.

దానికితడు చాలా పెద్ద పెనాల్టీ చెల్లించవలసి వచ్చింది. గాంధీ ఎర్ర పెన్సిల్‌తో మొదటి మూడు అపాయింట్ మెంట్లూ కొట్టేసి 'హోంమినిస్టర్' అని వ్రాసింది అందుకే.


o o o

"ఇవన్నీ నిజమని ఎలా చెప్పగలరు ?" అడిగాడు హోంమినిష్టరు చేతిలో వున్న కాగితం వంక చూస్తూ.

"కొన్ని నెలల పాటూ నా మనిషి అతడి ఇంట్లో తిరుగుతూ అతడి రహస్యాలు కనిపెట్టటం జరిగింది కాబట్టి."

"అంత సులభంగా రామ్మోహనరావు బైటపడతాడనుకోను"

"అతడంత సులభంగా బైటపడలేదు. ఎంతో కష్టపడి అతడి అంతరంగపు విషయాలు సేకరించటం జరిగింది."



"ఎక్కడెక్కడ ఎంతెంత డబ్బు దాచింది - ఏయే బ్యాంకుల్లో ఎంతెంత రహస్యపు అకౌంట్లు వున్నదీ ఎలా కనుక్కున్నారు ?"

"కాదు...." అన్నారు గాంధీ "....అతడు నామీద నా బంధువులాటి హనుమంతరావు అనే గూఢాచారిని నియమించాడు. మధ్యలో హనుమంతరావు చచ్చిపోయి, అతడి భార్య విధవరాలైంది. ఆమెకి పని కల్పించాల్సిన బాధ్యత నామీద పడింది. ఈ పని అప్పగించాను." గాంధీ నవ్వాడు "....టిట్ ఫర్ టాట్"

హోంమినిష్టర్ కళ్ళప్పగించి గాంధీ వైపోక్షణం చూసేడు. ఈ కుర్రవాడు రాజకీయాల్లో ప్రవేశించక పోవటం తమ అదృష్టం.

"ఆమే ఈమధ్యకాలంలో రామ్మోహనరావుకి దగ్గిరవుతూందేమో: మనకి వచ్చిన ఇన్ఫర్మేషను ఒకవేళ తప్పయితే చాలా అభాసు పాలు కావల్సి వస్తుంది. ఆ తరువాత చాలా సమస్యల్ని ఎదుర్కోవలసి వస్తుంది కూడా."

"ప్రియంవద అలా చెయ్యదని నాకు నమ్మకం వుంది" లేస్తూ అన్నాడు గాంధీ "ఆమెకూ నాకూ ఏ సంబంధం లేదు. ఆమాటకొస్తే రామ్మోహనరావుతో దగ్గిర సంబంధం పెట్టుకుంటే తప్ప ఈ రహస్యాలు బైటకు తీసుకు రాలేదు.

అయినా ఆమె నామనిషే అని నేను నమ్ముతున్నాను. ఎంతో పకడ్బందీగా, ఎన్నో నెలల పాటూ మూడో కంటికి తెలియకుండా ఆమె నేనూ కలిసి ఈ రామ్మోహనరావు మీద పని చేసేం. ఆమె భర్త తన మనిషి అని అతడికి గట్టి నమ్మకం. ఈమె నాపైపు పని చేస్తుందని కలలో కూడా అనుకోడు. మన మీరిస్కు తీసుకుందాం. ఈదెబ్బతో అటో ఇటో తేలిపోవాలి."

హోంమినిస్టరు కొంచం సేపు ఆలోచించి 'సరే' అన్నాడు.

ఆ రాత్రే ఇన్‌కంటాక్సు - సి. బి. ఐ వాళ్ళు సంయుక్తంగా రామ్మోహనరావు ఇంటిమీద దాడి చేసారు. పదిలక్షలుపైగా బ్లాక్‌మనీ, మరికొన్ని పత్రాలు దొరికాయి.

ఆ రాత్రే రామ్మోహనరావుకి మరో సారి గుండెపోటు వచ్చింది.

ం ం ం

లక్ష్మి నిరాహారదీక్ష ప్రారంభించి అప్పటికి ఎనిమిదోరోజు.


ముందు రిలే నిరాహార దీక్షలు సాగించారు. తరువాత స్వయంగా లక్ష్మి ఈ పనికి పూనుకుంది.

పేపరు మిల్లు బైట గేటు దగ్గిర టెంటు వేసారు. కార్మికులు మొదటి రోజు నినాదాలు మొదలు పెట్టారు. ఆస్థుల సంరక్షణ కోసం పోలీసులు వచ్చారు. రెండో రోజు ఘర్షణ జరిగింది. అయిదుగురు అరెస్టు అయ్యారు.

ఆ అడవి ప్రాంతంలోవున్న ప్రతిపక్షం సభ్యుడు... ఈ లాకౌట్ చట్ట విరుద్ధమనీ, కార్మికుల హక్కులకు వ్యతిరేకమనీ చెప్పి నలుగురు లేబర్ యూనియన్ లీడర్లనీ, యూనియన్ తాలూకు ఫండ్స (డబ్బు)నీ తీసుకుని రాజధానివచ్చి ఒక స్టార్ హోటల్‌లో మకాంపెట్టి ప్రభుత్వంతో రోజుల తరబడి చర్చలు సాగించటం మొదలు పెట్టాడు.

ఫ్యాక్టరీ గొట్టంలోంచి పొగరావటం ఆగిపోయింది. బాయిలర్ చల్లారి పోయింది.

ఈ ఎనిమిదిరోజుల్లోనూ లక్ష్మి బాగా నీరసపడి పోయింది. తన నిరాహార దీక్షవల్ల ప్రభుత్వం కళ్లు తెరుస్తుంది అన్న నమ్మకం ఆమెకులేదు. కానీ గాంధీ మెట్లు దిగి వస్తాడని మాత్రం నమ్మకం వుంది.



"వందెమా ?"

"ముందు నీ మొదటి పందెం తాలూకు గడువు తీరనీ. రెండో పందెం కాద్దువుగానీ" అన్నది లక్ష్మి.

గాంధీ మరింత సీరియస్ అయి, "కలలోకూడా వూహించని పరిణామాల్ని నువ్వు తట్టుకోలేవు లక్ష్మీ ! మనుష్యుల మంచితనం మీద పందెం కాయక. ఓడి పోతావు. దున్నపోతుల్లాటి ఈ మనుష్యుల గురించి నాకు బాగా తెలుసు" అన్నాడు.

లక్ష్మి జవాబు చెప్పలేదు. లేచి నిలబడింది. మరి మాట్లాడవలసింది లేనట్టు అడుగు ముందుకేసి, "మా దీక్ష కొనసాగుతుంది. ఎప్పటికైనా నువ్వు దిగిరాక తప్పదు. విష్ యూ బ్యాడ్ లక్" అని, చీకట్లో తన టెంట్ వైపు కదిలి పోయింది.

o o o o o

తమ యజమాని వచ్చాడనేసరికి కార్మికుల్లో కలవరం రేగింది. నిజానికి అప్పటి వరకూ వాళ్ళు అయోమయంలో కొట్టుమిట్టులాడుతున్నారు. ఇది

మామూలు స్ట్రయికు అయి, ఏవో కోర్కెలు సాధించటానికి అయితే వాళ్ల గొడవ చెయ్యవచ్చు. కానీ యజమాని ఫ్యాక్టరీ మూసేసుకు వెళ్ళిపోతే ఏంచెయ్య గలరు ? ఈ స్థితిలో కొట్టుమిట్టులాడుతూ వుండగా గాంధీ తిరిగి రావటం ఆశా కిరణంగా కనిపించింది. దానికితోడు అతడు రాగానే చర్చలకి పిలిచాడు వాళ్ళని.

రౌండ్ టేబిల్ చుట్టూ నాయకుల్ని కూర్చోబెట్టి చెప్పటం ప్రారంభించాడు. "ఫ్రెండ్స్ : మీరూ నేనూ కలిపి ఈ జి.టి.హెచ్ మిల్‌ని ఎంతో అభివృద్ధిలోకి తీసుకొచ్చాం. ఈరోజు కొన్ని అనివార్య కారణాలవల్ల దీన్ని మూసెయ్యవలసి వచ్చింది. కానీ ఈ రోజు నేను తప్పు తెలుసుకున్నాను. పేపరు పరిశ్రమని చేతి వేళ్ళమధ్య ఆడిస్తున్న ఇద్దరు గొప్ప పారిశ్రామికవేత్తల మధ్య నేనిక నలగదల్చుకోలేదు. నా కార్మికుల క్షేమంకోసం నేను నా ఫ్యాక్టరీ తిరిగి ప్రారంభిద్దామనుకుంటున్నాను. ఈ శలవులోకూడా మీ అందరికీ జీతాలిచ్చే షరతుమీద".

మొదట వాళ్ళకి అతడు చెప్తున్నది అర్థంకాలేదు. కాగానే హాలంతా చప్పట్లతో నిండిపోయింది. ఇది తమకి గొప్ప విజయంగా భావించారు నాయకులు. అక్కడ సూదిపడితే వినబడేటంత నిశ్శబ్దం వ్యాపించింది.

గాంధీ తిరిగి కొనసాగించాడు. "సాధారణంగా ఎవరైనా లాకౌట్ ప్రకటిస్తే - జీతాలు ఎలా ఎగ్గొట్టాలా అని కారణాలు అన్వేషిస్తారు. నేను ముందు నుంచీ అలా చెయ్యలేదు. చట్టబద్ధంగా మీకు రావల్సినది ఇచ్చే, ఫ్యాక్టరీ మూసేసాను. అయినా మీరు నిరాహార దీక్ష ప్రారంభించారు. అదీ మీలో మీరు కాదు. యజమాన్యం తరఫున ఇంతవరకూ పనిచేస్తూ వచ్చిన జనరల్ మేనేజర్ క్షణాల మీద కార్మికులవైపు తిరిగిపోయి ఈ దీక్ష ప్రారంభించింది.... నేనూ మనిషినే. నాకూ పగా, ఆవేశం వుంటాయి. మీరు నా వైపునుంచి ఆలోచించండి." అని అందరివైపు చూసి, నెమ్మదిగా అన్నాడు. "—ఫ్యాక్టరీ ఈరోజు రాత్రి షిఫ్టు నుంచీ తెరవబడుతుంది.... మీరెవరూ లక్ష్మి గురించి - ఆవిడ చేస్తున్న నిరాహార దీక్ష గురించీ పట్టించుకోకుండా పనిలో చేరిపోయే షరతుమీద...." చివరి మాట నొక్కి అన్నాడు. "....ఆవిడ మీ మనిషికాదు. మామనిషి. ఆవిడను గురించిన నిర్ణయం మమ్మల్ని తీసుకోనివ్వండి. అదే నేను కోరేది".

జలుబు లక్షణాలలో మిమ్మల్ని చికాకు పెడుతూన్నది ఏది?




జలుబూ, రొంపవల్ల వచ్చే అస్వస్థతలన్నిటి కోసం తీసుకోండి

డబుల్ పవర్ విక్స్ ఏక్షన్-500

జలుబు పట్టిందంటే ఒకటి కాదు పది చికాకులు, మీరిక నీరస పడిపోతారు. డబుల్ పవర్ విక్స్ ఏక్షన్-500 ఒక్క మాత్రలో, ప్రభావంగల, జలుబునుంచి ఉపశమనం యిచ్చే పదార్థాలన్నీ కలిసి వున్నాయి. మీకు పట్టిన జలుబునుంచి ఉపశమనం యిస్తూనే, మీరిక మునపటిలాగే చురుకుగా వుండగలుగుతారు. డబుల్ పవర్ విక్స్ ఏక్షన్-500 లోగల అద్వితీయమైన 4-రకాల చర్య. రొంపా, జలుబూ, దాని లక్షణాలన్నిటినుంచీ సత్వరంగా, ప్రభావపూరితమైన ఉపశమనాన్నిస్తుంది.

1. జలుబువల్ల వచ్చే తలనొప్పి, వంటినొప్పి నుంచి ఉపశమనం.
2. ముక్కు దిబ్బడ వెయ్యడంనుంచి ఉపశమనం.
3. గొంతు గరగర లాడటం, గొంతు నొప్పినుంచి ఉపశమనం.
4. జలుబువల్ల వచ్చే జ్వరమూ మరియు ఫ్లూని అదుపులో పెడుతుంది.



డబుల్ పవర్ విక్స్ ఏక్షన్-500 జలుబునుంచి ఉపశమనం యిస్తూనే మిమ్మల్ని చురుకుగా ఉంచుతుంది.

AHL-42

నాయకులు మొహ మొహాలు చూసుకున్నారు. తన మాటల్తో వాళ్లు పూర్తిగా కన్విన్స్ అవలేదని గుర్తించాడు గాంధీ. తిరిగి కొనసాగించాడు. "లక్ష్మికీ నాకూ వున్న బాంధవ్యం మీకు తెలిపిందే. ఆమె ఈరోజు స్ట్రైకు చేస్తున్నదీ అంటే అది మీమీద ప్రేమతో కాదు. కేవలం నామీద వ్యక్తిగతమైన కక్ష సాధించటం కోసం. అందువల్ల ఈ పోరాటంలో ఆమె గెలిచిన భావం రానివ్వటం ఏమాత్రం ఇష్టంలేదు. ఆమె మీ మనిషి కాదు. ఆమెను వదిలిపెట్టి మీరు పనిలో చేరాలనుకుంటే-అది మీ కార్మిక ఐక్యతకి ఏ విధంగానూ భంగం కాదు. మీరు ఆలోచించి నిర్ణయించుకొని నాతో సహకరించండి. నేను మీవాణ్ని. నన్ను పూర్తిగా నమ్మండి...."

o o o

సాయంత్రం అయ్యేసరికి కూలీలు పని ప్రారంభించారు. కార్మికులు ఫ్యాక్టరీలోకి ప్రవేశించసాగేరు. గాంధీ మాటలు హిప్నాటిక్ ప్రభావం చూపించాయ్ వారిమీద. ఆమె టెంట్ ముందునుంచే గుంపులు గుంపులుగా లోపలికివెళ్ళసాగేరు. ఆమె నిర్లిప్తంగా వారి వైపు చూడసాగింది. ఆమెని ఎవరూ పట్టించుకోలేదు. ముసలివాడు మాత్రం ఆమె దగ్గరికి వచ్చాడు...."ఎందుకిలా ఇట్టా కూసున్నావు? ఆళ్లు మన కోర్కెలన్నీ వప్పుకున్నారుగా లేవరాదూ" అన్నాడు.

లక్ష్మి మాట్లాటలేదు.


తనవైపు కనీసం చూపన్నా సారించకుండా లోపలికి వెళ్ళిపోతున్న తోటి కార్మిక నాయకుల్ని నిర్వేదంగా చూస్తూ అలాగే కూర్చుండి పోయింది. గాంధీ ఎక్కడ దెబ్బ కొట్టాలో అక్కడ కొట్టేడు. చాలా నాజుగ్గా! కానీ అగ్నిపర్వతం బద్ధలయ్యేలా!

బాగా చీకటి పడింది.

నీడలు ఆమె మొహం మీదనుంచి నెమ్మదిగా పాకి చుట్టూ దట్టంగా అలముకుంటున్నాయ్!

రాత్రి అయింది.

తొమ్మిది..........పది..........పదిన్నర.



ఆ చీకట్లో గాంధీ కారు నెమ్మదిగావచ్చి టెంట్ ముందు ఆదింది. గాంధీ కారు దిగి శబ్దం కాకుంటా డోర్ వేసాడు. టెంట్ దగ్గరికి వచ్చాడు సన్నటి స్వరంతో- విజయం సాధించిన కంఠతో "....చూసేవా లక్ష్మి!" అన్నాడు.

లోపలున్నించి సమాధానంలేదు. ఏదో అనుమానం వచ్చి అతడు తొంగి చూసేడు.

టెంట్ ఖాళీగా వుంది.

28

ఎయిర్ పోర్టు హడావుడిగావుంది.

హోంమినిష్టర్ ఢిల్లీ వీడ్కోలు ఇవ్వటానికి వచ్చినవాళ్ళతో కళకళలాడుతూ వుంది.

ఒక మూల నిల్చుని వున్నాడు గాంధీ.

అతడూ ఢిల్లీ వెళ్తున్నాడు. హోం మినిష్టర్ పక్కసీటే అతడిది. అయితే వాళ్ళిదరూ కలిసి వెళ్తున్నారన్నది మూడోకంటికి తెలీదు. అంత జాగ్రత్తగా ప్లాన్ వేయబడింది.

గాంధీ మనసంతా టెన్షన్‌తో నిండి వుంది.

ఈ ప్లాత సక్సెస్ మీదే పన గెలుపూ ఓటమీ నిర్ణయింపబడి వుంటాయ్.

చాలా [illegible]

డీల్ చెయ్యవలసింది ప్రధాన మంత్రితో.

నెగ్గితే ……..

కేవలం ఆ ఆలోచన రాగానే అతడి మనసంతా అదోరకమైన ఉద్విగ్నతతో నిండిపోయింది.

ఈరోజు సాయంత్రం అయిదింటికి ప్రధానమంత్రి దగ్గిర ఇంటర్వ్యూ తీసుకున్నాడు హోం మినిస్టర్. ఆ మీటింగ్‌లో తను కూడా వుండబోతున్నా డన్న విషయం కేవలం ముగ్గురికే తెలుసు. తనకీ, హోం మినిస్టర్‌కీ. ప్రైం మినిస్టర్‌కీ!

ప్రయాణీకుల్ని విమానంలోకి ఎక్కమని పిలుపు వచ్చింది.

అతడు బ్రీఫ్‌కేసు పట్టుకుని ఎక్కబోతూ వుంటే దూరంనుంచి విద్యార్థి పరుగెత్తుకు రావటం కనిపించింది. గాంధీ దగ్గిరకొచ్చి ఆగేడు. వగరుస్తూ "గాంధీ- లక్ష్మి ఆత్మహత్య ప్రయత్నంచేసింది" అన్నాడు.

గాంధీ చేతిలో బ్రీఫ్‌కేస్ జారిపోయింది.

"ఏమిటీ?" అన్నాడు అర్థంలేనట్టూ.

"కిరసనాయిలుతో వళ్ళు కాల్చుకుంది. పరిస్థితి చాలా సీరియస్‌గావుంది. మొహం పూర్తిగా కాలిపోయింది" అన్నాడు ఆయాసంతో.

గాంధీ ఫోన్ దగ్గిరకి ఒక్క అంగలో పరుగెత్తాడు. విద్యార్థిని అడిగి ఆస్పత్రి ఫోన్ తెలుసుకుని, స్పెషల్ వార్డుకి ఫోన్ చేసేడు.

"ఎలావుంది పరిస్థితి" వణుకుతున్న కంఠంతో అడిగాడు.

"సీరియస్సే. బ్రతకటం కష్టం" అటునుంచి డాక్టర్ అన్నాడు. నిస్సహాయతా, కోపం, ఉక్రోషం, రోషం, అన్నీ కలిసిన ఆవేశంతో ఫోన్ రిసీవర్‌ని నేలకి విసిరికొట్టాడు గాంధీ. ఎందుకు లక్ష్మి- ఎవర్ని ఉద్ధరించటంకోసం చేసేప్ ఇదంతా ఏ కక్ష సాధించటం కోసం……..

(ఇంకా వుంది)

మినీ కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందిన కథ

ఫోటో

వి. రాజా రామ మోహన రావు


వ్యక్తిగతమైందీ, అందులో మరీ బలమైంది కాకపోతే ఏ విషయమైనా సరే పూర్తి వివరాలతో గుర్తులేకుండా పోతున్న వేగంలో గడుస్తోంది బతుకు. నా విషయం కూడా దీనికి భిన్నంగా ఏం లేదు.

చాలా రోజుల క్రితం స్నేహితుడు చంద్రతో కబుర్లు చెప్పుకుంటున్నప్పుడు జరిగింది యిది. సమాచారం ఎలా అందిందో గుర్తులేదు. ఎవరి ద్వారా ఎవరికి అందిందో గుర్తులేదు. నేను చంద్రతో అన్నానో, వాడే నాతో అన్నాడోకూడా గుర్తులేదు.... కానీ విషయం మాత్రం గుర్తుంది. కళ్ళతో చూడకపోయినా, విన్న సమాచారమే అయినా గుర్తుంది.

నగర జీవితం.... రోజు రోజుకీ పెరిగిపోతున్న యిరుకు.... అనేక రకాల వ్యాధి ప్రతి మనిషి చుట్టూ కనిపించకుండానే పేరుకుపోతున్న కుళ్ళు విషం.... తెలిసీ తెలియకుండానే వాటికి కొంచం కొంచం బలిఅవుతూ కొంచం కొంచంగా శవరూపం పొందుతున్న జన జీవితం.... యిలా వీటి గురించి మాట్లాడుకుంటూ.... కనీసం కొన్నాళ్లైనా ఏదో పల్లెకివెళ్ళి గడపాలన్న నగరపు రొమాంటిక్ కోరికకి లోనై ఆ తాలూకు వూహల్లో పడ్డాం....

మాటలోంచి మాటసాగి పల్లెల నగరాల పోలిక, రకరకాల యిబ్బందులు.... డబ్బు గొడవలు.... పేదరికం బాధల్లోకి వెళ్ళాం.

చెత్త కుండీల్లో పారేసిన ఎంగిలాకుల్లో మెతుకులు పోగేసుకు తినటం


రామ బాణం
దేశం భవిష్యత్తు మన ఎలిమెంటరీ స్కూళ్ల మీదే ఆధారపడి వుందన్నారు - కీ॥శే॥ సర్వేపల్లి రాధాకృష్ణ గారు!!
చదువు మొదలయ్యేది ఎలిమెంటరీ స్కూల్లోనే!!
ప్రతి విద్యార్థి బుర్రకీ పదును పెట్టేది అక్కడే!!
వాళ్లని చక్కటి భావి పౌరులుగా తీర్చిదిద్దే భారం ఎలిమెంటరీ స్కూలు టీచర్ల మీదే వుంది!!


మన టీచర్లందరూ శ్రద్ధా భక్తుల్తో తమ కర్తవ్యం నెరవేరుస్తున్నారు!! కష్ట పడి పిల్లలక్ పాఠాలు నేర్పుతున్నారు!!
ప్చ్! ఇకనుండి మాష్టార్లు వేరే పనులు చూసుకోవాలి!!
?
అదే! మధ్యాహ్న భోజన పధకం ప్రవేశపెట్టారుగా! మాష్టార్లకి వంటలూ వార్పుల్తో సరిపోతుంది!! చదువు చెప్పడానికి వాళ్ళకి టైమెక్కడుంది??




ఫుట్‌పాత్‌లమీద బతకటం, పేవ్‌మెంట్ మీద వొళ్ళమ్ముకోటం నగరం పేదరిక రూపమైతే, వర్షాల్లేక, ఏళ్ళ తరబడి పంటల్లేక.... సరిగ్గా తాగటానికి నీరులేక రోగాలకి, ఆకలి వ్యాధులకి అల్లల్లాడే పేదబతుకు పల్లెల్లో.....

అనేకచోట్ల అనేక దారుణాలు.... ఆ కాలంలో చాలా పల్లెల్లో జరిగిన దారుణం.... చిన్న రైతులు, బక్క రైతులు తమకి తింటానికి తిండిలేక.. పొలం పనులకి అహర్నిశలు అవసర మయ్యే గొడ్డూగోదాకి నాలుగు గడ్డిపర కలు వెయ్యలేక తప్పవి సరై.... తెచ్చి పెట్టుకున్న కసాయితనంతో వేల కొద్దీ గొడ్డని కసాయి వాళ్ళకి అయి దుకి పదికి అమ్మేసిన దారుణం......... తమతోపాటు బతికిన వో జీవిని........ ఒకపూట తిండికోసం అమ్మేసిన దారుణం........

మా యీ కబుర్లలోనే ఆ విషయం కూడా దొర్లింది... అది వో ఫొటో. ఆ ఫొటోకూడా వేలకొద్దీ జనాన్ని కరువుకాటకాల్ని, దారుణాల్ని చూపిం చేది కాదు.... కానీ వాటన్నింటి ప్రతి రూపం...

జ్యోతి



ఆ ఫోటోలో వున్నది వో అమ్మాయి వో అబ్బాయి....... వాళ్ళ వెనక అయిదారుగురు పెద్దలు....

ఆ అబ్బాయి పెళ్ళికొడుకు........ అమ్మాయి పెళ్ళికూతురు.... అదిపెళ్ళి ఫోటో.... జన జీవితంపట్ల ఆసక్తి వున్న ఎవరో ఫోటోగ్రాఫర్ తీసిన ఫోటోఅది.... ఎవరూ తీయించింది కాదు.......

ఎంత లోభి అయినా పెళ్లి సమయంలో విచ్చలవిడిగా ఖర్చుపెట్టే సంప్రదాయం మనది.... ఆర్థికంగా వీలున్నంత వరకేకాదు. ఆ సమయంలో అందినంత వరకూ అప్పుచెయ్యటం సమంజసం అన్న పెళ్ళి ఆచారం మనది.... అలాంటి పెళ్ళి సమయం అది....


పెళ్ళికొడుక్కి వంటిమీద చొక్కా లేదు.... తలకో తువ్వాలు గుడ్డతప్ప..

పెళ్ళికూతురికి చీరా, జాకెట్టు వున్నాయి కానీ.... కుడిచేతి భుజం మీద పెద్ద చిరుగు.... సగం భుజం జాకెట్టు చిరుగులోంచి కనిపిస్తోంది....

మదిలో మాట

మరణమా ! మరణమా ! రమ్మా
నీ ప్రశాంత వొడిలో పరుండనిమ్మా
ప్రాణమా ! ప్రాణమా ! పొమ్మా
పోషణా రహిత దేహము వీడి
భీషణ జీవన సంగ్రామంలో
చతుర్విధ సమస్యల శత్రుసైన్యం
ఆకలి బాధల యీటెలు
బరువు బాధ్యతల బాకులు చేబూని
నిత్యావసర వస్తు గజదండుతో
చదువు సంధ్య. ఉద్యోగ సద్యోగ
రథబలంతో
ప్రభుత్వ శుష్కవాగ్దానాల
అశ్వదళంతో
ఒక్కుమ్మడిగా దాడిచేసి ఒక్కనిజేసి
గాయము చేయని తావులేదు కాయముపై
గాలీ నీరూ కూడా
మందభాగ్యపు కదలితో మంతనమాడి
ఇనుప గజ్జెగట్టి వికృత హాసంతో
ప్రళయ తాండవం చేస్తున్నాయి.
రొట్టెముక్క లభ్యం
పద్మవ్యూహ ప్రవేశతుల్యం
క్షణక్షణ విలక్షణ సమస్యోద్భవ
లక్షితం
సగటు మానవుని జీవితం
బ్రతుకుపై ప్రేమ అంకురింపదు
ఆశల వూహలు అలసి సమసి
శరీరపు ప్రతి అణువూ
శాశ్వత విశ్రాంతి కోరుతుంది
సమస్త సమస్యా పరిష్కార
సాధనమా !
ఓ మరణమా ! మన్నించు హార్దిక
స్వాగతం.

కొండుగల రత్నరాజు



కొత్త గుడ్డలమాట అలావుంచి పెళ్ళి నాడే చిరుగుల్లేని పాతగుడ్డలేనా వేసుకోలేని పెళ్ళి అది....... ఆ పెళ్ళికూతురి మెడలో చిన్న పసుపుకొమ్మె తాళి బొట్టు........

అయినా ఆ అమ్మాయి, ఆ అబ్బాయి కళ్ళల్లో ఆశ.... శరీర శ్రమ తప్ప వాళ్ళ జీవన వ్యాపారానికి మరేం పెట్టుబడిలేని వాళ్ళ చూపుల్లో ఆశ..... జీవితంమీద........ కొత్తజీవితంమీద ఆశ........

అదీ ఆ ఫోటో........

చాలా అంకెలు, లెఖ్ఖలు.... అంచనాలూ చూపించలేని జీవితం వున్న ఫోటో........ ★

జ్యోతి



పవని
నిర్మల
ప్రభావతి

శ్రీశైల పర్వత సానువులలోనుంచి వస్తున్న చల్లని గాలి. ఓషధులతో నిండిన రకరకాల చెట్లూ, మహావృక్షాలూ, లతలూ దల మీదుగా వీస్తున్న సుగంధభరితమైన గాలి డాక్టర్ సుధాకర్‌ను ఓ విధమైన దివ్యానుభూతిలో ముంచెత్తుతోంది. అనంతంగావున్న బిల్వ వృక్షాలూ, లేత రుపు రంగుతో వున్న వాటి చిగుళ్ళూ, అద్భుత దృశ్యంగా తోస్తోంది. హాటకేశ్వరానికి షుమారు పన్నెండు కిలోమీటర్ల దూరంలోవున్న చిక్కటి అటవీప్రాంతమది. డాక్టర్ సుధాకర్ ప్రత్యేకంతన పరిశోధనలకోసం, ప్రభుత్వ అనుమతితోనూ, శ్రీశైల దేవస్థానం అనుమతితోనూ, కేటాయించుకున్న ప్రదేశమది. అక్కడ విశాలమైన ఐదు గదులతో అందమైన చిన్న బంగళా ప్రభుత్వమే ఆరు నెలల క్రితం నిర్మించి ఇచ్చిందతగాడికోసం. ఓ జీపూ, జీపు డ్రైవరూ, ఇద్దరు నౌకరు కుర్రాళ్ళూ, ఓ వంటవాడు, ఓ గూర్ఖా వుంటారతగాడికోసం. బంగళా చుట్టూరా ఇనుప ముళ్ళతీగతో ఎత్తైన కంచె వున్నది. "ఇది అభయారణ్యం... అంటే ప్రొటెక్టెడ్ ఫారెస్ట్! ఇక్క ప్రభుత్వ అనుమతి లేనిదే, వృక్షా నరకటం నేరం. స్వేచ్ఛగా తిరిగేజింకలు లేళ్ళు. దుప్పులు, అడవి దున్నలు అడవి పందులు చిరుత పులులు నక్కలు వివిధజాతి పక్షులు, వేటినైనాసరే, వేటా టము నేరమే! అంచేత ఇక్కడ అటవీ సంపద. పశువులు, మృగాలూ, నిత్యనూ నంగా వున్నాయి. మనలాటి నగరవాస లకు మనసు పులకించే ప్రకృతి ఇది.

సుధాకర్: మనిషి పాదం, అడుగుల విస్తరించినంతమేరా! భూమిమీద, ప్రకృ నాశనమైపోతోందీనాడు. నగరాల నాగరికత పెరిగేకొద్దీ, మనిషిలో మా వత్వం నశించిపోతోంది. పూర్వం ఆ మానవుడు తన ఆహారంకోసం మాత్రమే ఆత్మరక్షణకోసం మాత్రమే పక్షుల్ని మృగాల్ని వేటాడేవాడు. తనకోచిన గూడు నిర్మించుకొందికి మాత్రమే వృక్షాల్ని నరికేవాడు. ఈనాడిలాకాదు. మనిషి ఆక రుచులకు పక్షులూ, పశువులూ బలి

లూ క్రిమికీటకాలూ - ఒకటేమిటి? సాటి మనిషిని తప్ప. మిగతా అన్ని జీవరాసు లనూ బలిచేస్తున్నాడు. మానసికమైన [illegible], కాలుష్యాలను నిర్మింపజేయుటంతో గతి, అడవుల్ని అడవులే నరికింప బడుతోంది. వర్షాలు తగ్గిపోయాయి. పంటలు పోయాయి. భూమిలోని ఖనిజ సంపద అంతా మానవుడి నిత్య జీవితావసరాలకూ [illegible] న్యమూ, బ్యాలన్స్ కోల్పోయే భద్రతా రాహిత్యమూ ఏర్పడుతోంది. భూకంపాలు కాలవర్షాలు, సముద్రపు పొంగులూ, తుఫానులూ వాటి ఫలితమే!

గాలి, నీరు, ఆహారం, మనిషి రక్తం కూడా మలినమైపోతున్నాయి సిటీలలో. ధ్వని కాలుష్యం, వాతావరణ కాలుష్యం. మలినమైపోయింది. ఇది ఇలాగే కొనసాగితే మరో అర్ధ శతాబ్దంలోగా, ఏ జీవులకూ ఈ కాలుష్యాలను ఎదుర్కొనే శక్తి వుండదు. మనుషులు వ్యాధిగ్రస్తులూ బలహీనులూ, అల్పాయుష్కులూ అయి, మానవజాతి పశుపక్ష్యాదులకున్న శక్తి కూడా లేని స్థితిలోకి దిగజారవచ్చు.

డాక్టర్ సుధాకర్! నువ్వు నా శిష్యుడివి మాత్రమే కాదు. నా ఆశయాలనూ, ఆలోచనలను అర్థంచేసుకోగలిగిన మేధావివి. అందుకే నేనీ మహత్తర కార్యక్రమాన్ని నీ మీద పెడుతున్నాను. నువ్వు నిర్వహించి జయం సాధించగలవన్న దృఢవిశ్వాసం నాకుంది. నీకు అన్ని వసతులూ, ప్రభుత్వ సహాయంతో, నా పెట్టుబడితో కల్పిస్తానునీ కనువైన ప్రదేశాన్ని ఎన్నిక చేస్తాను. నీ ప్రయోగం ప్రారంభించు. గాలినీ, నీటినీ వాతావరణ కాలుష్యాన్నీ నివారించే "బాక్టీరియా"ను నువ్వు కనుగొనాలి. ఇది మన జన్మభూమిని. రాబోయే తరాలి నువ్వు. నీలాంటి యువ సైంటిస్టులు [illegible] త్వంగా ప్రసిద్ధిచెందిన ఈ శ్రీశైలపర్వత సానువులు నీకు అనుకూలమైనవి .... గో ఎహెడ్!"

సుధాకర్ ఉలిక్కిపడ్డాడు. ఆ మాటలు మరల మరల ప్రతిధ్వనించాయి. చుట్టూరా [illegible] గురువు. ప్రఖ్యాత సైంటిస్ట్ అయిన డాక్టర్ శివశంకరన్ వి. ఆజ్ఞ వ ఉద్బోధ తనకి చేశాడు డాక్టర్ శివశంకరన్, "వాతావరణ కాలుష్యాలను అరికట్టటంలో సైంటిస్టుల పాత్ర" అనేవిషయమైచర్చించటానికి అంతర్జాతీయ సైంటిస్టుల సమావేశానికి హాజరై, తిరిగివస్తూ విమాన ప్రమాదంలో మరణించాడు. అదే విమానంలోవుండిన తనూ, మరో ఇద్దరు పారాచూట్ల సాయంతో - కొనప్రాణాలతో బయటపడి బ్రతికారు డాక్టర్ శివశంకరన్ ఆజ్ఞమేరకు, తనిక్కడకు వచ్చాడీరోజు. తనూ ఆ విమానప్రమాదంలో మరణించి వుంటే, శివశంకరన్ కోర్కె, కోర్కెగానే మిగిలిపోయేదేమో! తను బ్రతికాడు అంటే తన మహత్తర కార్యక్రమం అమలు జరిపేందుకే బ్రతికాడు....

ఐదు గదులలో పెద్దదీ, విశాలమైనదీ అయినగది లేబొరేటరీ. మరోగది వంటకీ, డైనింగ్ రూంకీ కేటాయించబడింది. మరో గది, బెడ్ రూం కమ్ గెస్ట్ రూంగామార్చాడు మరోరూం నౌకర్లకి ఇంకో రూంలో, తన ప్రయోగశాల కవసరమైన ఆకులూ, తీగెలూ మట్టి, నీరు, వేర్లూ వగైరా వస్తువముదాయం భద్రపరచేందుకు. పెరట్లో చిన్న



౦ండా, వరండా చివరగా బాత్‌రూం కం ట్రిన్ వున్నాయి. అప్పుడప్పుడూ న్నింగ్ కవతలగా జింకలు పరుగెత్తు యి. నక్కలు వూళలువేస్తుంటాయి. జీవ సహజ ప్రకృతి .... మనోజ్ఞమైన ప్రకృతి ఇది. "చెంచులు వచ్చారుసార్!" 'కరు కుర్రాడి మాటలతో తృళ్ళిపడ్డాడు క్టర్ సుధాకర్. ఆలోచనలు కట్టిపెట్టి కండా చివరకు వచ్చాడు.

నలుగురు చెంచు యువకులు గోనెపట్టి ంచులలో సుధాకర్ కోరిన నమూనా ట్టి, ఆకులూ, వేర్లూ పట్టుకవచ్చారు విడి డిగా- అన్నీ చూశాడు.

"బావుంది" మెప్పుదలగా అన్నాడు. ంచులు సంతోషించారు. డబ్బులిస్తూ ళ్ళీ అన్నాడు "ఇవన్నీ శుద్ధిచేసేందుకు చెప్పినట్లు చేసేందుకు. మీలో ఇద్దరు పు ఒండి. ఎల్లుండి మరోరకం దినుసులు వల్సివుంటే చెబుతాను. తీసుకవద్దురు నీ!" అన్నాడు. చెంచు యువకులు ంతోషంగా తలలూపి వెళ్ళిపోయారు. ాలపాలు, పంచెలు లంగోటీల్లాగా బిగించి ట్టి, నల్లగా బలిష్ఠంగా వుండే ఆ యువకు కు ఈ బస్తీబాబు ఢిల్లీనుండి వచ్చాడనీ, గొప్ప చదువు చదివాడనీ, తెలుగువాడే నీ, తెలుగువాడె వుండీ తెలుగులోనే మాట్లాడుతున్నాడనీ" చాలా ముదుపుగా ుంది. గౌరవంగా వుంది. తమ ఇళ్ళదగ్గ గా వుండటం ఆనందాన్ని కలిగిస్తోంది.

"జీపు రెడీగా వుందిసార్! మనం ళ్దామా?" అన్నాడు డ్రైవర్.

"పద"

"జీపు వెళ్తోంది" ముందస్తుగా పాల ార, పంచధార చూశారు. శిఖరేశ్వరం ళ్ళి, శిఖర దర్శనం చేసుకుని, సాక్షి గణపతికి మొక్కి, శ్రీశైల మల్లికార్జునుడి ఆలయంచేరారు. మల్లినాధుడికి శిరసా మొక్కి, భ్రమరాంబను దర్శించి, శివాజి ద్వారంవద్ద అవాక్కుగా నిల్చుండి పోయాడు. ఏందీక్ష? ఏం పట్టుదల ఆ మహోన్నతుడిది? ఆయనకు భవానీ ఖడ్గం ప్రసాదింప బడిందిక్కడేనంటారు చరిత్ర కారులు. కొండల్లో నీళ్ళూరే అద్భుత ప్రకృతికి సాక్ష్యం సీతకుండం. వృద్ధ మల్లికార్జును శిరసుమీదిజలం ఓఆశ్చర్యం. విశాలమైన త్రిఫల వృక్షం, త్రిగుణాలకు సంకేతంగా, ఏం శిల్పం? ఏంసంస్కృతి? ఏం చరిత్ర! అహా!!

"ఇది నా దేశం! ఇది నా జన్మభూమి మహోన్నత సంస్కృతి, ఎంతటి అంద మైన సంస్కారం ప్రవేళ్ళూనివుంది భూమిలో! అయితే మానవుడి వెర్రి నాగరికత వాతావరణ కాలుష్యాలకు దారి తీసి, భావితరాలకి స్వచ్ఛమైన నీటినీ, గాలినికూడా దూరంచేస్తోంది. ప్రస్తుతానికి డాక్టర్ శివశంకరన్‌కు అసిస్టెంటుగా వుంటూ, తనూ ఆయనా కలిసి రూపొం దించిన ఫార్ములాతో వాతావరణకాలుష్యా నికి తట్టుకొని ధృఢంగా జీవించగల "బాక్టీరియాను" కనుగొన్నాడు. ఇక ప్రస్తుత ప్రయోగంలో - వాతావరణ కాలుష్యాన్నంతటిని తనలోకి తీసుకుని, స్వచ్ఛమైన, శుద్ధపరచబడిన, అమలిన మైన నీటిని, గాలిని మానవాళికి ప్రసా దించే "బాక్టీరియా" రూపొందాలి. దృఢ దీక్ష వుంటే అది కష్టసాధ్యమేమీకాదు. వృక్షాలలోని "కిరణజన్యసంయోగక్రియ" ఆధారంగానే—(అవి తమలోకి కార్బన్ డయాక్సైడ్ తీసుకుని, ప్రాణవాయువును విసర్జించినట్లుగా) ఈ తన ప్రయోగం



కవితాగానం చేసే కళ్ళకు...
ఐటెక్స్
చూపులనే మాటలుగా మార్చే ఐటెక్స్
అపురూప సౌందర్యంతో పొంగిపోయే
యవ్వనంతో మురిపించే వనితల వదనాలను
ఆకర్షించే అతివల కళ్ళను, అందంగా
కొనచూపులతో నటనమాడించేది ఐటెక్స్
శాస్త్రీయ విధానంలో తయారుచేయబడు
ఐటెక్స్ కాటుక అందాలు చిందేటి
యువతుల కళ్ళను దోషమేమీ చేరనీయక
చల్లగా కాపాడుతుంది_
ఐటెక్స్ 39 సంవత్సరములుగా మీ నమ్మకానికి
పాత్రమైన ఉన్నతమైన చిహ్నం
EYETEX REGD.
Eyetex REGD
అరవింద్ లాబరేటరీస్
మద్రాసు 600 033

...పృదిద్దుకొంటోంది. ఈ ఫార్ములా ...లే. ఫ్యాక్టరీ పొగలతో, ఫ్యాక్టరీ ...లో విసర్జించలేక రసాయనిక పదార్థాల ..., డ్రైనేజీలలోని మలినాలతో, కలుషమై పోతున్న నదీ జలాలు శుద్ధిచేయగలాయి." ఈ దేశపు అద్భుత ...సంస్కారాన్ని, సంస్కృతిని కాపాడుకోవాలంటే భావితరాలు ధృఢంగా వుండాలి.

"సార్. ఇంజనీర్లు వచ్చారండీ"

ఉలిక్కిపడ్డాడు. ఆలయం బయట ...శైలం ప్రాజెక్టు ఇంజనీర్లు వేచివున్నారు.

ప్రఖ్యాత సైంటిస్టు తమ ప్రాంతం ...వాడనీ. అతగాడికి తమ చేతనైనంత ...యం చేయాలనీ తామంతా నిర్ణయించుకున్నామనీ చెప్పారు.... మానవ మేధకు ...ద్భుతునకలాంటి ప్రాజెక్టు నిర్మాణంలో, ...వితాలకి సస్యశ్యామలమైన జీవితాన్ని ...ందించే మహత్తర ప్రణాళికలో తమ ...ంతు పాత్ర స్వచ్ఛందంగా చేస్తున్నా ఆ ...ంజనీర్లందరినీ చూచి.... "నా ఈ దేశం ... మానవత చావలేదు. జీవించి వుంది. ...ష సడలలేదు. సజీవంగా వుంది. ...త్వం నశించలేదు. నిక్షిప్తంగా వుంది." ...సుకున్నాడు సుధాకర్.

"మీ ప్రయోగాలకి మా ప్రాజెక్టు ప్రారంభంలో ఏదైనా అవసరమైతే కబురు ...యండి. మాలో ఎవరమైనా సహకరిస్తాం" ...న్నారు. ఇ.ఇ.

"థాంక్స్."

"రండి ప్రాజెక్టు చూద్దురుగానీ." సాదరంగా ఆహ్వానించారు.

ప్రాజెక్టు ప్లాన్ మొదలు, ప్రాజెక్టు ...న్నెల్స్-వివిధ దశల నిర్మాణం వరకూ, ...ద్భుతరీతిలో, పసికుర్రాడికి పాఠంచెప్పే ...శ్రద్ధగల మాస్టారిలా వివరించాడు.

యువ ఇంజనీరు సుధాకర్ కి తానో భూతల స్వర్గంలో వున్నట్లునిపించింది. విదేశాలలో ప్రాజెక్టుల నిర్మాణం చూశాడు తను శివశంకర్ తో బాటు. అక్కడ కంప్యూటర్ల మీదే జరుగుతుంది. ఎక్కువ పని యంత్రాల మీద ఆధారపడి వుంటుందంతా. ఇక్కడ అంతటి అభివృద్ధి, ఆర్థికావసరం లేదు.... అయితే నేంగాక- కూలీనుంచి మేస్త్రీ వరకూ, మేస్త్రీనుంచి ఇంజనీరు వరకూ, ఇంజనీరు మొదలు ఎస్.ఇ. వరకు ప్రాజెక్టులోని అణువణులో లీనమైపోయారు. తమని తాము అంకితం చేసుకున్నారు. ప్రతి ప్రాజెక్టు నిర్మాణంలోనూ చిన్న చిన్న లోపాలూ- అపజయాలూ వుంటే వుంటవచ్చుగాక, కానీ వాటి వెనక కృషిచేసే వ్యక్తులలో దీక్ష, తమపనిపట్ల అద్భుతగౌరవం నిస్సందేహంగా ఇమిడి వున్నాయనిపించింది. మనిషి మేధ, కృషి, దీక్ష, వంత్సంకల్పమూ పునాదులుగా వున్నాయనిపించింది. ఈ పునాదులే ఈ దేశాన్ని రక్షిస్తున్నాయనిపించింది.

ఇంజనీర్ల దగ్గర శలవు తీసుకున్నాడు.

"భీముని కొలను వగైరాలు రేపు చూద్దాం. బంగళాకు పోనీ." అన్నాడు సుధాకర్. హృదయం నిండుగా వుంది. పేదరికం వుండనీ. అజ్ఞానం వుండనీ- ఈ జన్మ భూమిలో జన్మించటం మాత్రం మహత్తర వరం అనిపించిందెన్నోమార్లు..

"ఇక్కడకు దగ్గర్లోనే ఓ స్వామీజీ వున్నారు సార్. చెంచులు చెప్పగా విన్నాను, ఆయనీ రోజుకూడ వున్నారట. మరలా వెళితే, ఎటువెళతారో ఎవరికీ తెలీదు. దర్శనం చేసుకు వెళదామా? బాగా చదువుకున్నవారట. మంచివారట. బుద్ధిపుడితే చక్కగా మాట్లాడుతారట."



మీ ప్రియమైన సినీతార రాజ్‌కమల్ ... చీరలో...
రాజ్‌కమల్ చీరలు అన్ని ముఖ్య మైన దుకాణాల్లో దొరకును.

కుంటే మౌనం వహిస్తారట...." డ్రైవర్ అన్నాడు. చీకటి పడబోతోంది. కుతూహలం కలిగింది. వెళ్దాం పద."

చిన్న వెదురు గుడిసెలో దర్భాసనం మీద కూర్చొని వున్నారుస్వామీజీ. భామన ఛాయ దేహం. ఆజానుబాహు శరీరం, అప్పుడప్పుడే జుట్టుఅట్టలు కడుతోందేమో శిరసు మీద బిగించిన ముడి, సంస్కారం పుట్టి పడుతున్న చిరునవ్వు.

"నా పేరు డాక్టర్ సుధాకర్, కొన్ని ముఖ్యమైన ప్రయోగాల కోసం, ఈప్రాంతంలో గవర్నమెంటు సాయంతో బంగళా కట్టుకొని, లేబొరేటరీపెట్టుకుని వున్నాము." తనని తాను పరిచయం చేసుకుంటూ అన్నాడు సుధాకర్.

స్వామీజీ చిరునవ్వునవ్వారు. వలభై ఐదేళ్ళలోపు వుండవచ్చు. దృఢమైన శరీరం కాబట్టి ముప్పైయిఐదేళ్ళలోపు వాడిలా కనిపిస్తున్నారు. ఇద్దరు చెంచుయువకులు, సుధాకర్ కి తుంగ గడ్డిపరిచారు కూర్చోవటానికి.

"సంతోషం, ఏం ప్రయోగాలు చేస్తున్నారు?" స్వామీజి సాదరంగా అడిగారు. సుధాకర్ వివరాలు చెప్పాడు. తనగురువు గారైన శివశంకరన్ అభీష్టం చెప్పాడు.

చాలా గొప్ప సంకల్పం. మీకు అన్ని విధాలా ప్రకృతీ, భగవానుడూ తోడ్పడాలని. తోడ్పడుతారని ఆశీర్వదిస్తున్నాను. ఆశిస్తున్నాను. అయితే మిమ్మల్ని నిరుత్సాహ పరచేందుకు చెప్పటం లేదీమాట. మీకు ముందు జాగ్రత్త హెచ్చరికగా మాత్రమే చెబుతున్నానిది.... మీరు సహృదయంతో నా మాటల్ని అర్థంచేసుకుంటారా?" స్వామీజి అడిగారు.

"తప్పకుండా. మీలాంటి వారు చెప్పే మాటలు ఎంతో విలువైనవి." సుధాకర్ వినయంగా అన్నాడు.

మీప్రయోగాలు పూర్తిచేసి. మీపొర్ములా తయారయ్యే టైంలో మీరు చాలా జాగ్రత్త వహించాలి. ప్రలోభాలకు అతీతంగా వుండగలిగే మానసికస్థితికి ఎదగాలి."

"అంటే?" అయోమయంగా అడిగాడు సుధాకర్.

"పంచభూతాలు.... అంటే భూమి, నీరు, గాలి, అగ్ని, ఆకాశం అంతా కలుషితమైపోయి వుందిసాడు. వాతావరణ కాలుష్యం. అది మనదేశపు వరకుకే కాదు, దేశ విదేశాల్లో మరింత ఎక్కువగా వుంది. అయితే ఈ వాతావరణ కాలుష్యం కంటే భయంకరమైనది మరొకటి ఏర్పడింది."

"ఏమిటది?"

"మానసిక కాలుష్యం. మనిషిలో పెరుగిన పెరిగిన స్వార్థం, ప్రలోభం, ఈజీమనీపట్లు, విలాసాం పట్ల మోజు.... అధికారదాహం.... ఇవన్నీ ధరిని కాలుష్యం కాంటే ఎక్కువగా మనిషి మెదడునూ, మేధనీ, యుక్తాయుక్త విచక్షణా జ్ఞానాన్ని మహోన్నత సంస్కార భావజీవల్ని కలుషితం చేసి, మ్రింగి వేస్తున్నాయి, మనిషి నాగరికతలో ఉన్నత శిఖరాల్ని అధిరోహించాడు. అణువునీ, పరమాణువునీ కనుగొన్నాడు. ఆకాశగమనంలో గ్రహాంతరాల్ని స్పృశిస్తున్నాడు. కాని అతనిలోనే అతనికి తెలియకుండనే పెరుగుతున్న మృగం.... క్రూరమృగం కంటే హీనంగా క్రౌర్యంగా అతగాడ్ని పతనం చేస్తోంది. అడవుల్ని నరికిపారేస్తున్నారు. ఎందుకు? ఫ్యాక్టరీలు స్థాపించటానికే కాదు. ఆ అడవుల్లోని అపార సంపా

దని విదేశాలకు తరలించి లక్షలు ఆర్జించటా నికి. వృక్షాలు నరికే కూలీవాడికి గిట్టేది కూలి డబ్బులే. ఈ దళారీలకు దక్కేది లక్షలు.... కోట్లు.... ఇలాంటి కొదిమంది మూలవిరాట్టులే ఈనాడు దేశంలో సర్వ కాలుష్యాలనీ వెదజల్లుతున్నారు. భావితరా లకి ద్రోహం చేస్తున్నారు." స్వామీజి ప్రశాంతంగానే అన్నారుకానీ, కొదిపాటి ఆవేశం తొణికిసలాడింది మాటలలో.

"మీరు..మీరు. అజ్ఞాతవాసం చేస్తున్న ఓ పార్టీ తాలూకు వ్యక్తా?" ఆశ్చర్యం గానో, అనుమానంగానూ అడిగాడు సుధా కార్.

స్వామీజీ నవ్వారు. "ఆ భయం మీక క్కర్లేదు. నాకేపార్టీ మీదా మోజులేదు. ఏ పార్టీ నాకునచ్చదు. కారణం అన్ని పార్టీ లల్లోనూ సిద్ధాంతాలు గొప్పవిగానే వుం టాయి. ఆచరించే వ్యక్తులే అవి వక్ర భాష్యం పట్టిస్తున్నారు. పోనండి పార్టీలో, రాజకీయాలూ, రాజకీయ నాయకులతో చర్చమన కెందుకు? నాక్కావలసింది, ఈ పుణ్యభూమిలోని ప్రకృతి, ఆ ప్రకృతి తల్లి ఒడిలో. "సర్వేజనాస్సుఖినోభ వంతు" అనే ఆకాంక్షతో తపస్సు చేసు కుంటాను, మీ ఫార్ములా రూపొందితే, మీ మీద ఎన్నో వత్తిడులు రాగలవేమో ననుకుంటున్నాను."

"ఎవరు తెస్తారు వత్తిడులు?"

"దేశ ప్రగతికంటే, తమ స్వార్థమే గొప్ప అనుకొనేవారు.. ఈ కాలుష్యాల నుంచి కాపాడే శక్తి మీరు తయారు చేస్తే తద్వారా తమవ్యాపారాలు తగ్గిపోతాయేమో నని భయపడే వారు, లేదా మీ ఫార్ములాని తమ వ్యాపారాల కనువుగా మలుచుకొని. ఇది ఏ కొద్ది మంది ధనవంతులకో మాత్రం లాభ్యమయేలా చూచి. తాము లక్షలు గడించేందుకు ఉబలాట పడేవారు. కాబట్టి జాగ్రత్తంటున్నాను అంతే!" నాతో చెప్పవలసింది అయిపోయి నట్లున్నారు స్వామీజీ.

"ఇంత సునిశిత పరిజ్ఞానం వున్న మీరిలా అడవుల్లోకి పారిపోయి వచ్చారెం దేం? ఈ పుణ్యభూమికి మీ మేధస్సు మేధం వుపయోగించి మా వంటు కృషి మీరుచేయ కుడదా!" సుధాకర్ కొత్త చిరాగ్గా అన్నాడు.

"స్వామిజీ పకపక నవ్వాడు" నా వంటు కృషి నేను చెయ్యటం లేదని అను కుంటున్నారా! భలేవారే! మీరు సైంటిస్ట్! నేను యోగిని. పొంది భౌతికమైన ప్రయో గాల, నాది మానసికమైన, ఆధ్యాత్మిక



మైన ప్రయోగశాల. ఈ దేహమే నా ప్రయోగశాల. నా దృఢమైన సంకల్పబలమే నా పరికరాలు. భూమిలో ఖనిజ సంపద పోయి శూన్యం ఏర్పడుతున్న కొద్దీ ఆకాశాన్ని నింపుకోవటం భూమి సర్దుకోవటంలో ఏర్పడుతున్న అకాలభూకంపాలు. భూమి మీద వస్తు సముదాయాన్ని మింగి బ్యాలెన్సు కీపప్ చేస్తుంది.

అణుబాంబులు తయారయ్యాయి అభివృద్ధి చెందిన దేశాలలో.. వాటిలో అన్నీ పేలాయో, పేల్చబడటమో ఎరిగటానికి రంగం సిద్ధం చేయబడుతోంది. అలా జరిగితే సృష్టి సర్వనాశనమై, తిరిగి సృష్టి ప్రారంభం కావటానికి, అందుకు అనుకూల వాతావరణం ఏర్పడటానికి కొన్ని వేల, లక్షల సంవత్సరాలు పట్టవచ్చు. ఇదంతా ఏమిటి? మనిషి స్వార్థమనే మానసికారోగ్యం కాదా? ఆ మానసిక స్వాస్థ్యాన్ని నేను సాధించ దలచాను!"

"వ్వాట్?" సుధాకర్ ఆశ్చర్యంగా అరిచాడు.

"అవును. అది నా ఏకాగ్రత, సత్సంకల్పం, సద్భావన సత్కామం, సచ్ఛీలంలో మంచి ఆవిర్భవిస్తుంది. అందుకను వైన ప్రదేశంగా ఈ శ్రీశైల పర్వత ప్రాంతం నాకు తోచింది. మీలాంటి సైంటిస్టులు బాహ్య ప్రకృతిని లోబర్చుకొని, భౌతికంగా ఎంత అభివృద్ధి అయినా తేగలరు. కానీ, మనిషిలోని అంతర్ ప్రకృతిని కంట్రోల్ చేయలేని వాడు, ఆ అభివృద్ధి అంతా, ప్రపంచ నాశనానికే ఉపయోగపడుతుంది తప్ప, ప్రపంచ కల్యాణానికి దోహదం చేయదు. ఆ కంట్రోలింగ్ పవర్ రావాలంటే, మనిషి తనలోకి తను చూసుకోవాలి. అసూయ, ద్వేషం, స్వార్థం, తుడిచివేసి, వాటి స్థానాల్లో సహనం, ప్రేమ, ఆత్మ విశ్వాసం ప్రతిష్ఠింపబడాలి, ఇవి డబ్బుతో కొనగలిగినవి కావు. బాహ్య ప్రకృతి నుంచి పొంద గలిగినవి కావు. ఎవరికి వారు ఆ ఔన్నత్యాన్ని సాధించటమూ, తాము సాధించిన మార్గాన్ని ఇతరులకు బోధించి సుగమం చేయటమూ చేయాలి. నా ప్రయత్నమూ, సాగనా అదే. ఇది ఏ ప్రలోభాలకు లొంగనిది. మీ ఫార్ములా పూర్తయే సరికి దేశ విదేశాలలో స్వార్థపర శక్తులూ మిమ్మల్ని వేధించేందుకు, సాధించేందుకు స్థిరపడతాయి. బీ కేర్ ఫుల్!"

స్వామీజీ ఇక సమయమయిందన్నట్లు లేచారు. సుధాకర్ లేచాడు.

"ఇంతకీ మీరెవరో...." కుతూహలంగా అడిగాడు.

"చెప్పటానికి అభ్యంతరమేం లేదు. నేనూ డాక్టర్ని. మా కుటుంబం పేదరికంతో వుండేది. డబ్బు సంపాదిస్తే శాంతిగా వుండొచ్చనే భ్రమతో ఫారిన్ వెళ్లాను. లక్షలు గడించాను. కుటుంబ సభ్యులందరికీ అన్ని వసతులూ సమకూర్చాను....కానీ.."

"కానీ?"

"ఎవరిలోనూ తృప్తి కనిపించలేదు నాకు, "ఇకచాలు" అన్న నిండుతనం గోచరించలేదు. బంగళాలు, కార్లు, టి.విలు. దాటి.... ఇంకా ఇంకా ప్రపంచంలోని ధనమూ, విలాసాలూ తమకే, తమ ఒకరికే అందుబాటులోకి రావాలన్న "ఆబ" "కక్కుర్తి" చూశాను.. తలతిరిగిపోయింది. పేదరికాన్ని జయించవచ్చు, కానీ అన్నీవున్నా, తృప్తిలేని ఈ మానసిక

పేదరికాన్ని జయించటం ఎవరి తరం? అనిపించింది. నా వాళ్ళకి కావాల్సింది నా డబ్బు. అది సంపాదించే యంత్రంలా నేనున్నంత కాలం.. వాళ్ళు నన్ను గౌరవిస్తారు.. లేనప్పుడు తమగురించి ఆలోచించరు.. నా చదువూ, కృషి అంతా ఒక్క నా కుటుంబాన్ని ఆర్థికంగా ఇంకా ఇంకా పెంచేందుకనా? దేశానికి నేనేమీ కానా? నాకు దేశం ఏమీ కాదా? అనిపించింది.. డబ్బు వాళ్ళకిచ్చేశాను. కట్టుబట్టలతో నేను బయట పడ్డాను. స్వచ్ఛమైన గాలి, నీరు, ప్రకృతి వున్నాయి కూడ. ఇలాటి ప్రదేశాల్లోను నా శేష జీవితం గడుపులో సర్వజనుల శ్రేయస్సుకు సంబంధించిన కార్యక్రమం.. చేపడదామని నిర్ణయించుకున్నాను. కార్యక్రమం చేపట్టేందుకు ముందుగా, నన్ను నేను అమలినంగా తయారు చేసుకోవాలి. అందుకు తపస్సే మార్గం.. జనసమ్మర్దం లేనిచోటే ఏకాగ్రత కుదురుతుంది...."

"మీ వాళ్ళొచ్చి మిమ్మల్ని బతిమాలరా! మళ్లీ రమ్మని."

"బతిమాలారు. ఎందుకుట? మళ్లీ డబ్బు సంపాయించేందుకు. లేదా వారితో పాటు ఆ డబ్బు సుఖాలు నిర్వ్యాపారంగా అనుభవించేందుకు.... నాకిష్టంలేదు. భౌతికమైన సుఖాలకి విలువ నివ్వనవద్దన్నదే ఈ దేశపు అత్యున్నత సంస్కారం. అలా విలువ ఇచ్చిననాడు అసంతృప్తి తప్ప ప్రగతి సాధ్యంకాదు. ఈ భౌతిక సుఖాలకి అంతం లేదు.

అమెరికా, బ్రిటన్ లాంటి సంపన్న దేశాల్లో అన్నీ వున్నాయి. కానీ అక్కడి వారిలో నూటికి ఒక్కడికూడా శాంతి లేదు. మనశ్శాంతి కోసం. మనదేశం పరుగెత్తుకు వస్తున్నారు. తమదేశంలో మనదేశపు యోగాసనాలూ, భజనలూ ఏకాగ్ర సాధనలూ ఆచరించే ప్రయత్నం చేస్తున్నారు. ఏమిటిదంతా?

"సుధాకర్: ఒకనాడు సర్వప్రపంచమూ అజ్ఞానంలో, సెమనిద్దరలో మునిగి వున్నపుడు, మనదేశం జ్ఞానభిక్ష పెట్టిందోయ్. నలందా, తక్షశిల.... విశ్వవిద్యాలయాలనుంచి విదేశీయులు జ్ఞానం తమ దేశాలకి పట్టుకెళ్లారు. భాస్కర గణితంలో, ఈనాటి స్పుట్నిక్స్! రాకెట్స్ కు సంబంధించిన మూలసూత్రాలున్నాయంటారు. లీలావతీ గణితంలో ఈనాటికీ కనుక్కోబడని సెమెన్ క్యూబెజ్ కు మూలసూత్రమే ఒక శ్లోకంలో ఆమె వ్రాసిందని వింటున్నాం.... ఆ మన మహోన్నతజాతి ఏమౌతోందీనాడు....



సర్వ ప్రపంచాన్ని జాగృతం చేసిన మనజాతి.... మనదేశం ఈనాడు నిద్ర లోకి, పెనునిద్దరలోకి జారిపోతోంది. భౌతిక సుఖాలవేపు పరుగులుతీస్తోంది. ఈ జమనాకి అంగలారుస్తోంది.... ఇది ధ్వనికాలుష్యాన్ని, వాతావరణ కాలుష్యాన్ని మించిన మానసిక కాలుష్యం. మానసిక భావదాస్యం. ఇది అరికట్టటానికి నాలాటి వారు అవసరం. ఇద్దరం జన్మించిందీదేశంలోనే. ఇద్దరి ధ్యేయమూ దేశ ప్రగతే.... ఎవరి మార్గాలలో వాళ్ళం పయనిద్దాం.... వీలైతే ఇద్దరం కలిసి కృషిచేద్దాం.... ఏకాగ్రత సాధించాక కని పిస్తాను.... వస్తా."

స్వామీజీ ఇక మాటలకు అవకాశం ఇవ్వకుండా చీకటిలో, చిక్కని అడవిలోకి నిర్భయంగా వెళ్లిపోయాడు. చెంచు యువకులు గుడిసె బైటవరకూవెళ్లి, తిరిగి



వచ్చారు....

సుధాకర్ కు ఏదో అద్భుతంలోనుంచి వర్తమానంలోకి వచ్చినట్టుంది....

"మరలా ఎప్పుడొస్తారాయన?" చెంచులకేసి చూస్తూ అడిగాడు.

"తెలీదు." అమాయకంగా చెప్పారు.

జీపులో బంగళాకి వచ్చేశాడు.

o o o

ఆరు నెలలు గిర్రున తిరిగిపోయాయి. సుధాకర్ ప్రయోగాలు పూర్తికావచ్చాయి. ఇక సిద్ధాంతీకరించటమే తరువాయిగా వుంది. ఈలోగా ఐదారుమార్లు శ్రీశైలం ఆలయానికి వెళ్లివచ్చాడు. స్వామీకూడా కూడా కనిపిస్తారేమోనని పర్వతసానువుల్లో చూశాడు. ఏ మారుమూలనో గుహలకి వెళ్ళాడో.... లేక ఏ చిరుత అయినా.... "ఊహుఁ అలా జరగదు. ఆత్మవిశ్వాసం వున్నమనిషికి అదొక్కటే ఆయుధం. అదొక్కటే ప్రపంచాన్ని జయించే శక్తి ఇస్తుంది" అనుకున్నాడు.

"హలో సుధాకర్."

ఢిల్లీనుండి ఓ అధికారుల బృందం వచ్చింది ఉదయాన్నే. పరస్పర పరిచయాలూ, నేరవాలూ అయ్యాయి. మోతీలాల్ ఆ బృందానికి నాయకుడు. అతగాడే సంభాషణ మొదలెట్టాడు.

"మీ ఫార్ములా తయారయిందను కుంటాము."

"ఆఁ! పేపర్లలో ఫేర్ గా సిద్ధాంతీకరించటమే తరువాయి." సుధాకర్ గర్వంగా చెప్పాడు.

"గుడ్! మీ ఫార్ములా మాకివ్వమని కోరటానికి వచ్చాం. మేమంతా ఎరువుల ఫ్యాక్టరీలూ, మందుల కంపెనీలూ, దేశ

విదేశాలలో పేర్లు వున్నవాళ్ళం."

"మీరేం చేసుకుంటారా ఫార్ములా?" ఆశ్చర్యంగా అడిగాడు సుధాకర్.

"మీరు ప్లేన్‌గా అడిగారు. మేమూ ప్లెయిన్‌గానే చెబుతాం." హిందీలో అన్నాడు మిశ్రా. "మీ ఫార్ములాకు పాతిక లక్షలిస్తాం. మా వద్ద వుంచుకుని, అది మా వ్యాపారాలకు అడగరానివిధంగా విడుదల చేస్తాం"

"అంటే?"

"మరేంలేదు. అందరికీ అందుబాటులోకి వచ్చిందంటే మా కంపెనీలూ వ్యాపారాలూ దెబ్బతింటాయి. అందుచేత ఏకొద్దిమందికో దక్కేలా చేస్తే తద్వారా మాకు లక్షలు. కోట్లు గడించే అవకాశం వుంటుంది, మీకు పాతిక లక్షలు చాలవను కుంటే. మరో పాతిక లక్షలకు బేరం చెప్పండి. ఇస్తాం. వ్యాపారమన్నాకా వ్యాపారమే." అన్నాడు పిళ్లా.

"ఈ దేశంలోగానీ, దేశదేశాల్లోగానీ పేదలకి అవసరంలేదా ఇది? వారందరూ ఈ కాలుష్యాలలోనే నాశనం కావాలా?" ఆవేశంగా అడగాడు సుధాకర్!

"గీతా ఏంఅంటోంది సుధాకర్? ఎవరి కర్మ వాళ్లదంటోంది." నవ్వాడు మోతీలాల్!

"వక్రభాష్యం చెప్పుకుంటే గీతైనా, మరేదైనా ఇలాగే వుంటుంది. నేను నా ఫార్ములా అమ్మను. ఇది ప్రపంచ శ్రేయస్సుకోసం ఉపయోగిస్తానంతే?" దృఢంగా అన్నాడు సుధాకర్.

"బృందం లేచింది. ఆల్‌రైట్, యువ ఘడివి. ఆవేశంలో వున్నావు. ఆలోచించుకోవటానికి టైమిస్తాం. ఈలోగా, నీకి వనరులన్నా చేసిన ప్రభుత్వంలోని కొందరు పెద్దలు మావాళ్ళే.... వాళ్ళచేత ఒత్తిడి చేస్తాం ... ... గొడ్డలితో సాధిస్తామంటే, ఏంచేస్తాం?" కారులో వెళ్ళిపోయారు.

తర్వాత నెల రోజుల్లో! ఎన్నో విదేశీ కంపెనీలనుండి లక్షలు. కోట్ల రూపాయల ఆఫర్లు! ఒత్తిడి వచ్చాయి. ప్రభుత్వం కూడా! ఈ ఫార్ములా ద్వారా కోట్ల డబ్బు వచ్చేట్లుంటే? వదులు కోవటమంచిదా? కాదా? అన్న మీమాంసలోపడి! అది తేల్చేందుకు ఓ కమిటీవేస్తున్నట్లు అనధికార వార్తలొస్తున్నాయి.

సుధాకర్‌కి చిరాగ్గావుంది. ఆవేశంగా వుంది.

ఈ ఆరునెలలు తను రాత్రింబవళ్ళు చేసిన ప్రయోగ ఫలితం వృధా కావలిసిందేనా! స్వార్థాలకు బలికావలిసిందేనా? ఆనాడు స్వామీజీ చెప్పిన హెచ్చరిక



మీ ఆఫీసులో ఓ.టి. ఉందటగా–
కాస్త ఈ నెల ఓవర్ టైం చెయ్...
వచ్చే నెల పండగుంది.

ఇంతగా నిజమౌతుందను కోలేదు. కానీ ఈనాడనిపిస్తోంది. ఫార్ములాని కాగితం మీద పెట్టరుగాక పెట్టరు. తనలోనే....తన తోనే పోయినా ఫర్వాలేదు. స్వార్థపరుల చేతికి మాత్రం చిక్కనివ్వడు.... తన గురువు శివశంకరన్ ఆశయం బూడిద పాలు చేయడు. అశాంతిగా వరండాలో పరిచయంచేస్తున్న సుధాకర్. పిలుపువిని త్రుళ్లి పడ్డాడు.

"సుధాకర్." స్వామీజీ వరండా దగ్గరగా వచ్చేశారు. ఆరు నెలల్లో ఆయన అద్భుత తేజస్సుతో నిండివున్నారు. బాగా పెరిగి గడ్డం. జాల్లవస్త్రం. కౌపీనం మాత్రం ధరించివున్నారు. ఒగవుడి అలాగే నిల్చిపోయింది. అదే చిరునవ్వు.

"ఆశ్చర్యంగా చూస్తున్నారేం?" స్వామీజీయే అడిగారు మళ్లీ.

"మీకోసం ఎన్నోమారు, ఎన్నో



ప్రదేశాల్లో వెదికాము. ఇప్పుడు హఠాత్తుగా చూసి ఆనందంతో నోటమాట రాలేదు." సంతోషంగా అన్నాడు సుధాకర్. ఇద్దరూ వరండాలో నేలమీద కూర్చున్నారు.

"ఎక్కడున్నారిందాకా?" కుతూహలంగా అడిగాడు సుధాకర్.

"పైకి బిలాల్లా కనిపించే ఎన్నో గుహలున్నాయి. లోపల విశాలంగా మంచి గాలి, వెలుతురూ, నీరూ, ఫలవృక్షాలలో వున్నాయి. అయితే ఆత్మ విశ్వాసమే ఆయుధంగా గాలించాలా గుహల్ని. కొన్ని రకాల వేర్లూ, కాయలూ కనుగొన్నాము. అవి తింటే కొన్ని రోజులవరకూ ఆకలి వేయదు. పుష్టితగ్గదు. సైన్స్‌లో "విటమిన్స్" లాగా పనిచేస్తాయి. మీ ప్రయోగం పూర్తయిందా?"

"ఆఁ!" నిర్లిప్తంగా అన్నాడు సుధాకర్. తనమీద వస్తున్న వత్తిడుల గురించి చెప్పాడు వివరంగా. ప్రభుత్వమే నిర్ణయించి తన ఫార్ములా తీసేసుకుంటే ఇక తాను చేయగలిందేమీ లేదని వాపోయాడు.

స్వామీజీ క్షణకాలం మౌనంగా, గంభీరంగా వుండిపోయారు. తర్వాత కర్తవ్యం స్ఫురించిన వాడిలా తల పంకించాడు.

"నిరాశపడకండి. నాకు తెలుసు. అలా జరుగుతుందనే అనుమానం నాకుంది.

కారణం ఏమంటే చట్టాలతైనా వక్రగతికి లాగే స్వార్థపర శక్తుల చేతుల్లో ఏదేశ బానిసత్వంకంటే ప్రమాదకరమైన బానిసత్వంలో. సుఖలాలసతలో మునిగి పోయి వుంది దేశం.... దాన్నుండి మనం మీ ఫార్ములాని రక్షించాలి. భావి తరాలకి ఈ విశిష్ట బీజాన్ని అంద జేయాలి

అబ్బబ్బ! మావాడి తపన చూడడం నావల్ల కాదు బాబూ
ఎంతగా అల్లాడి పోతాడో పాపం.
మా వాడు, స్కూల్నుంచి వస్తూ ఉబ్బరంగా తడిశాడు...
ఈ పాపిష్టి జలుబు తెచ్చుకున్నాడు.



పోయినసారి వాడు తడిసొచ్చినప్పుడు తయంతో నాకు వణుకు పుట్టింది. ఆ తుమ్ములూ, ఆ ముక్కు కారటం, అబ్బ! ఒళ్ళు వళ్ళంతా నొప్పులని అన్నాడు. నేనేమో వెంటనే వాడి వళ్ళు తుడిచి పక్క మీద పడుకో బెట్టాను. అప్పైన విక్స్ వేపొరబ్ వాడి ముక్కుపైనా, గొంతుపైనా, ఛాతీ పైనా, ఇంకా వీపుపైన కూడా బాగా రాశాను. విక్స్ చలవే అనాలి...నా బాబు రాత్రంతా చక్కగా నిద్రపోయాడు. తెల్లారగానే హుషారుగా స్కూలుకు వెళ్ళడానికి తయారయాడు. ఏమిటి, వాడి జోరు! అదిగో...
హుషార్ గా!!
ఇంక నాకేం దిగుల్లేదమ్మ!
ఎప్పుడూ పనిచేసే విక్స్ వేపొరబ్ సీసా
తయారుగా దగ్గరుంచుకుంటా,
నా బాబు హుషారుగా ఉంటాడని తెలిసి
తృప్తిగా ఉంటా!

విక్స్ ఇచ్చే అభయం
మీ అప్యాయతకు సమానం

విక్స్ వేపొరబ్ జలుబు లక్షణాల్ని త్వరగా తగ్గిస్తుంది. ఎందుకంటే దానిలో రెండు విధాల పనిచేసే శాస్త్రీయ సూత్రం ఉంది. దాని ఔషధ యుక్త ఆవిర్లు మీ శ్వాసనాళాల్ని తెరిచి హాయిగా గాలి పీల్చుకోనిస్తాయి. ఇక దాన్ని చర్మంపై రాసినప్పుడు ఒళ్ళు నొప్పులు ఉపశమిస్తాయి. అందుకే, అది కుటుంబానికంతటికీ అతి విశ్వసనీయమైన జలుబు మందయింది.



విక్స్ వేపొరబ్

BHL-20 TEL

శివాజీల్లాంటి వీరులకోసం అన్వేషించాలి. మీరు రూపొందించిన ఫార్ములాని కాగితం మీద పెట్టకుండా, మీ మనసులోనే శాశ్వతంగా ముద్రించుకోండి. పబ్లిసిటీ ఇవ్వకుండా దేశమంతటా పాకేలా, క్రమ [illegible] కార్యకర్తలుగా [illegible]తో కార్య క్రమం రూపొందించాడు. అయితే ఇక ఇక్కడ వుండకండి." విస్పష్టంగా చెబుతున్న స్వామీజీ కంఠం ఖంగుమంది.

హఠాత్తుగా సుధాకర్ లేచాడు. కర్తవ్యం స్ఫురించినవాడిలా....

మీ తపస్సు పూర్తయిందాస్వామీజీ?" అన్నాడు.

"ఆ! ఇక ఆచరణకు పూనుకోవాలి. దేశమంతటా పర్యటిస్తాను. దేశభక్తినీ, స్వార్థ త్యాగాన్నీ బోధిస్తాను. నాదైవం ఈదేశం. నాధ్యేయం ఈదేశం సర్వ సంపన్నం.... భౌతికంగా మాత్రమే పారిశ్రామికంగా మాత్రమే కాదు........ మానసికంగా కావటమే. అందుకు నాకు అన్ని విధాలా తోడ్పడేవారి కోసం సమర్థ రామదాసులా అన్వేషిస్తూ తిరుగుతాను. నా అన్వేషణ ఫలిస్తుంది...."

"ఆగండి స్వామీజీ." సుధాకర్ ఆత్రంగా పిలిచాడు.

"ఏమిటి?"

"మీ ప్రథమ శిష్యుణ్ణి నేనే! ఈ చణమే స్వీకరించండి. ఈ నా మాతృ భూమికోసం ఈ డాక్టర్ సుధాకర్, మీ పాదచ్ఛాయలలో నడుస్తాడు. పదండి వెళ్దాం."


స్వామీజీ- సుధాకర్ని కౌగలించుకున్నాడు క్షణకాలం..

వాళ్లిద్దరూ ఎక్కడికెళ్తున్నారో నౌకర్లకి తెలియలేదు.


పదిహేను రోజులతర్వాత, ప్రముఖ పత్రికలన్నీ ప్రచురించాయి ఓ వార్త. శ్రీశైల పర్వత సానువులలో ప్రయోగాలు చేస్తుండిన డాక్టర్ సుధాకర్. ప్రయోగ ఫలితాలని వెల్లడించకుండానే, ప్రయోగ శాలను చిందరవందరచేసి, ఏ బహుమతీ పొందకుండానే, ఎటో వెళ్ళిపోయాడనీ, అతగాడికి హఠాత్తుగా మతిభ్రమించటయే ఇందుక్కారణమనీ ఆవార్త సారాంశం.

అది చదివిన చాలామంది చదువుకున్న యువతీ యువకులుకూడా, భద్రతారణ్యం లోని మృగాల్ని చూచి భయపడి, మతి భ్రమించి వుంటుందని కొందరూ, మొరటులైన చెంచులు "శాతబడిచేసి వుంటారేమోనని కొందరూ, రాత్రింబగళ్లు ప్రయోగశాలలో వంటరిగా గడపటం వల్ల, మెదడు దెబ్బతిని వుండవచ్చునని కొందరూ వూహాగానాలు చేశారు.... చేస్తూనే వున్నారు....

కానీ భావితరాలకోసం ఇద్దరూ యువకులు వెరొకమార్గంలో శ్రమించి.... తమ శ్రమనూ, దీక్షనూ విశిష్టం చేస్తున్నారన్నది మాత్రం ఎవరి వూహాకూ అందని విషయం. ★



ఆ అనుభవం కావాలి!



వి. మోహన్‌కుమార్

జరిగిన కథ

తన స్నేహితుడు పరబ్రహ్మాన్ని కలుసుకోడానికి బయల్దేరిన ఆనందరావు కాలేజ్ ఆఫ్ ఫ్రేమిస్ట్రీ చేరుకుంటాడు. ఆ కాలేజీ నడిపేది పరబ్రహ్మమే అని తెలుసుకుని క్లాసుకి హాజరవుతాడు. తన కూతురు స్వప్న త్వరగా పెళ్ళి చేసుకోడానికి ఒప్పించమంటాడు. పరబ్రహ్మం ఒప్పుకుంటాడు. తన స్నేహితురాలు మాలతిని చూడ్డానికి వచ్చిన స్వప్నకి వింత పరిస్థితిలో ప్రశాంత్ ఎదురౌతాడు. మాలతి, ప్రణీత్‌ల అన్యోన్యతకి ముచ్చటపడుతుంది స్వప్న. స్వప్న పట్ల ఆకర్షితుడౌతాడు ప్రశాంత్.

-: జరిగే కథ :-

సడలించినా అడుగు ముందుకెయ్యాడానికి సిద్ధంగా ఉన్నాయవి. ప్రశాంత్ అతి కష్టం మీద నిగ్రహించుకుని కదలకుండా నిలబడ్డాడు. ఏ క్షణంలో నేనా పిచ్చి వాడిలా ముందుకెళ్ళి పోతానేమోనని భయపడ్డాడు.

ఆమె కుర్చీలోంచి లేచింది.

అడుగు ముందుకెయ్యబోయిన అతను ఆగి పోయాడు.

ఆమె వెనక్కి తిరిగింది.

పిరుదులు దాటిన ఆమె జుట్టు సన్నటి నడుంని పూర్తిగా కప్పివేసింది.


ఆమె లోపలికెళ్ళింది.

ప్రశాంత్ అలా నోరు తెరుచుకు చూస్తూ వుండి పోయాడు.

తలుపు దాటి లోపలికెళ్ళిన ఆమె వెనక్కి తిరిగింది. ఆమె కళ్ళు ప్రశాంత్ కళ్ళని కలుసుకున్నాయి. ఒక్క క్షణం అలా చూసి ఆమె తలుపును మూసేసింది.

ప్రశాంత్ కంగారు పడ్డాడు. ఎంత ఫూల్‌లా ప్రవర్తించాడు తను. తన పట్ల ఆమెకి ఇప్పుడు ఎలాంటి అభిప్రాయం ఏర్పడి వుంటుంది. తను చూస్తున్నానని తెలిసికూడా రెండు నిమిషాలు అలాగే కూర్చున్న ఆమె అలా చటుక్కున లేచి ఎందుకు వెళ్ళి పోయింది. తనని ఒక రోడ్డుసైడ్ రోమియో కింద జమ కట్టిందా ?

తను తెలివి తక్కువవాడు. ఇక ఈ జన్మలో ఆమె తనవైపు చూడదు. ఆ ఊహరాగానే కృంగిపోయాడు ప్రశాంత్. పోనీ ఆమెఅలా వెళ్ళి పోవడం



మంచిదే అయింది. ఆమె అక్కడ ఇంకో క్షణం అలా కూర్చొని వుంటే తను పిచ్చి పని చేసేవాడు. అదే కాదు ఊళ్లో ఎవరూ తనని క్షమించే వారు కాదు. "భగవంతుడా నేను పిచ్చివాడ్నైపోయి తప్పు చెయ్యకుండా కాపాడడం కోసం ఆ క్షణంలో ఆమెను అలా లోపలికి పంపించేసావా" అతను తలెత్తాడు. ఏం చెయ్యాలో తెలియక ఆకాశంలోకి చూసాడు. తెల్లటి మేఘాలు విహారానికి వెడుతున్న పడుచుపిల్లల్లా గుంపులు గుంపులుగా పరుగెడుతున్నాయి. గుడ్లప్పగించి వాటిని చూస్తూ వుండి పోయిన సూర్యుడు, మేఘాలు తనని చుట్టెయ్యడంతో క్షణ కాలం కర్తవ్యాన్ని మర్చిపోయి చల్లబడ్డాడు.

3

"ప్రణీత్ ఎప్పుడొస్తారు" అడిగింది స్వప్న.

"ఇప్పుడు రారు. కాబట్టి నువ్వు సాయంత్రం దాకా నిశ్చింతగా నిద్ర పోవచ్చు"

"నాకు మీ వూరు చూపించవా"

"మా వూర్లో వింతలు విశేషాలు ఏముంటాయి ? అవన్నీ పట్నాలలో. ఇక్కడ హాయిగా విశ్రాంతి తీసుకుని కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చెయ్యడమే" స్వప్న అరచేతిని తన చేతుల్లోకి తీసుకుంది మాలతి. పరిశీలనగా చూడసాగింది.

"ఏమిటి, నువ్వు పామిస్ట్రీ నేర్చుకున్నావా ?" అడిగింది స్వప్న.

నవ్వింది మాలతి. చేతిలోని రేఖల్ని దీక్షగా చూస్తోంది.

"చెప్పు" అంది స్వప్న.

"ఏం చెప్పాలి"

"అదే నీ జోస్యం"

"సీది లా మేరేజ్"

ఆ మాటలు విన్న స్వప్న ముఖం సంతోషంతో వెలిగింది. అసలే కాంతివంతమైన కళ్లు మరింత మెరిసాయి. అయినా తన భావాల్ని కప్పిపుచ్చి "వై గుడ్‌నెస్, చెయ్యి చూసిన ప్రతి వాళ్ళూ ముందు చెప్పేది దీని గురించే. పెళ్ళి తప్ప జీవితంలో ఇంకేమీ లేదా" అంది తెచ్చిపెట్టుకున్న అనాసక్తతతో.

"ఏముంది"

"ఇంకా చదువుకోవచ్చు"

"ఓ.కే. చదువుకోవచ్చు. ఆ తర్వాత"

"ఆ తర్వాత........ మనమూ మొగాళ్ళలా ఇంకా ఏదైనా చెయ్యచ్చు. మొగాళ్ళ చెయ్యి చూసిన ప్రతివాడు నీకు ఫలానా ఉద్యోగం వస్తుంది. ప్రమోషన్ వస్తుంది. ఫారిన్ వెడతావు — అంటూ మొదలెట్టి ఆఖర్న పెళ్ళిగురించి చెప్తాడు. అదే ఆడవాళ్ళ చెయ్యి చూడగానే నీ పెళ్ళి ఫలానా సంవత్సరంలో అంటూ ఆరంభిస్తారు. ఆడవాళ్ళ జీవితంలో పెళ్ళి సంసారం — ఇవి తప్ప ఇంకేమీ లేవా....

మాలతి నవ్వింది.

"ఆడవాళ్లు చదువుకోవచ్చు. ఉద్యోగం చెయ్యచ్చు. సంపాదించవచ్చు. ఇవన్నీ సాధ్యమే. ఇలా జీవితాన్ని గడిపి డబ్బు, కీర్తి ప్రతిష్టల్ని సంపాదించు

న్న ఆడది సుఖంగా ఉంటుందా లేక పెళ్ళి చేసుకుని సంసారం చేసే గృహిణి సుఖంగా వుంటుందా" అడిగింది మాలతి.

"ఇద్దరూ సుఖంగా ఉండచ్చు లేక ఎవరూ సుఖంగా వుండకపోవచ్చు. అది వాళ్ళ తత్వం మీద ఆధారపడి వుంటుంది. నేను . పెళ్ళి వద్దనటం లేదు. అయితే ఆడదాని జీవితం పెళ్ళికోసమె అనే వాదన నాకు నచ్చదు. అమ్మాయి పెద్దదయిన మరుక్షణంనుంచి అందరూ పెళ్ళి పెళ్ళి అంటూ కలవరిస్తారు. ఆమెని ఓ పంజరంలో బంధించే వరకూ ఎవరికీ తృప్తి వుండదు"

"ఇంతకీ నువ్వు పెళ్ళి చేసుకోవా"

స్వప్న ఏదో చెప్పబోయి ఆగిపోయింది. ఆలోచిస్తోంది.

"అయితే నువ్వు పెళ్ళి చేసుకోవా" మళ్ళీ అడిగింది మాలతి.

ఏం మాట్లాడాలో తెలియలేదు స్వప్నకి.

"ఎందుకు చేసుకోను" అంది నెమ్మదిగా. తనలో తను అనుకున్నట్టుగా.

"స్వప్నా అనుభవంమీద చెప్తున్నాను. ప్రేమ అనేది అందమైన అనుభవం. అందరికీ ఆ అనుభవం కావాలి. అలాంటప్పుడు ఆలస్యం ఎందుకు. నీకు చదువు, అందం, డబ్బు — అన్నీ వున్నాయి. నువ్వు ఏది కోరినా కాదనకుండా ఇవ్వాలనుకొనే తండ్రి వున్నారు. నువ్వు ఆలస్యం చెయ్యటంలో అర్థం లేదు".

"నీలా తల్లిదండ్రులు తీసుకొచ్చి చూపించిన ఏవో అబ్బాయిని చేసుకుని 'నీతోనే నా జీవితం. నువ్వు లేని నేను లేను' అని అనలేను. నా మనస్సు దానికి ఒప్పుకోదు. నాకు మనస్ఫూర్తిగా నచ్చిన వ్యక్తి దొరికినప్పుడు చేసుకుంటాను"

"తప్పకుండా దొరుకుతాడు. నీది లౌ మేరేజ్ అని చెప్పానుగా"


"నీ జోస్యానికి థాంక్స్. అయితే మరో విషయం చెప్పు. ఎప్పుడు"

"గుడ్. దార్లోకి వచ్చావన్న మాట. నువ్వు వూరుకున్నా నీలాంటి అమ్మాయి పెళ్ళి కాకుండా ఉందని తెలిస్తే అబ్బాయిలు వూరుకుంటారా. త్వరలోనే జరుగుతుంది"

"అబద్ధం"

"ఎందుకు"

"నువ్వు చెయ్యి చూడకుండా చెప్పావు కాబట్టి"



మాలతి నవ్వింది.

స్వప్న ఇందాక అడగబోయిన ప్రశ్న అడగాలా వద్దా అని ఆలోచిస్తోంది. ఓ క్షణంలో నిర్ణయానికి వచ్చి "ఒక ప్రశ్న" అంది.

"అడుగు"

"నీ అనుభవం మీద చెప్పు. ప్రేమించి పెళ్ళి చేసుకుంటే బాగుంటుందా లేక పెళ్ళి చేసుకుని ప్రేమిస్తే బాగుంటుందా" అడిగింది స్వప్న.

"ప్రేమించి పెళ్ళి చేసుకున్నా లేక మామూలుగా పెళ్ళి చేసుకున్నా పెళ్ళి చేసుకున్నాక అందరు చేసే పని ఒక్కటే. అది చాలా బాగుంటుంది" నవ్వుతూ అంది మాలతి.

స్వప్న ముఖం సిగ్గుతో కందిపోయింది. "అది కాదు నేనడిగింది" తలెత్తి బుంగమూతి పెట్టి అంది.

"సరే చెప్తాను విను. ప్రేమించి పెళ్ళి చేసుకుంటే రొమాంటిక్‌గా ఉంటుంది. పెళ్ళి చేసుకుని ప్రేమిస్తే థ్రిల్లింగ్‌గా ఉంటుంది" సమాధానం బాగుందా అన్నట్టు చూసింది మాలతి.

"నువ్వు పదాల గారడీతో నన్ను తికమక పెడుతున్నావు రొమాన్స్, థ్రిల్ వీటికి అర్థం ఏమిటి"

"అవి తెలుసుకోవాలంటే ప్రేమించాలి, పెళ్ళి చేసుకోవాలి. ఏది ముందయినా ఏది వెనకయినా పర్వాలేదు. నేను పెళ్ళి చేసుకున్నాక మా ఆయన్ని ప్రేమించాను. నువ్వు ముందు ప్రేమించి తర్వాత పెళ్ళి చేసుకో. ఆ తర్వాత ఇద్దరం కలుసుకుందాం. అనుభవాల్ని చెప్పుకుందాం. అప్పుడు తెలుస్తుంది ఏది బాగుంటుందో"

"దటీజ్ టూ లేట్. అప్పుడు ప్రయోజనం ఏముంటుంది"

"పిచ్చిమొద్దూ ఏది బాగుంటుంది అన్నది ముఖ్యంకాదు. మనకి ఉన్నది బాగుందా అన్నది ముఖ్యం ప్రేమించి పెళ్ళి చేసుకున్నా, పెళ్ళి చేసుకుని ప్రేమించినా — పెళ్ళయిన తర్వాత మనం ప్రేమగా ఉన్నామా లేదా అన్నది ముఖ్యం. ఆ విషయంలో నేను భగవంతుడికి ఎంతో ఋణపడి ఉన్నాను. నీ విషయంలో భగవంతుడు ఇంకా ఎక్కువ మేలు చేస్తాడని ఆశిస్తున్నాను. చెయ్యాలని కోరుకుంటున్నాను"

"థాంక్స్. అన్ని నిర్ణయాలలోకి జీవిత భాగస్వామిని నిర్ణయించుకోవడం కష్టం. ఎందుకంటే జీవితంలో తీసుకున్న మిగిలిన నిర్ణయాలను మార్చుకోవచ్చు. కాని ఈ విషయంలో మార్చుకోవడం అసాధ్యం. ఒక్కసారి నిర్ణయం తీసుకున్నామంటే అది ఎలా వున్నా జీవితాంతం దానికి కట్టుబడి వుండాలి మనకి ఎవరు సరిపోతారో అన్న విషయం ఎలా తెలుస్తుంది. అంతా లాటరీ, తల్లిదండ్రులు ఎవర్నో తీసుకొస్తారు. సరిగ్గా చూసీ చూడకుండానే మనం సరే" అంటాము. ఆ తర్వాత పెళ్ళి. ఆ రాత్రే అతనితో మొదటిసారి మాటాడడం. ఆ వెనువెంటనే సర్వస్వాన్ని సమర్పించుకోడం. ఎంత కృత్రిమం. దీంట్లో ఏం థ్రిల్ ఉంటుంది. శరీరాల కలయికతో పరిచయం ప్రారంభం కావడం నాకు బాగుండదు. అతన్ని మనం ప్రేమించగలమా లేదా అన్నది ముందే తెలుసుకుంటే బాగుంటుంది"

"స్వప్నా ఒక వ్యక్తిని మనం ప్రేమించగలమా లేమా అని తెలుసుకోడానికి యుగాల పరిచయం అక్కర్లేదు. అయిదు నిమిషాల వ్యవధి చాలు. స్త్రీ పురుషుల మధ్య ప్రేమంటూ అంకురిస్తే మొదటి అయిదు నిమిషాల్లోనే అంకురిస్తుంది. ఆ తర్వాత సాంగత్యం ప్రేమ పెరగడానికి ఉపయోగపడుతుంది.



పాపం పండి బ్రద్దలవుతుంది- దొంగ వ్యాపారం అంతమవుతుంది

- పచ్చని చెట్టుకు పురుగు పడితే యెండి మోడయిపోతుంది. అలాగే దొంగ వ్యాపారం మూలకంగా దేశపు ఆర్థిక వ్యవస్థ గుల్లయిపోతుంది.
- ఈ విష పురుగుని పెరగనివ్వకండి. సర్వనాశనానికి ఇదే మూల కారణం. పెరిగే ధరల అగ్నిలో యిదే ఆజ్యం పోస్తుంది.
- దీన్ని నెదుర్కొనటానికి ఆవశ్యక సరుకుల చట్టం, బ్లాకు మార్కెట్టు నిరోధక మరియు ఆవశ్యక సరుకుల సప్లై చట్టం వగైరాలను గట్టిగా అమలు జరుపుతున్నారు.

దీని వల్ల సమాజానికి ఆర్థిక వ్యవస్థకీ లాభం కలుగుతుంది

కొత్త 20 అంశాల కార్యక్రమం

ఇంకా ఎక్కువ వివరాలకు
ఈ కూపన్ వాడండి

ఆర్. రామనాథన్.
అసిస్టెంట్ ప్రొడక్షన్ మేనేజర్.
35. హాడోస్ రోడ్డు. గ్రౌండ్ ఫ్లోర్.
బ్లాక్ నం. 5. శాస్త్రి భవన్.
మద్రాసు-600 006.

పేరు ____________________
చిరునామా ____________________
____________________ పిన్‌కోడ్ ____________________

కొత్త 20-అంశాల కార్యక్రమం గురించి ఎక్కువ వివరాలు తెలుగు/ఇంగ్లీషు పుస్తకాలు దయచేసి నాకు పంపండి.

davp 81/310

JYOTI JAN'83

ప్రేమ పుట్టాక పరిచయం పెరుగుతుంది. అంతేకాని పరిచయం పెరిగాక ప్రేమ పుట్టదు. నీకు ఎవర్ని చూడగానే 'ఇతనితో జీవితం పంచుకుంటే బాగుండును' అనిపిస్తుందో అతన్ని నువ్వు తప్పక ప్రేమించగలవు. ఆ నిర్ధారణ ఇంకొకరు చెయ్యక్కర్లేదు. ప్రతి మనసు ఆ స్పందనని తనకు తాను గుర్తిస్తుంది"

స్వప్న నోరెత్తి ఏదో అడగబోయింది. ఇంతలో ఎవరో తలుపు తట్టినట్లు అలికిడయింది.

"ఎవరూ" అంటూ బయటకి వెళ్ళింది మాలతి

ఎదురుగా ప్రణీత్

"ఏమిటి అప్పుడే వచ్చేసారు" ఆశ్చర్యంగా అడిగింది మాలతి

"రెండు రోజులు పనిమీద వూరెడుతున్నాను" ప్రణీత్ లోపలికొచ్చి చక చక సామాను సర్దుతున్నాడు.

అతని గొంతు వినగానే లేచికూర్చుంది స్వప్న.

"మీరు తిరిగి వచ్చేసరికి నేను ఉండకపోతే శలవు" అంది స్వప్న.

"మీరు ఉండక పోవడమేంటి, నేను వచ్చే వరకూ మీ ఫ్రెండ్ కి కంపెనీ ఇవ్వాలి. ఆ తర్వాత వెడుదురు గాని. ఉంటారు కదూ" స్వప్న మాటాడలేదు

"ఉంటారు. ఉండాలి, స్టేషన్ కి వచ్చి మిమ్మల్ని ఆహ్వానించే భాగ్యం నాకెలాగూ కలగలేదు. కనీసం స్టేషన్ కి వచ్చి వీడ్కోలు చెప్పే అదృష్టం ప్రసాదించండి"


స్వప్న తల వంచుకుంది. గదిలోంచి బయటకి వచ్చింది.

ప్రణీత్ సూట్ కేసు సర్దుకున్నాడు. మాలతి దగ్గరకొచ్చి ఆమె నడుంచుట్టూ చేయ్యేసి ముందుకు వంగబోయాడు.

"ఉష్, బయట మా ఫ్రెండ్ వుంది, బి హేవ్ లైక్ ఏ జంటిల్ మెన్" ఆమె అతని పెదవులకి చెయ్యి అడ్డంపెట్టి సుతారంగా వెనక్కి నెట్టింది, సూట్ కేస్ అతని చేతికి అందించి "కమ్ సూన్" అంది. ఆమె అంత నెమ్మదిగా అన్నా ఆమాటలు స్వప్న చెవినిపడక పోలేదు, ప్రణీత్ సూట్ కేస్ తీసుకుని బయటకు నడిచాడు.

స్వప్నా రా, కాసేపు నిద్రపోదాం. సాయంత్రం పేరంటానికి వెళ్ళాలి"

o o o o



సాయంత్రం ఆరున్నరయింది.

పడమట ఆకాశం ఎర్రబడింది. ఆధునిక చిత్రకారుడు రంగులు పులిమిన కాన్వాసులా వుంది ఆకాశం.

ఆలమందలు రేపే ఎర్రటి గోధూళి ఆకిరణాల్లో కలిసిపోయింది. పగలంతా పనిచేసి అలసిపోయిన సూర్యుడు జలకాలాట కోసం సముద్రంలో మునగడానికి ఆయత్త మవుతున్నాడు.

ఆ రోజుకి గడిపిన పక్షులు కెరింతలు కొడుతూ గూళ్ళో చేరుకుంటు న్నాయి.

స్వప్న, మాలతి రోడ్డుమీద నడుస్తున్నారు. పక్కనుంచి వెడుతున్న ప్రతి వాడూ చటుక్కున తలతిప్పి తనవైపు చూడ్డం ఇబ్బందిగా వుంది స్వప్నకి. అసలే అందమైన అమ్మాయి, అందమైన చీరలో మరింత అందంగా ఉందేమో మరో మారు చూడాలనిపిస్తోంది.

స్వప్న, మాలతి ఆ ఇంట్లో ప్రవేశించారు. లోపల పేరంటం జరుగు తోంది. పక్కన ఉన్న డాబామెట్ల మీంచి పైకి కిందకి పరుగెడుతున్నారు పిల్లలు.

"మా వూళ్ళోవున్న డాబాల్లో కల్లా పెద్ద డాబా ఇదే" అంది మాలతి.

ఇంతలో హడావుడిగా పరుగెడుతూ కింద పడబోయి స్వప్నని పట్టుకుని

ఆగిపోయింది ఓ చిన్నపిల్ల. వొక్కుమ్మటన ఆ పిల్ల అలా మీద పడడంతో ఉలిక్కిపడింది స్వప్న. అదేమీ పట్టించుకోని ఆపిల్ల నిలదొక్కుకుని పరుగెడుతూ మెట్లెక్కింది. ఆ పిల్ల వెంట మరో ఇద్దరు చిన్నపిల్లలు కేకలు పెడుతూ ఎక్కుతున్నారు.

"ఏమిటీ కాకిగోల, ఇది ఇల్లా కిష్కింధా" విసుక్కుంది స్వప్న.

పైన పిల్లల ప్రోగ్రాం జరుగుతోంది, పేరంటం అయ్యాక చూద్దాం"

మాలతి స్వప్నని లోపలికి తీసుకెళ్ళింది.

పేరంటం పూర్తయింది.

"పైకి వెడదామా" అడిగింది మాలతి.

స్వప్న తటపటాయించింది.

"వెడదాం రా, ఇంటికి వెళ్లిమాత్రం ఇప్పుడే ఏంచేస్తాం, ప్రోగ్రాం అయిపోయాక మన పక్కింటి పిల్లలతోపాటు కబుర్లు చెప్పుకుంటూ మనమూ వెళ్ళచ్చు.

మాలతి స్వప్న మెట్లెక్కి పైకి వెళ్ళారు.

"రాకుమారుడు చిలకను పట్టుకున్నాడు. అప్పుడు రాక్షసుడు.... ప్రశాంత్ అభినయిస్తూ కథ చెపుతున్నాడు. పిల్లలు నోళ్లు తెరచి ఆశ్చర్యంతో, ఉత్కంఠతో చెవులు రిక్కించి వింటున్నారు.


గాజులు చప్పుడవగానే ప్రశాంత్ చటుక్కున తలతిప్పి చూశాడు. అంతే, అతని కళ్ళు పక్కకి తిరగడానికి మొరాయించాయి.

స్వప్నని చూడగానే అతని గొంతారిపోయింది. పెదాలు వణికాయి. నోరు తెరిచి చెపుదామన్నా మాట రావటం లేదు. స్వప్న, మాలతి పిట్టగోడ మీద కూర్చున్నారు. ఆ తర్వాత కథ యెలా చెప్పాడో, ఏం చెప్పాడో ప్రశాంత్‌కే తెలియదు. కథ అయిపోయింది

ఆ తర్వాత వో పావుగంట సేపు పిల్లలు పాటలు పాడారు. తమకు తోచిన కథలు చెప్పారు.

స్వప్న దాన్ని ఆసక్తితో చూస్తోంది.

"ఈ వూర్లో గృహిణు లందరికీ ప్రశాంత్ అంటే ఎంతో ఇష్టం.



ఎందుకో తెలుసా, పొద్దున్నే పాలు తెచ్చుకోడానికి బద్ధకించినా ఇంటికి పట్టుకొచ్చి ఇస్తారు. సాయంత్రం ఇలా కోతి పిల్లల్లాంటి పిల్లలందర్నీ చేరదీసి వో చోట కూర్చోపెడతాడు. నోళ్లు ప్రశాంతంగా ఉంటాయి.

"ఇతనికి పనీపాట ఏమీ లేదా!"

"బి.కాం పాసయ్యాడు. తల్లిదండ్రులు లేరు. వాళ్ళ బామ్మతో ఉంటు న్నారు, మనం ఇంటికి వెళ్ళే దార్లో ఓ షాప్ వుంది, అది ఇతనిదే. పేరుకి ఇతని షాపే కాని దాంట్లో ఎప్పుడూ ఇతని బామ్మే వుంటుంది. ఇతను సోషల్ సర్వీస్ చేస్తూ తిరుగుతుంటాడు"

ఆ మాటలు వినగానే ప్రశాంత్ మీద కోపం వచ్చింది స్వప్నకి.

"ఈ మగాళ్ళకిదే తెగులు బయట వాళ్లు విరుచుకుని పనిచేస్తారు.. ఇంట్లో మాత్రం అటుపుల్ల ఇటు పెట్టరు." అనుకుంది

ఓ కుర్రాడు పాట పాడుతున్నాడు. ఆ వెనక పిట్ట గోడమీద కూర్చున్నాడు ప్రశాంత్.

అతని కళ్లు స్వప్నమీద వుండడం గమనించింది మాలతి. మాలతి దాని గమనించడాన్ని గమనించింది స్వప్న. ప్రశాంత్ మీద మరింత చిర్రెత్తుకొచ్చింది

"అంత మందిలో ఏమిటిలా" అనుకుంది.

ప్రోగ్రాం అయిపోయింది.

ప్రశాంత్, మాలతి స్వప్నల దగ్గరకొచ్చాడు.

"మీ స్నేహితురాల్ని ఇక్కడికి తీసుకురావడం చాలా సంతోషంగా వుంది పిల్లలందరూ ఎంతో సంతోషించారు" అన్నాడు.

"సంతోషించింది పిల్లలు కాదు. వాళ్ళ వెనకవున్న పెద్ద అనుకుంది స్వప్న. అయినా మొహమాటం కొద్దీ "ప్రోగ్రాం చాలా బాగుంది. మీరు ఈ పూరి పిల్లలకి ఎంతో సాయం చేస్తున్నారు, మంచి కాలక్షేపం" అంది. ఆ రాత్రి యాదృచ్ఛికంగా కలిసిన తర్వాత ఆమె మాటలు వినడం ప్రశాంత్‌కి అదే ప్రథమం. ఆమె మెచ్చుకోలికి పొంగిపోయాడు ప్రశాంత్. ఇంకా ఏదో చెప్పాలను కున్నాడు కాని చెప్పలేక పోయాడు.

"మేం వస్తాం" అంది స్వప్న.

వాళ్లు మెట్లుదిగి వెళ్ళిపోయారు. ప్రశాంత్ డాబా పిట్టగోడమీంచి వాళ్ళని చూస్తూ వుండిపోయాడు.

ఆకాశంలో తొలిచుక్క పొడిచింది. పిల్లలందరూ మెట్లుదిగి వెళ్ళి పోయారు.

ప్రశాంత్ ఒంటరిగా మేఘాలకేసి చూస్తూ ఆలోచిస్తున్నాడు.

ఉదయం ఆమె అలా లోపలికి వెళ్ళి తలుపేసుకోగానే, ఇక తనని ఎప్పుడూ చూడదనుకున్నాడు, కాని ఆమె తనని మెచ్చుకుంది. అంటే.... పోనీ సదభిప్రాయం మాట ఎలా ఉన్నా ఆమెకి తనంటే దురభిప్రాయం లేదు.

"థ్యాంక్ గాడ్" అనుకున్నాడు ప్రశాంత్.

ం ం ం ం

మనసు ప్రత్యేకమైన మాగాణ.

దాంట్లో ఆశ అంకురిస్తే చాలు. చిలవలు పలవలుగా విస్తరిస్తుంది. గోరంత ఆశ క్షణంలో కొండంత కోరికవుతుంది.

ఆ సుక్షేత్రంలో ప్రేమబీజం ఎలా పడుతుందో, ఎప్పుడు పడుతుందో



ఎవరూ చెప్పలేరు. చటుక్కున ప్రేమ అంకురించి, మనసుని కదిలించి, అల్లరి పెట్టినప్పుడు తెలుస్తుంది-తన మనసు వశం తప్పిందని, తన మనసులో ప్రేమ జీవం పోసుకుందని.

ఎవరేనా వచ్చి "నేను ఫలానా కారణంవల్ల ఆ వ్యక్తిని ప్రేమించాను" అని చెప్తే మనం ఆశ్చర్యపోతాం. 'హౌ పిల్లీ' అనుకుంటాం, కాని మనం ప్రేమలో పడ్డప్పుడు తెలుస్తుంది— మనం అంతకన్నా పిల్లీగా ప్రవర్తించామని.

అలాగే యెవరేనా మనసుచేసే అల్లరి గురించి చెప్తే మనం నమ్మం. పైగా 'క్రేజీ ఫెలో' అని నవ్వుకుంటాం. కాని మన మనసే ఆ అల్లరికి గురైనప్పుడు తెలుస్తుంది— మనం అంతకన్నా 'క్రేజీ' అని.

ప్రేమ ఎప్పుడూ పిల్లీగా ప్రారంభమై, క్రేజ్‌గా రూపొందుతుంది. క్రేజీగా పెరుగుతుంది.

"ప్రేమంటే ఇలా ఉంటుంది" అని ఇంకోళ్ళెవరైనా చెపితే నమ్మేవాడు కాదు ప్రశాంత్.

కాని మనసు చిత్రంగా ప్రవర్తించడం, ఆలోచనలు క్రమం తప్పడం, వూహలు ఉయ్యాల లూగడం........

[illegible] స్పష్టంగా తెలుసుకున్నాడు— తన మనసుకి క్రమం తప్పిందని.

తనలో ప్రేమ అంకురించి జీవం పోసుకుంటోందని.

అంతకుముందు రాత్రి తొమ్మిది కాకముందే మంచం ఎక్కి పసివాడిలా నిద్రపోయేవాడు. ఇప్పుడు రాత్రంతా అటూ ఇటూ దొర్లుతూ జాగారం చేస్తున్నాడు.

అంతకు ముందు నాలుగ్గంటలకి చటుక్కున లేచి, చకచకలాడుతూ పాల బూత్‌కి వెళ్ళేవాడు. ఇప్పుడు నాలుగున్నరైనా లేవలేకపోతున్నాడు. లేచినా మంచం దిగలేగ పోతున్నాడు. దిగినా ఇల్లు కదలలేక పోతున్నాడు. తన మార్నింగ్ సిక్‌నెస్‌కి తనే ఆశ్చర్యపోయాడు.

ఇంతకు ముందులా తేలిగ్గా తిరగలేకపోతున్నాడు. మనసు భారంగా ఉంది. అంతేకాదు మనసులో కదలికలు మొదలయ్యాయి. స్పందనలు పెరిగాయి. అలా స్పందించినప్పుడల్లా అందమైన అనుభూతి కలుగుతోంది -

ఇదంతా రెండు రోజుల్లోనే జరిగిందంటే నమ్మలేకపోతున్నాడు. ఎవరికేనా చెప్పుకుంటే బాగుండుననిపిస్తోంది. కాని ఏమన్నా అనుకుంటారేమో అని భయమేస్తోంది.

అతను కళ్లు తెరిచినా కళ్లు మూసినా స్వప్నే కనిపిస్తోంది ఆ అమ్మాయిని చూడాలని మనసు తహతహలాడుతోంది. ఎలాగేనా ఆ అమ్మాయితో మాట్లాడాలన్న కోరిక అతన్ని నిలవనివ్వటం లేదు. కాని ఎలా? ఏ మిషతో ఆమె దగ్గర కెళ్ళగలడు ? ఏ విషయం గురించి మాట్లాడగలడు ?


ఆమెని ఎలా ఆకర్షించగలడు ?

ఈ సమస్యలతో సతమతమవుతున్న అతనికి మరో భయం పట్టుకుంది.

స్వప్న ఆ ఊరికి చుట్టపు చూపుగా వచ్చిన పిల్ల. ఏ రోజేనా ఆ వూరికి టాటా చెప్పి వెళ్ళిపోతుంది. ఈలోగా ఆ అమ్మాయికి తన ప్రేమగురించి తెలియ చెయ్యకపోతే తనేమవుతాడు.

ప్రశాంత్ ఆలోచిస్తున్నాడు.

ఏదో చెయ్యాలి. ఆ చేసేదేదో త్వరగా చెయ్యాలి. ప్రశాంత్ ఆలోచనంతా దాని గురించే.



ఆలోచించి వో నిర్ణయానికొచ్చాడు ప్రశాంత్. బామ్మ చూడకుండా దేవుడికి దణ్ణంపెట్టి ఇంట్లోంచి బయటపడ్డాడు. అటవేగంగా ఆ ఇల్లు చేరుకున్నాడు. ఆ గేటు దగ్గర కాళ్ళు తడబడ్డాయి. అంతవరకు అతి వేగంగా నడిచిన కాళ్లు చచ్చుపడ్డట్టయింది.

గొళ్ళెం మీద వున్న చెయ్యి వణుకుతోంది. దాన్ని తియ్యడానికి శక్తి చాలటం లేదు.

చెయ్యి వెనక్కి తీసుకుని నాలుగు అడుగులు వెనక్కి వేసాడు. వెళ్ళాలా? వద్దా? ఆలోచిస్తున్నాడు. ఆ రోడ్డుమీద పదడుగులు వెనక్కి నడిచాడు. అక్కడ వున్న చింతచెట్టు వెనక నిలబడ్డాడు. వెనక్కి తిరిగి ఇంటికెళ్ళిపోదామనిపిస్తోంది. అయితే అప్పటికే ఆలస్యం అయిపోయిందని పోరు పెడుతున్న వివేకం ముందుకు నడవమంటూంది,

ఏమయితే అయిందని నిర్ణయించుకున్న అతను నాలుగడుగులు ముందుకేసి మళ్ళీ తడబడి ఆగిపోయాడు. పక్కనే ఉన్న కొళాయి తిప్పి నీళ్లు తాగాడు.

గుండె దడదడ కొంచెం తగ్గిందని రూఢి చేసుకున్న తర్వాత మళ్ళీ అడుగు ముందుకేసాడు. మొండిగా గొళ్ళెం తీసి, గేటు తెరుచుకుని లోపలికెళ్ళాడు.

తలుపు తట్టాడు.

"ఎవరూ" అంది మాలతి గొంతు.

అంతవరకు ధైర్యం చేసినా అప్పుడు అతని గొంతు తడారిపోయింది. నోరుతెరిచి చెప్పబోయాడు కాని చెప్పలేకపోయాడు. వెనక్కి తిరిగి ఎవ్వరూ చూడకుండా పారిపోవాలనిపిస్తోంది.

"ఎవరూ" మళ్ళీ రెట్టించింది మాలతి.

సమాధానంగా ప్రశాంత్ తలుపు తట్టాడు.

లోపల బోల్టు తీసినట్టు చప్పుడయింది. తన గుండె చేస్తున్న శబ్దం అంత కన్నా గట్టిగా వినిపిస్తోంది ప్రశాంత్‌కి.

తలుపు తెరుచుకుంది.

ఎదురుగా మాలతి.

బెడ్‌రూం తలుపు కర్టెన్ పక్కకి తొలగించి చూస్తోంది స్వప్న.

"సారీ మీరు నిద్రపోతున్నట్టున్నారు. డిస్టర్బ్ చేసినట్టున్నాను" అన్నాడు ప్రశాంత్.

"పర్వా లేదు. లోపలికి రండి" అంది మాలతి.

"రండి. బయటనించనే మాట్లాడతారేం"


అతను మొహమాటపడుతూ లోనికి అడుగు పెట్టాడు.

"మంచి ఎండలో వచ్చినట్టున్నారు. మంచి నీళ్ళు కావాలా" అడిగిండి.

"ఒద్దు" అన్నాడు. కానీ మళ్ళీ గొంతారిపోడంతో నీళ్ళు తాగితే బాగుండు ననిపించింది.

"చెప్పండి"

"ఏం లేదు. ఈరోజు సాయంత్రం మా బాలానందం పిల్లలకి పాటల పోటీలు పెడుతున్నాము. దానికి జడ్జీలుగా మిమ్మల్ని, మీ స్నేహితురాల్ని ఆహ్వానిద్దామని"



"తలేవాళ్ళని ఎన్నుకున్నారే. మా ఇద్దరికీ సంగీతం రాదు" నవ్వింది మాలతి.

ప్రశాంత్ కంగారుపడ్డాడు. ఆ సంగతి తను ఆలోచించలేదు. అయినా సర్దుకుని "మీకు సంగీతం రావనవసరం లేదు. సంగీతాన్ని ఎప్రిషియేట్ చెయ్య గలిగితే చాలు. సంగీత విద్వాంసులకన్నా సామాన్యమైన వ్యక్తులే చక్కని న్యాయనిర్ణయం చేస్తారు. కాదనకండి"

"ఏమో తెలియని విషయం గురించి కామెంట్ చెయ్యడం నాకిష్టంలేదు"

"అదికాదు. పప్పులో ఉప్పెక్కువయింది అని చెప్పడానికి గొప్ప వంట గాడు అక్కరలేదు. భోజనప్రియుడు చాలు. ఇదీ అంతే"

"అయితే మాకు సంగీతమంటే ప్రియమని మీకెవరు చెప్పారు"

మళ్లీ కంగుతిన్నాడు ప్రశాంత్. ఏంచెప్పాలో తెలియలేదు.

"నాకు తెలుసు" అన్నాడు అంతకంటే సమాధానంలేక.

"మీరు పొరపాటు పడ్డారు"

గేమ్ పోగొట్టుకుంటున్న టెన్నిస్ ఆటగాడిలా ఉన్నాడు ప్రశాంత్. తను కొట్టిన ప్రతి బంతిని తిరిగి తన కోర్టులో పడేస్తోంది మాలతి. పైగా ఎక్కడో తనకి అందని చోట పడేస్తోంది. గొప్ప ప్లేసింగ్.

"సరె. కాని మీరు రావాలి" ఆకరికి అన్నాడు ఏంతోచక.

వెడదామా అన్నట్టు చూపింది స్వప్నవంక. స్వప్న వద్దన్నట్టు కళ్ళతో సైగ చేసింది. అది ప్రశాంత్ కంటబడింది.

"మేము సాయంత్రం సముద్ర తీరానికి షికారు కెడదామనుకుంటున్నాము. మా ఫ్రెండ్ మళ్లీ వూరెళ్లిపోతుంది. అందువల్ల ఈ సాయంత్రం రావడానికి కుదరదు సారీ" అంది మాలతి.

ప్రశాంత్ కాళ్లీడ్చుకుంటూ బయటపడ్డాడు.

o o o o

సాయంత్రం.

సముద్రతీరం.

ఇసుక తిన్నెమీద కూర్చున్నారు మాలతి, స్వప్న. ఎదురుగా పడిలేచే కడలి తరంగాలు. దాంటో మునగడానికి సిద్ధంగా ఉన్న సూర్యుడు. పైన నిర్మల మైన తెల్లని ఆకాశం- సముద్రాన్ని తాకుతున్న ఆకాశపు అంచు. నీటినుంచి వచ్చే చల్లనిగాలి...ఆహ్లాదంగా ఉంది వాతావరణం.

ప్రపంచంలో చూడతగ్గ వాటిలో సముద్రం ఒకటి. ఆ గంభీరత, ఆ దూకుడు, అలలహోరు, పడిలేచే కెరటాలు.... మనిషి మనసుకి ప్రతీక సముద్రత. అందుకే మనిషి సముద్రమంటే ఇష్టపడతాడు... అక్కడకొచ్చాడు ప్రశాంత్.

'వద్దు బాగుండదు' అని మనసు వారిస్తున్నా లెక్కచెయ్యకుండా ఓ రాయి ప్రక్కన కూర్చున్నాడు. వాళ్ళ దెస చూస్తున్నాడు. స్వప్న ఇసుకతో ఓ గూడు కట్టింది. పక్కనే కూర్చుని దాన్ని చూస్తోంది.


సముద్ర కెరటం ఆ గూటి దాకా వచ్చి వెనిక్కి వెళ్ళిపోయింది.

కాసేపటికి ఇంకో కెరటం

ఆ తర్వాత మరొకటి

ఓ కెరటం ఆ గూటిని మింగేసింది.

స్వప్న మాలతి ఇద్దరూ తలో గూడు కట్టారు.



వాటిముందు ఇసుకలో తమ పేర్లు రాసుకున్నారు. మాలతి తన పేరు పక్కన ప్రణీత్ పేరు రాసింది.

"నువ్వు ఏదో పేరు రాయి" అంది మాలతి.

"ఆనందరావు" అని రాసింది స్వప్న

"అదేమిటి"

"అవును మా గూట్లో ఉండేది నేనూ నాన్నేగా"

మళ్లీ ఒ కెరటం ఆ గూళ్ళని మింగేసే వరకు కబుర్లు చెప్పుకున్నారు.

"ఇక వెడదామా" అంది మాలతి

"ఒద్దు. నేను ఇక్కడ గూడు కడతాను. అదికూడా మునిగిపోయే వరకు ఇక్కడే ఉందాం" అంది స్వప్న. లేచి వెళ్లి కాస్త దూరంగా ఓ గూడు కట్టింది.

"నీళ్లు అంత దూరం వచ్చేసరికి రాత్రయి పోతుంది"

చూద్దాం. చీకటిపడ్డం గూడు మునిగిపోవడం ఏది ముందు జరిగితే అప్పుడు వెళ్లిపోదాం"

"సరె"

స్వప్న నిలబడింది.

కెరటాలు వచ్చే చోటికి వెళ్ళి చీరకుచ్చిళ్ళు పైకి పట్టుకుని నిలబడింది.

ఓ కెరటం ఆమె కాళ్ళకి తగిలింది.

"ఇంకొంచెం ముందుకెడతాను"

"వద్దు" అంది మాలతి.

"నాకేం పర్వాలేదు" అని నాలుగడుగులు ముందుకేసింది. ఈ సారి కెరటం ఆమె చీర అంచుని తడిపింది.

చీరెని మోకాళ్ల వరకు ఎత్తి మరో నాలుగడుగులు ముందుకేసింది స్వప్న.

"స్వప్నా వొద్దు" మాలతి భయపడ్తోంది.

స్వప్న నవ్వుతూ నిలబడింది.

ఆ దృశ్యం చూస్తున్నాడు ప్రశాంత్.

ఒక పెద్ద కెరటం వేగంగా వచ్చింది ఆ తాకిడికి పడిపోయింది స్వప్న.

"అమ్మో" అప్రయత్నంగా అరిచింది మాలతి.

ఆ కేక విని ప్రశాంత్ లేచాడు. వాళ్ళవైపు వేగంగా పరిగెత్తాడు ప్రశాంత్ అక్కడికి చేరుకునే వరికి కెరటం వెనక్కి వెళ్లింది. స్వప్న లేవబోతోంది. ఆమె చీర, జాకెట్ నీళ్లలో తడిసిపోయాయి. జుట్టులో సగం తడిసింది. మొహం మీద నీటి బిందువులు మెరుస్తున్నాయి.

అతను వంగి పడిపోయిన స్వప్నను లేవనెత్త బోయాడు. ఆమె తలెత్తి చూసింది. తనవైపు ఆతృతగా చూస్తున్న ప్రశాంత్ కనిపించాడు. అతనికి చెయ్యందించకుండా తనంతట తానే లేచి నుంచుంది.

ఎదురుగా మాలతి, ప్రశాంత్ - దూరంనుంచి ఆ సంఘటనను ఆసక్తిగా చూస్తున్న మరో రెండు జంటలు.



తలకొట్టేసినట్టయింది స్వప్నకి.

మాలతి వైపు తిరిగి 'పోదాం' అంది.

"ఈయన పిల్లల ప్రోగ్రాం ఏమయింది. స్వప్న ఆ మాటని మాలతితో అన్నా తనని ఉద్దేశించే అంది అని ప్రశాంత్‌కి తెలుసు.

వాళ్లిద్దరూ ముందుకు వెడుతున్నారు.

తడిసిన బట్టల్లో ఆమె ఆకృతి మరింత స్పష్టంగా తెలుస్తోంది కళ్లప్పగించి చూస్తున్నాడు ప్రశాంత్.

వాళ్లు కనుమరుగయ్యారు.

ఈ అమ్మాయికి తమ కష్టాల్లో ఉన్నప్పుడు మరొకరు సాయం చెయ్యడం ఇష్టం ఉండదు. ఇదేమిటి?

అహం భావమా? అభిజాత్యమా!

లేక

వ్యక్తిత్వమా

అయోమయంలో పడ్డ ప్రశాంత్ ముందుకి కదిలాడు....

(స శే షం)

ఆడవాళ్ళు మీరు! మీరు!!



ఆదిమధ్యం రమణమ్మ

వేడి గాడ్పు విసిరి కొట్టినట్లు అయింది.

వడగళ్లవాన ముఖాన్ని మొత్తినట్లు అయ్యింది,

ఉప్పెనలో ఉక్కిరి బిక్కిరై ఆకాశమెత్తున ఎగిరి, కొట్టుకు పోయినట్లు లయింది.

కలకత్తా బడాబజారులో ట్రాముల రణగొణ ధ్వనులకు చెవులు చిల్లులు బడినట్లు అయింది.

ఇన్నీ జరిగినట్లు అనుభూతి కలగడానికి కారణం ఎదురింటి తాయారమ్మ గారు గాలి విసురుగావచ్చి "రచయిత్రిగారూ నాకు రంకుతనం చేయాలని ఉందండీ" అనడం.


ముందు గదిలో ఈజీ చైర్ లో విశ్రాంతిగా మేనువాల్చిన నాకు విభ్రాంతి కలగడంలో ఆశ్చర్యమేముంది?

తెల్లబోయి చూస్తున్న నా చూపుకి గాని, నా ముఖ కవళికల్నిగాని, ఆవిడ పట్టించుకున్నట్లులేదు.

ఎదురుగా ఉన్న కుర్చీలో కూలబడి ముఖం తుడుచుకుని ఆవేశంలో తన ధోరణిలో తాను చెప్పుకుపోతోంది-

"చిన్ననాటి మిత్రునితో చేద్దామంటే వాడొట్టి అమాయకుడు. వాడి పట్ల స్నేహభావమేగాని మరోటి లేదు. పోనీ పెళ్లాడాలనుకున్న బావతో చేద్దామంటే బావపట్ల అభిమానమే తప్ప మోహం ఎంతమాత్రం రావడంలేదు. పోనీ ఈయన పరిచయస్తులు ఏ వ్యక్తితో అయినా ప్రేమ కలాపం సాగిద్దామంటె ఛీ! ఛీ! వాళ్లపట్ల గౌరవ భావం తప్ప మరో భావం చచ్చినా పుట్టడంలేదు. ఎట్లాచచ్చేది? ఎవరిలో నేననుకున్నపని సాధించేది?"

అక్కడాదిధోరణి ఆపి నాకేసి పరిశీలనగా చూసింది. నా వెర్రి చూపులు చూసి ఏమనుకుందో- తానన్న మాటలకి ఏమి బిడియం తోచిందో. "మీరేం చేస్తారు నా కర్మకి" అని వో నిట్టూర్పు



విడిచి వచ్చినంత వేగంగానూ వడి వడిగా అడుగులేస్తూ వెళ్లిపోయింది.

'కిటికి తెచ్చుకుని "ఇదిగో తాయా రమ్మగారూ మాట" అని నేను నోరు విప్పి పిలిచేసరికి ఆవిడ తన గుమ్మం దాటేసి తలుపులు దబాలున మూసేసు కుంది.

దీర్ఘంగా ఒక నిట్టూర్పు విడిచి విశ్రాంతినొంది నెమ్మదిగా కోలుకుని ఆలోచన మొదలు పెట్టాను.

'ఆవిడ మాటల్లో ఆవిడ మనో నైర్మ ల్యం సుళుంగా సుబోధ మవుతోంది. ఆవిడ శీలవతి. మన సంస్కృతీ సంప్ర దాయాలు రక్తంలో బాగా జీర్ణించి ఉన్నాయి. ఆవిడ మనసు దేనికో గాయ పడింది. అందుకలా మాట్లాడింది. మాటల్లోకూడా చెడ్డపని చేయడాని కావిడ కెవరూ దొరకలేదు! మనసురాలేదు. వాహ్! చిత్రంగా ఉంది.

ఎవరికైనా భర్తమీదా, పిల్లలమీదా, సంసారం మీదా కోపంవస్తే పుట్టింటికి పోతామనో, చస్తామనో అంటారుగాని, తాయా రమ్మగారిలా అనరు. అందుకే ఆవిడ మాటలు నన్ను తబ్బిబ్బు చేసాయి. మతి పోగొడుతున్నది.

'ఎందుకలా అందావిడ? అందరి సంసారాల్లో ఉన్నట్లే ఆవిడ సంసారం లోనూ కలతలు కన్నీళ్లు వుండొచ్చు. ఆర్థిక ఒడ దుడుకులు ఇబ్బందులు ఉండే ఉండొచ్చు. కాని ఆన్నిడకోపం ఇలా రూపొందడానికి కారణమేమిటి?"

నేను కాపరానికొచ్చినప్పటినుంచీ కామేశంగారూ, నాకు తెలుసు. ఆయన తండ్రి మురళీధరంగారూ తెలుసు. కామేశం ఆయనకి ఏకైక పుత్రుడు. అప్పటికింకా పెళ్లికానేగు వాగికి. మురళీధరంగారి భార్య ఏనాడో పోయింది. మళ్లీ పెళ్లి చేసుకుంటే చికాకులొస్తాయనో లేక ఇంట్లో భోజన ముండేది ఫలహారంపైన చేస్తే ఏం పోయిందనో. ఆయన మనసు ఆలోచ నలు ఏమో తెలియదుగాని, ఆమేష్టారు గిరీ చేస్తూనే కామేశాన్ని ముద్దుగా పెంచి పెద్ద చేసారు. కామేశమూ బుద్ధి గానే చదువుకొని డిగ్రీ పూర్తిచేసి ట్రైనింగ్ అయి, అతనూ టీచరు పని చేస్తున్నారు. ఒకటి రెండుసార్లు. వం టావిడనూ తెచ్చారు. కొడుకు అలిగి స్టూడెంటుతో కలిసి వేరేగదిలో ఉంటూ వచ్చాడు.దాంతో ముసలాయన కొడుకు ఎక్కడ కుర్రాళ్లతోకలిసి పాడై పోతాడో అని వంటావిణ్ని వదిలి మళ్లీ వంట ప్రారంభించి కుర్రాణ్ణి ఇంటికి గప్పిం చేసాడు.

యెందుకో అడ్డుగోడ పెట్టించి, ఇంటిని రెండు వాటలుగా మార్పించాడు.

ఒక వాటాలోకి ఒక కుటుంబాన్ని తెచ్చాడు. వాళ్ల మరో రాష్ట్రంవాళ్లు. ఆవిడ ముగ్గురు పిల్లల తల్లి. చాలా అందంగా ఉండేది. కామేశం ఆవిడ చుట్టూ తిరుగుతూ ఉండేవాడు. వాళ్ళ పిల్లల్ని ఆడించాడు. అతడపుడు పేచీలు పెడితే బడికి తీసుకువెళ్ళడం, కూరలు అవీ తెచ్చిపెట్టడం, ఆవిడకు తెలుగు, చదవడం వ్రాయడం నేర్పడం. ఇహ ఆమె భర్త ఇంట్లో ఉన్న సమయాల్లో



శ్రీ సారథీ స్టూడియోస్ రజతోత్సవ సంవత్సరం కానుక
పెళ్ళిచూపులు
దర్శకత్వం:
పి. సాంబశివరావు
నిర్మాత
వి. గోపీభూషణ్
నవయుగ
విడుదల: నవయుగ ఫిల్మ్స్
VEEKAY GEETHA

JYOTI

JAN 83

ఒకలా, లేనిసమయాలు ఒకలాగా వాడు కునేవాడు. ముఖ్యంగా వాళ్ళ కుటుంబాన్ని ముఖ్యంగా ఆవిడ్ని రాసుకు పూసుకు తిరగడమే గాక, నవ్వులు పువ్వుల జల్లుల్లా కురిసేవి.

ఇదంతా ముసలాయన పసికట్టి, మామగారి దగ్గర కొచ్చి, వాపోయేవాడు. "ఏంటా కుర్రాడు. వెధవ బుద్ధులూ వీడూను. నలుగురు పిల్లల తల్లితోనా" అని వాపోయేవాడు.

"ఏదో కుర్రాడు. అర్థాలు తీయకండి. సరదాకి అలా చేస్తున్నాడేమో" అనేవారు తన మామగారు.

"సరదానా అదేం సరదానో - నే పోల్చలేనా?" అని నాలుక కరుచుకునేవారు.

చూసి చూసి చివరికి విసిగి కొడుక్కి పెళ్ళి చేసేసారు.

ఆ ఇంట్లో కాపుర మున్నవాళ్లు కొన్నాళ్ళకు వెళ్ళిపోయారు.

ఆవిడకి ముగ్గురు పిల్లల తరువాత పుట్టిన కొడుకు అచ్చం కామేశంలాగే ఉండేవాడు.

కోడలు వచ్చాక మురళీధరుగారు ఎన్నో రోజులు సుఖించలేదు. బ్రతకలేదు.

కామేశానికి ఇపుడు ఇద్దరమ్మాయిలు ఒక కొడుకూను. ఇద్దరమ్మాయిలకీ చిన్నతనంలోనే పెళ్ళి చేసేసాడు. కొడుకు చిన్నవాడు. చదువుకుంటున్నాడు. ఆడపిల్లల పెళ్ళిళ్ళకి అప్పులయ్యాయి. తీరుస్తున్నాడు.

వాళ్ళ తరువాత ఆ వాటాలోకి ఎన్నో కుటుంబాలు అద్దెకు వచ్చారు. వెళ్ళారు. ఏ గొడవలూ లేవు.

కాని తాయారమ్మగారు పనిమనిషిని రెండు నెలలకొసారి మార్చేస్తూండేది. భర్త గురించి ఎప్పుడూ చెప్పుకోదగ్గదేం చెప్పలేదు. ఆర్థిక ఒడుదుడుకుల గురించే చెప్పేది. ఇవ్వాళ ఏంటా విపరీతం? ఏం జరిగుంటుంది?

కళ్లు మూసుకుని, అలా ఎంతసేపు ఆలోచిస్తూ పడుకున్నానో - కళ్లు తెరిచేసరికి ఎదురింటికి తాళం వేసి ఉంది. పక్కవాటాలో ఓ మామ్మగారు మనమరాలు కాపురం ఉంటున్నారు. ఆ అమ్మాయికి పదిహేను పదహారు సంవత్సరాలు ఉంటాయి. టెన్త్ ప్యాసై టైపు నేర్చుకుంటోంది. ఆ పిల్లకి కట్నమిచ్చి పెళ్ళి చేసే స్థితిలో లేరు. ఉద్యోగం చేయించాలనుకొంటున్నారు. ఆ డబ్బుతో మరో వూర్లో ఉన్న కొడుకు కుటుంబానికి వేన్నీళ్లకు చన్నీళ్లు, సహాయంగా ఉంటుందని ఆ తాపత్రయం. అతనిది పెద్ద కుటుంబం తక్కువ ఆదాయమూను.

ఒళ్ళు విరుచుకుని లేచాను.

బామ్మగారింటికి వెడితే ఆవిడ అలా ఎందుకన్నదో కొంత సమాచారం రాబట్టవచ్చని.

వీధి తలుపు లోపలకేసి ఉంది. దొడ్డితలుపు జేరవేసి ఉంది. దాసీది వచ్చి వెళ్ళిపోయి ఉంటుంది. తలుపు వేయడం మరచిపోయి ఉంటుందని లోపలికి ప్రవేశించాను.

ఆ ఇల్లు వరుసగా ఇటు మూడు


తప్పక చూడండి!
A గుణ చిత్ర
బంధాలు అనుబంధాలు
కలర్
దర్శకత్వం: భార్గవ్
సంగీతం: K.V. మహదేవన్
నిర్మాణ నిర్వహణ: V.C. గణేశన్
నిర్మాత: మోహన్
లక్ష్మీ ఫిలింస్

JYOTI

JAN 83

గదులు అటు మూడు గదులు కలది. రెండుప్రక్కలా సన్నసందూ వెనక వైపు కాస్త పెరడు. మూడు వైపులా ఇంటినానుకుని చిన్న అరుగు. వెనక వైపు కాస్త విశాలంగా ఉంటుంది అరుగు.

బామ్మగారి ఇంటి తలుపులన్నీ బిడాయించి ఉన్నాయి. దొడ్లో వడియాలు ఎండబెట్టబడి ఉన్నాయి.

ఎందుకు పుట్టిందో దుర్బుద్ధి. వెనక వైపునుంచి చుట్టు తిరిగి, తాయారమ్మ గారి ఇంటివైపు వచ్చాను. ఆ చిన్న అరుగుమీద, గది కిటికీ దాకా వచ్చి టక్కున ఆగిపోయాను.

గది కిటికీ తెరిచే ఉంది. కానైతే కర్టెను ఉంది. లోపల నుంచి గుసగుసలు - తాయారమ్మగారు కాదు. బామ్మగారి మనుమరాలు, కామేశం.

కర్టెన్ ఓవైపు - సన్నకొసనుంచి, పెనవేసుకున్న నాలుగు కాళ్ళు కనిపించాయి.

గుండె, లయ తప్పింది ముచ్చెమటలు పోసాయి. స్థాణువులా నిలబడిపోయాను. సిగ్గుతో శరీరం చచ్చిపోయింది. నేనే ఆచర్య చేస్తున్నానేమో అనిపించి, శరీరం నిలువెల్లా కంపిస్తుంటే—అక్కడనుంచి గజానికో అడుగుగేస్తు గబగబా ఇంటి కొచ్చి పడ్డాను.

పీధి గదిలో కుర్చీలో కూర్చోవడాని కూడా జంకు కలగింది. వంట ఇంట్లోకి వెళ్ళి గ్లాసుడు మంచినీళ్ళు తాగి కాస్త స్థిమితపడి ముందు గదిలో కొచ్చి, మళ్ళీ అదే చైర్‌లో. తోటకూర కాడలా డీలాపడి వాలిపోయాను.

బామ్మగారు తాయారమ్మగారు ఏమైనట్లు ?

ఆ, అన్నట్లు వీళ్లు రోజూ రెండు గంటలకి శివాలయంలో పురాణానికి వెళ్ళి, నాలుగు గంటలకి వస్తున్నారు. తను కళ్లు మూసుకుని ఆలోచనలో ఉండటంవల్ల వాళ్లని గమనించలేదు.

ఇంట్లో మనుమరాలు జాగ్రత్తగా ఉన్నదనుకుంటోంది కాబోలు బామ్మ గారు. కొందరు ఆడపిల్లలకి బైటికెడి తేనే ప్రమాదం ఇంట్లో ఉంటే ప్రమాదం ఉండదనుకుంటారు. కామేశం గారు స్కూలు ఎగ్గొట్టి వచ్చేసి ఉంటారు.

చటుక్కున ఏదో గుర్తుకొచ్చింది.

తాయారమ్మగారి కంట పడకూడదీ సంగతి అని. మూసిఉన్న కళ్లు పత్తి కాయల్లా తెరిచిపెట్టుకున్నాను. అయినా ఆవిడకి తెలిసే అలా విరక్తిగా మాట్లాడేదేమో. ఏమైనాకాని తాళం వేసిన పీధి గుమ్మం కేసి కా వ లా కాస్తున్నట్లు చూస్తూ కూర్చున్నాను.

అనుకున్న టైము కంటె ముందే తాయారమ్మ గారొచ్చింది. బామ్మగారు రాలేదు.

అలా అన్నా ఆవిడ ఖాతరు చేయ లేదు.

వెనక్కి తిరిగి నవ్వుతూ లోపలి కెళ్ళిపోతూ - "తరువాత వస్తా" నని తలుపు బిడాయించేసింది.

నాగుండె ఆగినంత పనయింది.

పని చేస్తున్నా తిండి తింటున్నా ప్రక్కమీదకు వాలినా నా మనసు మనసులో లేదు. నా చూపు దేనిమీద నిలవటంలేదు- పనులన్నీ పూర్తిచేసి ప్రక్కమీద వాలి ఆయనకి ఈ విషయం చెప్పనా మానినా అని ఊగిసలాడుతూ గడిపాను.

కామేశంగారు, మామ్మగారి మనుమరాలు, వారి మాటలు చర్యలు. వాటి వెనుకగల బలహీనతలు, బలమైన ఆకాంక్షలు. తాయారమ్మగారి దుస్థితి. ఆవిడ మాటలు. నేటి సమాజము, అది నడుస్తున్న తీరు, స్త్రీపురుషుల అనుబంధము. స్త్రీల హీనస్థితి. నైచ్యం, తెలివితక్కువ పనులు తలలో తిరిగి తిరిగి- చాలా రాత్రి వరకు నిద్ర లేకుండా చేసాయి.

తెల్లవారిలేచి బాత్‌రూం కెళ్లి ముఖం కడుక్కొని వచ్చేసరికి ఎదురింటినుంచి ఘొల్లుమని ఏడుపులు.

ఏదో జరుగుతుందను కున్నానుగాని చావు ఏడుపులు వినవస్తాయని అనుకోలేదు.

వెళ్లిచూస్తే ఏముంది. తాయారమ్మగారు శవమై ఉంది- నిద్రబోతున్నట్లు ఉంది. ఆవిడ కొడుకు "నిద్రమాత్రలు మింగింది అమ్మ" అని ఇవతలికి పిలిచి చెప్పాడు.

ఆవిడకి బ్లెడ్‌ప్రెషర్ ఉంది. రోజుకో నిద్రమాత్ర వేసుకుంటుంది. ఆ మాత్రలన్నీ జమచేసి ఒకేసారి మింగి ఉంటుంది.

బామ్మగారు శవాన్ని చూసి వెళ్ళిపోయినట్లుంది, తనవాటాలో ఏడుస్తోంది- ఆవిడ వాటాలోకి వెళ్లాను. ఆవిడ మనుమరాలి బుగ్గలు ఎవరో కొట్టినట్లు కొద్దిగా వాచి ఉన్నాయి.

ఆ అమ్మాయి ఏడుస్తూ "తాయారమ్మగారెంతో మంచివారండీ ఆవిడ నగలు- నా పెళ్లికని ఇచ్చారండీ" అంది.

"ఛీ. ఛీ. నోరు ముయ్యి ఈమాటెక్కడా అనకు" అని మామ్మగారు కసిరింది- మామ్మగారి మనుమరాలు మాటల్లో ఆమె అమాయకతల్లి ముక్కుపచ్చి లారని ఆమె తెలిసీ తెలియనిదనం.... జరిగిన దేమిటో - వెంటనే బుద్ధికి తట్టలేదు

ఈ దుస్సంఘటనని ఊహించచ సందుకు, ఏ విధంగానూ అడ్డుకోలేక పోయినందుకు. నన్ను నేను తిట్టుకుంటూ ఇంటికి చరచరా వచ్చేసాను.

"మామ్మగారి బాలకు నగలిచ్చెయ్యమందీ అంటే, కోడల్ని చేసుకోవాలనా ఛీ.... అలాంటిపని ఎప్పటికీ తాయారమ్మగారు చేయదు - తన భర్తనే రెండోపెళ్ళి చేసుకొమ్మనా? ఛీ. ఛీ. అలాంటి సూచన ఎప్పటికీ చేయదు. 'బాలలాంటి అమ్మాయిలకి తొందరగా పెళ్లి చేసేస్తే మంచిదని- సానుభూతితోనే ఇచ్చి ఉండొచ్చు- ఎప్పుడిచ్చిందో ఎలా ఇచ్చిందో- మామ్మగారెందుకు చెబుతుంది? చెప్పడానికి తాయారమ్మగారు లేదు. ఆవిడ మాత్రం సరిగా చెప్పిందని చెప్పిఉంటే తానేదైనా ఈ సమస్యకి పరిష్కారం చేసును.

అదెంతమాత్రం జరిగే అవకాశ మియ్యకుండానే- ఆవిడకెంత బాధ కలిగిందో-

ఛీ. ఛీ- కాదు. ఈ ఆడవాళ్ళకి బుద్ధిరావడంలేదు ఎన్ని యుగాలకి. వెధవ చెత్త పనులు వీళ్లూను. తాయారమ్మగారు చావడమెందుకు? మామ్మగారి చేత ఇల్లుకాళీ చేయిస్తే పోయేది. భర్త తప్పు చేస్తే శిక్ష తాను కోరుకోవడ మెందుకు? నడుస్తానంగా చూపిచూడనట్లు ఊరుకుంటే పోయేది. మానసింగా అతణ్ణి విసర్జిస్తే పోయేది- ఈవిడేకాదు. ఎందరో స్త్రీలు ఇట్లానే చేస్తారు. సమస్యలు వేరు వేరు. ఎవరో చేసిన తప్పుకు తమని శిక్షించుకుంటారు. జీవితంలో వోడిపోతూ ఉంటారు. ఏమాత్రం పోరాటం సాగించకుండా వోటమిని వరిస్తూ వోటమిని కౌగలించుకుంటూ తమని తామే నాశనం చేసుకుంటూ అంతం చేసుకొంటారు. తెలివి తక్కువ అమాయకస్త్రీలే కాదు- చదువుకుని డిగ్రీలు సంపాదించుకున్నవారు చేస్తూవుంటారు. ఇదే వాళ్లకి తెలిసినదారి. అలివాటూను. మగవాడి ప్రేమకి ముష్టి ఎత్తుతారు. ఆ పై భంగపడి చస్తారు. అసలు ముష్టెత్తడమెందుకు?

మామ్మగారి బాలకి ఈ బాలా కుమారుడే కావలసి వచ్చాడా? కామేశంగారి కొడుకుతో ప్రేమ సాగించడానికి బామ్మగారు అవకాశం ఇచ్చి ఉండదు. కామేశంగారు- పసిదానికి- రుచులు మప్పి చాపల్యం తీర్చుకుని ఉంటారు. "కామేశంగారూ మీరిద్దరూ చేసిన పనికి ఒక నిర్దోషి బలి అయిపోయింది. మీకు మీలాంటి వారికి- ఇలాంటి బలిదానాలవల్ల బుద్ధివస్తుందా? రాదు. ముమ్మాటికీరాదు. బుద్ధి తెచ్చుకోవలసిన వారు వేరే ఉన్నారు."

'ఆడవాళ్ళు మీరు మీరు- సంపాదించవలసినది ముఖ్యంగా డిగ్రీలు, డబ్బు కాదు జ్ఞానం.

పిచ్చి సెంటి మెంట్స్‌తో— అణిచివేయబడ్డ ఆ వేశంతో బాధను కొని తెచ్చుకోకండి. బ్రతకడం బ్రతుకును బాగు చేసుకోవడం నేర్చుకోండి. ఒక విధంగా పురుషుడు అజ్ఞాన-బలహీనలతో తన స్వేచ్ఛను దుర్వినియోగం చేరుకుంటూ కొట్టుకు పోతున్నాడు- మీరు తల్లులు కాదా- ఉగ్గు పాలలో అతన్ని తీర్చిదిద్దలేరా? అసలు మీ పద్ధతులు అలవాట్లు మార్చుకోండి. మార్చుకోండి.

నా ఆక్రోశం- అది-

కామేశంముఖం చూడ్డాని కసహ్యం వేసి భడాలన వీధి తలుపు మూసేసాను.

కామేశాల్ని బాలల్ని. తయారమ్మల్ని. ఎందర్నో చూడగా - నా మనసులో ఈ తాయారమ్మ తయారయింది. ★

సీరియల్

సౌభాగ్యలత

అరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి రామశాస్త్రి

(జరిగిన కథ)

(మహేష్‌కి ఆఫీసు మిత్రులు శ్రీమంత్ చేసిన గుఢాచారి చర్యలు వివరించారు. అందులో అతనికీ భాగంవుందని అనుమానించిన మిత్రుడు శశిరేఖ శీలాన్ని అనుమానించ్చాడు. దాంతో రెచ్చిపోయిన మహేష్ యుద్ధకాండ జరిపాడు. కొంతమంది ఇంజనీర్లు ట్రాన్స్‌ఫరయి పోయారు. అక్రమ చర్యలకి శిక్షలు అనుభవించే సమయం వస్తున్నా మహేష్‌లో క్రౌర్యం తారస్థాయికి చేరుకుంది.)

అక్కడ బాంబే బ్రాంచిలో జరుగబోయే డైరెక్టర్స్ అత్యవసర సమావేశంలో అతడిని దోషిగా నిలబెట్టి అనేక విషయాలకు పంజాయిషీ అడుగుతారు, అందులో కొన్ని:—

కుమార్ ప్రాజెక్ట్ మానేజర్‌గా ఈ కంపెనీలో ప్రవేశించిన ఈ పది సంవత్సరాల కాలంలోనూ పిలిచిన పెద్ద కంట్రాక్టు పనులన్నిటికీ వివరంగా- కాగితాలలో చూపిన లెక్కలన్నీ సరిపెట్ట గలగాలి.

అలా జరగ కుంటే ఆ అజకురాని మొత్తం అతడు త్వరలో ఏ అలజడీ లేకుండా సాధ్యమైనంత వఱకూ జమకట్టగలగాలి.

"బాబోయ్!"

వింటూనే కుమార్ పొలికేక పెట్టాడు.

"హుష్!"

అతడిని వారించుతూ తరువాత విషయం చదివాడు మహేష్.

"కంపెనీకి చెందిన చిన్నకార్లూ, ట్రక్కులూ, స్టేషన్ వేగన్సూ పాత బడిన కారణంగా వాటిని ఆఫీసు ఆవరణలోనే వేలం వేయడం జరిగింది రెండుసార్లు.

అయితే ఈ విషయం కేవలం కాగితాలతోనే పరిమితమై వున్నది కానీ నిజానికి పబ్లిక్ ఆక్షన్ జరగనేలేదు. ఆక్షన్ గురించి ఏ పత్రికలోనూ ప్రకటింప బడలేదు. ప్రజ కెవరికీ తెలియలేదు.

అవన్నీ కొందరు ప్రైవేట్ కంట్రాక్టర్ల పరమైనట్టూ, వారు వాటిని బాహాటంగా స్వంత పనులకు వాడుకుంటున్నట్లూ రిపోర్ట్సు వున్నాయి.

ఇందుకు కుమార్ సంజాయిషీ ఏమిటి!


అంత వరకూ నిలబడి వింటూన్న కుమార్ కుర్చీలో కూలబడుతూ జుట్టు పీక్కోసాగాడు.

"అందులో ఒక కారూ. వేగనూ నీదగ్గరున్నాయి కదూ మహేష్;" నీరసంగా అడిగాడు.

"హో షటప్! ముందు అన్నీ చూడని..........."

అంటూ మహేష్ కాగితంలోని మూడవ అభియోగం చదవసాగాడు.

మరొకసారి అనగా ఇటీవల ఏడాది క్రితం మఱలా పాత వెహికిల్స్ వేలం జరిగింది. వేలం జరిగిననాటి ఉదయం మాత్రమే ఆ విషయం ఒక వార్తా పత్రికలో ప్రచురింప బడినందున బిడ్డర్సు తక్కువగా వున్నారు.



అనివార్య కారణాల వలన వేలం అపుచేసినట్లు ప్రకటించారు. కానీ ఆ తర్వాత ఆ ఆక్షన్ ఎపుడూ జరుగనేలేదు; అయినా జరిగినట్లే కాగితాలలో చూపారు.

పాత వెహికిల్స్ స్థానే తిరిగి క్రొత్త వాహనాలు కొన్నట్లుగా కూడ రికార్డ్సులో వున్నది.

కానీ ఆ పాత వాహనాలే వాడుతున్నారు; క్రొత్తవి రానేలేదు। ఆ పేరిట కొన్ని లక్షల ఖర్చుమాత్రం లెఖ్ఖలలో చూపి దిగమ్రింగిన కుమార్ క్షంతవ్యుడు కాడు।

కుర్చీలో జీవచ్ఛవంలా వాలివున్న కుమార్ ఒక్కసారిగా లేచి పిచ్చి గంతులూ, ఉన్మాద ప్రలాపనా ప్రారంభించాడు.

"అరాలు రావనీ, వస్తే నువ్వు చూచుకుంటావనీ ఆశపెట్టి, మభ్యపెట్టి, బలవంతంగా నా చేత ఈ పనులు చేయించావు. ఆ క్రొత్తకారూ, లారీలూ నీ కైంకర్యం చేసుకున్నావు. ఇప్పుడెలాగ?"

"ఆలోచించాలి. ముందు నీవు ప్రలాపన కట్టిపెట్టు, గోడలకు చెవులుంటాయి!"

"ఔనౌను, మునిగింది నా కొంపేగా! నీకేం ఒడ్డున వున్నావాడివి!"

మహేష్ గంభీరంగా అన్నాడు.

"కాదు మునిగితే అందరం మునుగుతాం. ఎవ్వడినీ ప్రబతకనీయం, మహారాజుల శవాలు ఒంటిగా పయనించవు!"

"అంటే? అంటే ఏమిటి మహేష్ నీవనేది?"

"నీకే తెలుస్తుందిలే తర్వాత." ఎటో చూస్తూ పళ్ళ కొరికాడు మహేష్. "ఫిర్యాదులు పూర్తిగా విను మరి, ఇంకొకటి వున్నది!"

"ఏమిటి? చదువు, వినక ఛస్తానా?"


"ప్రాజెక్టుపని గురించి అవసరమైన అన్ని రకాల సామానులూ- అనగా సిమెంటు, స్టీలు, ఎలెక్ట్రికల్ సామానుల నుండి వెహికిల్స్ స్పేర్‌పార్ట్స్ వరలకూ అన్నికూడా అవసరానికి మించి అత్యధికంగా ఇండెంట్స్ తయారు చేశారు. కుమార్, మార్కెటింగ్ మానేజర్ లాలూచీ అయి. ఆ ఇండెంట్స్ ప్రకారం కొన్న సరుకులో మూడవ వంతు కూడ కంపెనీ గొడౌన్స్‌లో అజకురావడంలేదు కొన్నట్టుగా చూపిన బిల్లులు పరిశీలించితే- అసలు ఆ రసీదులపై ప్రింట్‌చేయ బడిన పేర్లుగల దుకాణాలే కొన్ని లేవు మార్కెట్‌లో! చాలవరకూ బోగస్ రసీదులే. మరి ఆ డబ్బంతా ఎవరెవరు పంచుకున్నట్టు? ఇందు కుమార్ మాత్రమే కాదు- కంపెనీ మార్కెటింగ్ మానేజర్, పర్చేజ్ డిపార్ట్‌మెంట్ స్టోర్‌కీపర్స్ దగ్గఱనుండీ మెకానిక్స్ వఱకూ అందరి సాక్ష్యాలూ కావాలి. సంజాయిషీలూ సమాధానాలూ కావాలి.

జరిగిన లాలూచీలో వారి వారికీ గల భాగ స్వామ్యాన్నిబట్టి వారి వారి జీతాలలో కోతలూ, బోనస్. యింక్రిమెంట్స్ వగైరాల నిలుపు దలలూ వుంటాయి!"

"బాబోయ్! ఇక చదవకు!"

కుమార్ వెఱ్ఱెత్తినట్లె అరిచాడు.

"లక్షలు! లక్షలు! ఎన్ని? ఎన్ని లక్షలకు సమాధానం చెప్పాలి యిక నేనిప్పుడు? ఎలాగ?"



JYOTI -101

JAN 83

కాగితం మడిచి జేబులో పెట్టి. మహేష్ అటుయిటు పచార్లు ప్రారంభించాడు మౌనంగా. కానీ అడుగుతీసి అడుగు వేయడంతో, ఆ బిగిసిన ముఖంలోని తీక్షణమైన చూపులతో అతడి లోలోన ప్రజ్వరిల్లుతూన్న అగ్ని పర్వతం స్పష్టంగా దర్శనమిస్తోంది.

"మహేష్. ప్రస్తుతం నిల్చున్న పళంగా కొంత డబ్బు జమకట్టితే తప్ప పరువూ బ్రతుకూ కూడ దక్కవు. నీదగ్గర కేష్ ఎంత వుంది? పదిలక్షలా పదిహేనా? రెడీగా యెంత యివ్వగలవు?"

కుమార్ యెంత ఆరాటంగా అడిగాడో అంత తాపీగా మౌనంగా యెగాదిగా చూచాడు మహేష్.

"ఏమిటి మహేష్? ఏమిటలా చూస్తావ్?" దీనంగా అడుగుతూన్న కుమార్ కంఠంలో వణుకు; కళ్ళలో నీళ్ళు।

నిర్లక్ష్యంగా నిర్లజ్జాపూర్వకమైన హాసం చేశాడు మహేష్.

"మాట్లాడు మహేష్".

"గోడకు పూసిన సున్నం తిరిగిరాదు కుమార్, నేను కట్టబోతూన్న సినిమాహాలు మింగేసింది అదంతా".

"మరెలాగ?"

"నీకూ నాకూ మధ్య వున్నదీ - మనిద్దరికీ కావలసినదీ కూడ డబ్బే। డబ్బు గుటకవేయడమేకానీ ఎదురుయిచ్చే అలవాటు లేదు నాకు. నన్ను వదులుకోవాలంటే నువ్వు డబ్బు ప్రసక్తి ఎత్తుకో।"

అంతవరకూ ఒకమూల ఒదిగివున్న శివరాం కల్పించుకున్నాడు.


"మహేష్ నీకిది భావ్యం కాదు........"

"శివరాం!"

మహేష్ చేసిన ఒక్క గర్జన శివరాంను బెదిరించి నిలబెట్టింది.

"నీకు నీ ఉద్యోగభయంగానీ, పర్సనల్ ఫైల్‌గానీ ఏమీ అక్కర్లేదు. రేపే నిన్ను మరోశాంపెనీలో జేరేట్లు చేస్తాను."

"ఎలాగ?"



"నీ ఫైల్సూ, నీ చరిత్రా అవసరమయ్యేది ప్రభుత్వ కార్యాలయాలలో అయితేనే. ప్రైవేట్ ఫర్మ్స్‌లో కాదు. ఇదిగో యిప్పుడే ఫోన్ చేస్తాను." అంటూనే ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడాడు.

శివరాం అయోమయంగా చూచి, మహేష్ మాటలు ఆపి రిసీవర్‌ను యథాస్థానంలో వుంచాక అన్నాడు.

"నాకేం అర్థం కావడంలేదు మహేష్".

మహేష్ భావయుక్తంగా చిరునవ్వు నవ్వాడు!

"శివరాం! మీకు డిగ్రీలే వున్నాయి, నాకు బ్రెయిన్ వుంది! నీ గతాన్ని ప్రశ్నించకుండా, మరింత ఎక్కువ జీతమిచ్చి తీసుకుంటున్నారు నిన్ను ఒక ప్రైవేట్ కంపెనీవారు."

"ఆ!"

"ఔను! ఈ కంపెనీకి రైవల్ కంపెనీ అది! ఉద్యోగంలో కొంత అనుభవమూ. కొన్ని కంపెనీల– వ్యక్తుల రహస్యాలు ఎరిగివున్న నీవు వాళ్ళకు అవసరం! నువ్వూ నీ విశ్వసనీయ సేవా నాకు అవసరం!"

శివరాం ముఖం వికసించింది.

"ఇదిగో ఆ కంపెనీ అడ్రస్, ఇక నువ్విక్కడనుండి వెళ్ళవచ్చు!".

శివరాం కుమార్ దెస చూచాడు.

ఆ చూపుల అర్థం గ్రహించిన మహేష్ ఖండితంగా అన్నాడు:

"నువ్వు మరో సంస్థ ఉద్యోగివి. కుమార్ విషయాలు నీవు వినరాదు వెళ్ళిరా! రేపు సాయంత్రం నాకొకసారి కన్పించు"

"అలాగే, థాంక్స్."

శివరాం విశ్రమించాడు. వెనుకనుండి మహేష్ హెచ్చరించాడు.

"నీ స్వంత నిర్ణయాలేం తీసుకోకు మళ్ళా, నేను చెప్పినచోటికే వెళ్లాలి నువ్వు, పాడిపశువులనే కానీ, వట్టి పోతులను చేరదీసే అలవాటు లేదునాకు!"

"అలాగేలే".

కుమార్ మహేష్ లిరువురూ మిగిలారు.

"నా హెచ్చరిక నీకు కూడా కుమార్! మనం కంపెనీనీ, అందువల్ల మనకు కలిగే లాభాలనూ వదలుకోబోవడంలేదు!"

"ఎలాగ సాధ్యం? నాకు గుండెదడగా వుంది. ఈ భయంతో........"

ఆఁ! హుషారుగా చిటికె వేశాడు మహేష్!

"అదే కుమార్! అదే. నీకు గుండెజబ్బు! రక్తపోటు!"


"ఆ." నోరావళించాడు కుమార్ అయోమయంగా చూస్తూ.

"ఔను కుమార్! నీకు గుండె జబ్బు, సీరియస్‌గా వున్నట్లు డాక్టర్లచేత చెప్పిస్తాను, నువ్వు ఈ రాత్రినుండే హాస్పిటల్లో లేదా నర్సింగ్ హోమ్‌లో 'ఇన్టెన్సివ్ కేర్'లో వుంటావు, ఇక నీవు ఎవ్వరికీ ఇప్పట్లో జవాబు ఈయనవసరం లేదు. మిగిలిన విషయాలు నేను చూచుకుంటాను".

"ఎలా చూచుకుంటావు?" కుమార్ ప్రశ్న.

మహేష్ తాపీగా రివాల్వింగ్ ఛెయిర్‌లో కూర్చుని పైపు వెలిగించాడు.

"చెప్పు మహేష్! చెప్పు, లేకుంటే నాకు ఆత్మహత్యే శరణ్యం!"



Phone : 64837

Dr. SUNKU BALARAM
(Asthma Specialist)
(Regd. No. 16029) L.A.M. & S.
D. No: 3-6-369/8. Himayath Nagar,
HYDERABAD - 500 029.

ప్రతినెల క్యాంపు వివరములు

తేది	టైమ్	స్థలము
1-16 ఒంగోలు	7-9	గౌతమీ ప్రజావైద్యశాల తాతా బిల్డింగ్స్ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద
1 గుంటూరు	11-4	శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయమువద్ద లాలపేట.
1 విజయవాడ	7-9	శ్రీ బృందావన్ లాడ్జి, బిసెంటురోడ్డు, గవర్నరుపేట.
2 గుడివాడ	9-12	జిల్లాపరిషత్ ట్రావలర్స్ బంగ్లావద్ద
2 ఏలూరు	1-30-3	శ్రీ ఆంజనేయస్వామి ధర్మసత్రం వద్ద
2 రాజమండ్రి	6-8	హోటల్ అప్సరా.
3 విశాఖపట్టణము	9-30-1-30	మనోరమలాడ్జి, డాబా గార్డెన్సు
4 ఖమ్మం	9-30-1-30	మయూర లాడ్జి.
10 చిలకలూరిపేట	12-30-3-30	హోటల్ సతీష్ లాడ్జి (పాత గంగాభవన్ లాడ్జి)
25 నర్సారావుపేట	6-8	శ్రీనివాస లాడ్జి.
14 అనంతపురం	9-30-12-30	బృందావన్ లాడ్జి
15 తిరుపతి	9-30-12	హోటల్ విక్రమ్, ఆర్‌టిపి. బస్టాండు ఎదురుగా
15 పలమనేరు	5-6	ట్రావెలర్స్ బంగ్లా

1, 2, 3, 4, 10, 14, 15, 16, 25.

నోటు: పై తేదీలు మినహా మిగతా తేదీలలో డాక్టరుగారు హైదరాబాదులో రోగులను పరీక్ష చేసెదరు.

గిర్రున తిరిగింది రివాల్వింగ్ ఛెయిర్.

"అటువంటి బుద్ధితక్కువ పనులు మాత్రం చేయకు, నీ పెళ్ళాం పిల్లలు పాచిపనులు చేసుకు బ్రతికే దుర్గతి పట్టగలదు. ఆత్మహత్య చేసుకున్నావంటే వెధవ పనులు చెసినట్లు నీకు నువ్వే ఒప్పుకుంటున్నా వన్నమాట!"

"అబ్బా! నిజంగా టెన్షన్! టెన్షన్. చచ్చిపోతున్నాను ఆలోచనలతో" కణతలు రుద్దుకున్నాడు కుమార్.

"చావొద్దనే చెపుతున్నాను."

మహేష్ కోపంగా అరిచాడు.

కుమార్ బెదురుగా చూశాడు.

"చావవద్దు కుమార్, డేర్ డెవిల్‌గా బొమ్మని తిమ్మి, తిమ్మిని బొమ్మి చేసి సంపాదించినదంతా అనుభవించకుండానే ఛస్తావా? చావకుండా బ్రతకడానికి అవసరమైతే ఇంకొకడిని చంపు!"

"ఎవరిని?" ఉలికిపాటుతో అడిగాక,

"నీ దారికి అడ్డువచ్చిన వాడిని!"

"అంటే........ అంటే........"

"ఛ, వాజమ్మవు! అదీ అర్థం కాదా?"


"ఎలాగ? నేనిక ఆఫీసులో అడుగెట్టడానికీ, ఒక్క కాగితమైనా చూడటానికీ లేదుగా?"

"అక్కర్లేదు, బయటవుండే అనేకం చేయవచ్చు తెలివి ఏడ్చితే, పద కంపెనీ వర్కర్స్ కాలనీకి వెళ్దాం."

"ఎందుకు?"

ఠీవిగా గర్వంగా చూచి, చెప్పసాగాడు మహేష్,

"చిన్నప్పుడు మాకు ఉపాధ్యాయు డుండేవారు. ఒకనాడు మాకు చదువు చెప్తుండగా ఆయన కూతురికి తేలుకుట్టింది. గిజగిజలాడ్తూ ఏడుస్తోంది- ఓపక్క హోరున వాన కురుస్తోంది- ఆపిల్లను ఎక్కడికి తీసుకెళ్ళగల సాధనా, శక్తికూడ లేని ఆ బీదమాష్టరు ఆమె కళ్ళల్లో గుప్పెడు నశ్యం గుమ్మరించాడు. తేలుబాధ మరచి కండ్లమంట అని ఏడ్వసాగింది ఆ పిల్ల!"



"అయితే?"

"ఓ అరగంట ఏడ్చి అలసి నిద్రపోయింది. తెల్లారే సరికి ఏబాధా లేదు! ఈ ఉదంతం వాని రహస్య సూత్రాన్ని ప్రస్తుతం మన సమస్యకు పరిష్కారంగా వాడుకో బోతున్నాను నేను."

"అంటే.... అంటే మన విషయం మరుగున పడేంత పెద్ద గొడవ అల జడి లేవదీస్తా నన్నమాట కంపెనీలో?"

"ష్యూర్! నా కనుసన్నలలో బ్రతికే డ్రైవర్లూ, వర్కర్లూ మెకానిక్‌లూ వున్నారు మీ కంపెనీలో, వాళ్ల రేపే వర్కు జరుగుతుండగా ఏదో గొడవ సృష్టిస్తారు. ఇంజనీర్లను ఎదిరించి, చులకన చేస్తారు. ఫలితం హర్తాళ్! లాకౌట్! అహ్హా హ్హా హ్హా! నీ సమస్య వదలి ముందు ఈక్రొత్త సమస్యతో సతమత మౌతుంది. యాజమాన్యం! ఈలోగా హెడ్‌క్లర్క్ చేత కొన్ని రికార్డ్స్ మార్పించేస్తాను!"

కుమార్ ముఖం చూస్తుండగానే ప్రఫుల్లమైపోయిన కళాకాంతివచ్చి విందు కున్నాయి.

"మహేష్! మహేష్! నిన్నెలా అభినందించను?"

సంతోషావేశాలు ముప్పిరిగొనగా మహేష్ చేతులుపట్టి ఊపేశాడు.

"ఒక్క బాణానికి అనేక పిట్టలు! క్రొత్త ఉద్యోగులు వర్కర్స్‌తో పని చేయించుకోలేని అసమర్థులనీ, మొదటిరోజే వాళ్ళ తెలివి తక్కువ బయట పడిందనీ యజమానులు అనుకోవాలి. అనుకుంటారు: హర్తాళ్‌ను ఉపసంహరింప జేయడానికి ఇటు యూనియన్‌తో సంప్రతింపులు, అటు మంత్రుల దగ్గరకు పరుగులు, ప్రొడక్షన్ ఆగిపోవడంతో సరుకు కనుగోలుదార్లకు పంచాయిషీలు. ఓహ్. ఒకటా రెండా సమస్యలు? ఇక యిప్పట్లో నీసంగతి పట్టించుకొనే సమయమేదీ వాళ్ళకు?"

చింకి చాటవంటి ముఖంతో ఆనందంగా నాట్యం చేస్తూ సెకన్లలో ఒక సీసాను ఖాళీ చేసేశాడు కుమార్.

మరొకటి అందుకుంటుండగా మహేష్ అడ్డి చేయిపట్టి వారించాడు.


"నీ 'కెపాసిటీ'ని మించి త్రాగి యిప్పుడు రసాభాస చేయకు. ముఖ్యమైన పనులున్నాయిగా — పద"

"అబ్బ, ఆగు మహేష్"

"ఊ, ఆగను. సీసాలు ఖాళీ చేసినంత సుఖవు కాదు రేపు కారాగారం కటకటాలను లెక్కపెట్టడం. నడువు, ఇదే నీకూ నాకూ తేడా. పట్టిన పని సాధించే వరకూ నేను సర్వం మరచిపోతాను. నువ్వో? మృత్యుదేవత ఎదుట నిలచి నవ్వుతున్నా దాని గాజుల సవ్వడీ గజ్జెల రవళీ విని పరవశించి పడి చస్తావ్. ఛీ ఛీ"

ఈ ఛీత్కార వచనాలు బాగా పనిచేశాయి కుమార్‌పై, మౌనంగా మహేష్‌ను అనుసరించాడు.

"ఇపుడు మనం వర్కర్స్‌తో మాట్లాడిన తర్వాత నువ్వు వెంటనే హాస్పిటల్‌లో జేరుతావు" అన్నాడు మహేష్ శాశించినట్లే, కారును మెల్లగా నడుపుతూ.



"ఆ తెలుసు" అసహనంగా అన్నాడు కుమార్.

"ఇంతకూ యిదంతా నీ తోడల్లుడి చలువ! నేను మొదటినుండీ మొత్తు కుంటూనే వుంటిని — ఏదో వంకన ఆ పీడను తొలగించాలని! నీ బంధు ప్రేమ నా బ్రతుకును బండలపాలు చేస్తోంది".

"బంధుప్రేమా చట్టుబండలా? బ్రతుకు తెరువు నేర్చుకుంటాడులే మన ప్రాపకంలో మెల్లగా — అది మనకూ కాస్త లాభమే అనుకుంటూ వచ్చాను. అంతే!"

కుమార్ సీటుకు జేరగిలబడి కొంచెంసేపు ఏదో ఆలోచించాడు.

"ఇంతకూ మహేష్! నువ్వేమీ అనుకోకు. నాకో చిన్న సందేహం!"

"అడుగు" నిదానంగా డ్రైవ్ చేస్తూ, కారు బాట పైననే దృష్టి వుంచి అన్నాడు.

కుమార్ జంకుతూనే మెల్లగా అనేశాడు.

"నేను ప్రాజెక్టు మానేజర్ని; నీవు పెద్ద పెద్దవారితో స్నేహ పరిచయాలున్న గొప్పవాడివి. శ్రీమంత్‌కు దగ్గఱ వాడివి".

"అయితే?"

"అహా. మనిద్దరికీ తెలియకుండా — మన దయాభిక్ష లేకుండా ఈ పక్షి ఆకాశానికెలా ఎగిరిందని?"

మహేష్ కోపంగా ఇటు తిరగడంతో కారు ఎదురువచ్చే వాహనం ఢీ కొన్నంతపనై, అంతలో కొద్దిలో ప్రమాదం తప్పింది.

"ఏం ? శివరాం మెదడులో పురుగే నీకూ ఎక్కిందా?" తీవ్రంగా ఉంది.

కుమార్ జంకి, సరిగా సర్దుకు కూర్చుంటూ అన్నాడు.

"నీకింత కోపంవస్తే నా సందేహాలెలా తీరుతాయి ? ఈ విషయం నీకు మాత్రం వింతగా లేదూ ? ఎన్నెన్ని లంచాలో యిచ్చినా దొరకని ఈ రోజులలో వాడికంత సుళువుగా అంత పెద్ద పదవి దొరకడం........ వాడు మనల్ని దూది పింజల్ని చేసి ఎగర గొట్టడం................"

అసలే క్రూరంగా కన్పట్టే మహేష్ ముఖం అతి కఠినంగా మారిపోయింది అప్పటికప్పుడు.

"ఈ పక్షి ఆకాశానికెలా ఎగిరిందనేది నా ఊహకు అందడం లేదు". అంటూ మళ్లీ గొణిగాడు కుమార్.

మహేష్ ముఖ కవళికలు మరింత కర్కశత్వాన్ని పొందాయి.

"పక్షి........ ఆకసాని కెగరడం ఎంత సహజమో, వేటగాడు దానిని నేల కూల్చడం కూడ అంత సహజమేగా కుమార్ ?"

"అంటే.........................?"

"అర్థం నీకు తెలుసు, నటించకు, మరో సంగతి. శివరాంతో గానీ, హెడ్ క్లర్క్‌తో గానీ — ఎవ్వరితోనూ మన విషయాలేమీ చర్చించకు. ఇప్పుడు వాళ్ళు మనకు పూర్తిగా పరాయివాళ్లు".

దీనంగా బెదురు చూపులు చూచాడు కుమార్.

"మహేష్! ఇంత త్వరగా శివరాం నీకు పరాయివాడై పోయాడా ? ఒక వాడు నన్ను అంతే అంటావా ?"

వికటహాసంతో మెల్లని పదునైన స్వరాన జవాబిచ్చాడు మహేష్.

"నీకు తెలుసు కుమార్! నేను కేవలం పాడిపశువులను మాత్రమే మేపుతాను. అందుకే నీ 'పొజిషన్' నిలపడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాను. నువ్వూ సహకరించు".

42

"అన్నయ్యా!"

ముఖమంతా నవ్వే అయి, మనసంతా ప్రేమే అయినట్లుగా వున్నది శ్రీమంత్‌కు ఎదురు వచ్చిన శారద.

"ఓ! ఎప్పుడొచ్చావు? నాన్నకూడా వచ్చారా?"

ఎనలేని ఆప్యాయానురాగాలతో పలకరించాడు చెల్లెలిని.

"ఆ, వచ్చాము శ్రీమంత్".

తండ్రీ కొడుకులొకరినొకరు చూసుకుంటూ కొన్ని నిమిషాలు అలా నిలబడి పోయారు.

"కోడలు రాసింది నీకు పెద్ద ఉద్యోగమైందని. పోనీలే, నీ తెలివికి యిప్పుడైనా గుర్తింపు కలిగింది".

ఆనందబాష్పాలు రాలిపోతూండగా కుమారుని అభినందించాడు కోటయ్య.

"ఎప్పుడొచ్చారు?"

తండ్రిచెంత మంచంపై కూర్చుంటూ అడిగాడు.

సమాధానం శారద నుండి వచ్చింది.

"ప్రొద్దున్నే వచ్చాం. నువ్వు అప్పటికే వెళ్ళిపోయావు"

"బావగారు కులాసానా? వస్తే బాగుండేది."

"అలాగే అనుకున్నాం అన్నయ్యా మొదట. కానీ ఆయన ఈ సెలవు వృధా చేసుకోవట మెందుకని రాలేదు."

(సశేషం)

Edited & Published by V. Leelavathy Raghavaiah. at 3-5-1039/1 Narayanaguda. Hyderabad-20 & Printed by P. Ramakrishna at Raghava Printers. 1-8-4/1/1. Chikkadpalli. Hyderabad-500 020.



అమృతాంజన్‌కే తెలుసు జలుబు బాధ

ఒక్కసారి వాసన చూస్తే
చాలు పూర్తిగా తగ్గిపోయి
నట్టు తెలిసి పోతుంది.
బాధగా వుండే చోట
కొంచెం అమృతాంజన్
మర్దనా చేయండి. మీ
జలుబు అప్పుడే తగ్గు
ముఖం పట్టేస్తుంది.
ఘాటైన ఇతర మందుల
లాగ కాక బాధవుండే చోట
అమృతాంజన్ పై చర్యవల్ల
శీఘ్రంగా గుణం అతి
త్వరిగా ఇట్టే కలిగిస్తుంది.
శక్తివంతమైన 10
ఔషధాలు చేరిన మందు
ఏ ఇతర బాధలను
కలిగించదు.

85 సంవత్సరాల పైబడిన
ప్రసిద్ధిగల అమృతాంజన్
బెణుకులు, ఒంటి నొప్పులు
మరియు తల నొప్పులకు
కూడా బాగా పనిచేసి
అమోఘంగా నివారిస్తుంది.
ఈ బాధలు అనుకోకుండా
వస్తాయి మరి అందుకే
చేతికి అందుబాటుగా
అమృతాంజన్ వుంచు
కోటం మంచిది. ఎప్పుడు
అవసరమవుతుందో
మీ కసలు తెలియదు.



అమృతాంజన్

శీఘ్రనివారిణి. నమ్మకమైనది. ఏ ఇతర బాధనూ కలుగచేయదు

OBM 7654 TG


స్త్రీ మనోభావాలకు అందమైన
భాషలు ఎన్నెన్నో.
అందులో విమల్ ఒకటి.
Jyoti
Jan. 83
VIMAL
A RELIANCE PRODUCT
® is the registered trademark of
Reliance Textile Industries Ltd
100% పాలియెస్టర్ చీరలు